BJP బిజెపి

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 183, పేజీలు : 10+4 వెల : 6.50

"డబుల్ ఇంజన్ సర్కార్ తోనే తెలంగాణా అభివృద్ధి సాధ్యం"





సోమవారం హైదరాబాద్‌లో ఉమామహేశ్వరి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న చంద్రబాబు



బాలకృష్ణ, రామకృష్ణ

# ఎన్టీఆర్ కుమార్తె ఆత్మహత్య

≫ ప్రముఖులు, తెలంగాణ టిడిపి నేతలు వెనువెంటనే జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ 7లోని ఆమె నివాసానికి చేరుకున్నారు. ఆమె భౌతిక కాయానికి ఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఆ తర్వాత ఆమె భౌతికకాయాన్ని ఆమె నివాసానికి తరలించారు. ఉమామహేశ్వరి కోరిక మేరకు ఆమె నేత్రాలను కుటంబ సభ్యులు దానం చేశారు. ఈసందర్భంలో మార్చురి వద్దకు మహేశ్వరి సోదరులైన బాలకృష్ణ ,రామకృష్ణతోపాటు నారాలోకేష్ వచ్చారు. ఉమామహేశ్వరి భౌతికకాయం వెంట ఆమె భర్త డాక్టర్ శ్రీనివాసరావుతో పాటు పలువురు కుటుంబ సభ్యులు ఉన్నారు. ఉమామహేశ్వరి భర్త శ్రీనివాసరావు గతంలో అమెరికాలోని ఓ వర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. ఆ తర్వాత హైదరాబాద్ షిఫ్ట్ అయ్యారు.

**మరణానికి కారణాలు ఇప్పుడే చెప్పలేము: ఉస్మానియా వైద్యుడు**

ఉమామహేశ్వరి భౌతిక కాయానికి ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు ఎంబామింగ్ ప్రక్రియ నిర్వహించారు. పోస్టుమార్టం నివేదికను రెండు రెండు రోజుల్లో అందిస్తామని ఉస్మానియా వైద్యుడు మీడియాకు వెల్లడించారు. మరణానికి గల కారణాలను ఇప్పుడే తామేమీ చెప్పలేమి వ్యాఖ్యానించారు. కాగా సోమవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో ఉమా మహేశ్వరి తనబెడ్‌రూంలోకి వెళ్ళినట్లు ఆమె కుమార్తె దీక్షిత చెప్పారు. భోజనం చేసేందుకు బయటకు రాకపోవడంతో మధ్యాహ్నం 2గంటల సమయంలో వెళ్ళి తలుపులు కొట్టానని ఎలాంటి స్పందన లేకపోవడంతో అనుమానంతో 2-30 గంటలకు 100కు డయల్ చేశానన్నారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు మధ్యాహ్నం 2-45 గంటలకు ఉమామహేశ్వరి ఇంటికి చేరుకున్నారు. పోలీసులు వచ్చిన వెంటనే డోర్ ఓపెన్ చేయగా..తనతల్లి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. కుమార్తె దీక్షిత ఫిర్యాదు మేరకు ఐపిసి సెక్షన్ 174కింద జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉమా మహేశ్వరి తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఆమె ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఎన్టీఆర్ నాలుగో కుమార్తె అయిన ఉమామహేశ్వరికి ఇద్దరు కూతుళ్ల ఉండగా.. పెద్ద కుమార్తెకు గతంలోనే వివాహం చేసిన మహేశ్వరి చిన్న కుమార్తెకు కూడా ఇటీవలే పెళ్లి చేశారు. చిన్న కుమార్తె పెళ్లి తర్వాత అనారోగ్యానికి గురైన ఉమా మహేశ్వరి తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు సమాచారం. ఈ ఒత్తిడి తట్టుకోలేకే ఆమె ఆత్మహత్యకు పాల్పడ్డట్టుగా సమాచారం. పెద్ద కుమార్తె విశాల అమెరికా నుంచి రావాల్సి ఉంది. ఆమె మంగళవారం సాయంత్రానికి హైదరాబాద్‌కు చేరుకోవచ్చు.బుధవారం ఉమామహేశ్వరి అంత్యక్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. కాగా ఉమామహేశ్వరి మృతిపట్ల పలువురు పలువురు సినీ,రాజకీయ ప్రముఖులు సంతాపంవ్యక్తం చేశారు.టిఆర్‌ఎస్ నేత తీగలకృష్ణారెడ్డి ఎన్టీఆర్ కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

**ఉమామహేశ్వరి మరణంపై చంద్రబాబు భావోద్వేగ ట్వీట్**

ఎన్టీఆర్ చిన్న కుమార్తె కంఠమనేని ఉమామహేశ్వరి ఆకస్మిక మరణం అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆమె మృతి నందమూరి,నారా కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. టిడిపి అధినేత, ఎన్టీఆర్ అల్లుడు నారా చంద్రబాబునాయుడు భావోద్వేగభరిత ట్వీట్‌ను పోస్ట్ చేశారు. ఉమామహేశ్వరి మరణ వార్త విన్న వెంటనే తన భార్య,కుమారుడు,కోడలుతో కలిసి ఉమా మహేశ్వరి నివాసానికి చంద్రబాబు చేరుకున్నారు. ఉమామహేశ్వరి హఠాన్మరణం తనను తీవ్ర దిగ్భాంతికి గురి చేసిందని సదరు ట్వీట్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మధ్యనే కుటుంబ సభ్యులందరం కలుసుకుని ఆనందంగా గడిపామని గుర్తు చేసుకున్న చంద్రబాబు.... ఇంతలోనే ఇంతటి విషాద వార్త వినాల్సి రావడం దురదృష్టకరమని భావోద్వేగానికి లోనయ్యారు. ఎన్టీఆర్ క్రమశిక్షణను పుణికిపుచ్చుకున్న ఉమామహేశ్వరి ఎంతో హుందాగా, శాంతంగా ఉండేవారని చంద్రబాబు తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని ఆయన సంతాపం తెలిపారు.

**'చిన్నమ్మ' అంటూ నారా లోకేశ్ ఆవేదనా భరిత స్పందన**

చిన్నమ్మ కంఠమనేని ఉమామహేశ్వరి గారు ఇక లేరన్న వార్త తనను తీవ్రంగా కలచి వేసిందని నారా లోకేశ్ పేర్కొన్నారు. ఆమె మరణం సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని తెలిపారు. కుటుంబంలో ఏ శుభకార్యమైనా చిన్నమ్మ ఎంతో పెద్ద మనసుతో దగ్గరుండి జరిపించేవారని లోకేశ్ గుర్తు చేసుకున్నారు. మార్గదర్శిగా నిలిచిన చిన్నమ్మ మృతి తమ కుటుంబానికి కోలుకోలేని విషాదం అని పేర్కొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:01/08/22

DAY - SINGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 368249
2nd Prize Rs.7000/- 12219
3rd Prize Rs.3500/-
03911 11798 23340 40023 59442
76829 78242 81704 82637 91487
4th Prize Rs.200/-
0050 0390 2354 2580 3198 4122 6852
8154 8678 9050
5th Prize Rs.100/-
0868 1105 1111 3919 5267 6971 7248
7687 8691 8908
6th Prize Rs.50/-
0049 1418 3311 4547 6089 7743 9089
0163 1574 3416 4572 6205 7823 9137
0235 1872 3442 4585 6248 7912 9190
0287 2062 3540 4648 6311 7917 9244
0301 2189 3656 4661 6340 7921 9484
0517 2211 3718 4695 6551 8118 9722
0587 2325 3773 4708 6824 8166 9776
0642 2395 3988 4796 6861 8220 9784
0720 2679 4117 5002 6935 8360 9803
0755 2690 4133 5440 6944 8463 9855
0801 2862 4315 5502 7202 8551
1006 2899 4346 5577 7223 8706
1253 2971 4361 5693 7410 8780
1312 3057 4371 5945 7634 8841
1411 3132 4498 5996 7638 8961

DAY - KUIL SERIES Dr No:146
1st Prize Rs.100000/- 691387
2nd Prize Rs.7000/- 18749
3rd Prize Rs.3500/-
03373 30250 42327 48948 53099
54370 72540 83977 87044 96271
4th Prize Rs.200/-
0821 1215 2930 3324 3412 4014 4136
7119 7723 8106
5th Prize Rs.100/-
1093 1266 2906 3661 4144 4736 5678
7409 8699 9752
6th Prize Rs.50/-
0275 1399 3677 4436 6412 7591 9099
0372 1637 3695 4579 6426 7840 9191
0425 1651 3706 4699 6450 7855 9340
0524 1965 3720 4721 6590 8075 9487
0547 2205 3760 5098 6612 8150 9639
0588 2348 3777 5143 6761 8191 9750
0637 2433 3780 5158 6769 8218 9768
0720 2441 3787 5318 6895 8249 9935
0758 2547 3800 5625 6919 8251 9936
0845 2808 3839 5662 6995 8397 9973
0892 2997 4048 5872 7093 8430
1001 3088 4066 5921 7187 8742
1059 3251 4119 6275 7290 8774
1185 3322 4395 6277 7516 8978
1357 3617 4398 6344 7561 9044

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:01/08/22

DAY - ROSA SERIES Dr No:146
1st Prize Rs.100000/- 579934
2nd Prize Rs.7000/- 72880
3rd Prize Rs.3500/-
03178 20699 42607 52654 62774
69352 75107 78145 83405 93350
4th Prize Rs.200/-
0858 1544 3328 3642 3940 4003 6060
6348 6468 9219
5th Prize Rs.100/-
1437 3368 3923 5205 5334 6891 6965
7709 7759 9458
6th Prize Rs.50/-
0171 1183 2956 4573 6362 7582 8826
0174 1256 2997 4599 6501 7681 8915
0352 1440 3120 4654 6572 7779 8989
0415 1649 3221 4671 6602 7788 9136
0507 1683 3256 4740 6705 7816 9165
0584 1732 3301 5034 6729 7915 9186
0620 1882 3317 5153 6771 7924 9200
0646 1926 3354 5229 6888 8175 9510
0831 2349 3540 5253 6942 8342 9533
0930 2480 3630 5363 7132 8343 9589
0945 2626 4092 5380 7207 8456
0972 2657 4162 5429 7220 8460
1112 2705 4188 5765 7363 8636
1120 2801 4300 5806 7376 8665
1144 2901 4379 6012 7479 8727

DAY - DEER SERIES Dr No:146
1st Prize Rs.100000/- 149135
2nd Prize Rs.7000/- 84641
3rd Prize Rs.3500/-
01824 02790 04069 10916 26424
40739 62544 74245 94706 95951
4th Prize Rs.200/-
0241 0781 2627 4112 4149 5989 6953
7429 7956 9814
5th Prize Rs.100/-
0671 1475 2216 4160 4239 5615 7241
8580 8870 9810
6th Prize Rs.50/-
0060 1530 3935 4821 5758 7461 9204
0098 1871 3957 4861 5843 7494 9207
0140 1928 3991 4972 5857 7572 9275
0335 2120 4050 4992 5918 7652 9313
0619 2299 4158 5061 6100 7756 9391
0653 2482 4222 5219 6152 7819 9466
0953 2488 4301 5253 6441 8034 9931
0971 2580 4362 5260 6449 8099 9935
1086 2750 4366 5310 6510 8262 9995
1242 2805 4402 5382 6642 8368 9998
1309 2826 4457 5424 6893 8452
1441 3043 4479 5481 7090 8545
1448 3171 4604 5556 7225 8825
1473 3247 4737 5607 7290 8909
1474 3453 4778 5645 7403 9184

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:01/08/22

DAY - THANGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 285673
2nd Prize Rs.7000/- 57375
3rd Prize Rs.3500/-
06678 17070 33446 39936 43639
47880 60740 74065 90689 93981
4th Prize Rs.200/-
0070 1461 3077 3991 4536 4687 5911
6626 8242 9959
5th Prize Rs.100/-
2345 2650 2728 3003 3361 5142 5707
7056 7734 8927
6th Prize Rs.50/-
0036 1713 4194 5118 6116 7269 8726
0045 1729 4210 5122 6176 7494 9063
0078 1782 4286 5132 6193 7566 9097
0141 2035 4431 5178 6220 7599 9168
0272 2557 4522 5266 6236 7640 9248
0352 2667 4679 5276 6244 7908 9289
0482 2675 4765 5473 6295 8025 9444
0643 2732 4777 5517 6588 8046 9578
0677 2873 4822 5553 6591 8102 9827
1032 2902 4863 5579 6724 8248 9968
1191 3599 4873 5828 6747 8362
1504 3677 4940 5963 6839 8437
1516 3966 4963 6028 7050 8447
1549 4143 5008 6052 7103 8456
1632 4182 5088 6087 7212 8466

DAY - VAIRAM SERIES Dr No:5
1st Prize Rs.50000/- 445792
2nd Prize Rs.7000/- 64160
3rd Prize Rs.3500/-
10632 21750 31473 37072 50617
69096 69373 70507 78051 83426
4th Prize Rs.200/-
0627 0987 1087 1793 3777 6516 7686
8624 8664 9855
5th Prize Rs.100/-
0587 0817 1356 2299 2304 4410 6259
7280 8135 9391
6th Prize Rs.50/-
0005 1723 2587 4002 6022 7362 9115
0016 1735 2633 4013 6052 7396 9254
0039 1773 2775 4149 6174 7421 9270
0097 1825 2992 4182 6350 7532 9275
0423 1908 3104 4191 6436 7553 9424
0430 1943 3142 4262 6537 7604 9468
0481 1954 3306 4269 6544 7610 9510
0678 2065 3389 4278 6560 8030 9817
0886 2154 3431 4512 6575 8295 9892
0892 2226 3638 4600 6776 8601 9947
0967 2315 3682 4736 6845 8649
1058 2363 3834 5372 6952 8881
1090 2378 3845 5462 6970 9002
1132 2454 3849 5764 7046 9003
1382 2541 3984 5994 7355 9004

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:01/08/22

DAY - NALLANERAM SERIES Dr No:146
1st Prize Rs.50000/- 417987
2nd Prize Rs.7000/- 32500
3rd Prize Rs.3500/-
02686 17903 21896 25145 26088
42531 44414 50913 63102 68174
4th Prize Rs.200/-
0173 1452 4839 5144 5554 5921 8060
8539 9865 9984
5th Prize Rs.100/-
2177 3103 3419 3933 3946 5809 6464
6928 8836 9007
6th Prize Rs.50/-
0012 1396 2485 3410 4841 7539 9089
0158 1402 2491 3450 4881 7552 9132
0206 1505 2772 3564 4969 7652 9193
0225 1507 2862 3680 5373 7771 9249
0487 1667 2930 3733 5398 7794 9287
0658 1692 3045 3811 5475 7920 9301
0765 1747 3074 4064 5605 8088 9644
0807 1890 3086 4143 5705 8170 9837
0815 1899 3115 4199 6021 8259 9912
0833 2047 3142 4335 6610 8341 9958
1024 2068 3209 4384 6643 8559
1029 2147 3234 4667 6827 8600
1135 2321 3236 4717 7098 8655
1332 2377 3323 4809 7160 8719
1339 2401 3389 4821 7181 8871

DAY - MANI SERIES Dr No:5
1st Prize Rs.50000/- 336272
2nd Prize Rs.7000/- 37877
3rd Prize Rs.3500/-
23820 29471 39068 42005 55992
56832 60313 71833 80964 94598
4th Prize Rs.200/-
0449 1488 2167 3012 3773 5516 5734
6775 7634 8704
5th Prize Rs.100/-
0542 0711 2239 2773 3472 4500 6295
6427 7684 8987
6th Prize Rs.50/-
0003 1170 2873 4354 5947 7222 8936
0065 1435 2907 4423 6176 7303 8969
0091 1604 3000 4524 6274 7310 9075
0343 1651 3031 4594 6367 7396 9307
0452 1946 3177 4626 6371 7740 9460
0511 2003 3231 4630 6624 7902 9569
0519 2010 3272 4686 6758 7920 9753
0524 2064 3295 4705 6800 8104 9764
0629 2147 3297 4762 6845 8159 9832
0812 2247 3679 4944 6917 8241 9897
0841 2297 3836 5352 7001 8265
0883 2496 4075 5453 7059 8313
1024 2681 4159 5595 7151 8385
1074 2695 4286 5652 7160 8612
1103 2844 4351 5658 7217 8643

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:01/08/22

DAY - KUMARAN SERIES Dr No:146
1st Prize Rs.50000/- 133907
2nd Prize Rs.7000/- 22597
3rd Prize Rs.3500/-
12272 18564 24261 25300 65907
69040 85342 95546 98314 98998
4th Prize Rs.200/-
0784 1669 1813 2967 4787 5532 6453
6785 7121 9762
5th Prize Rs.100/-
0292 4879 4935 6022 6497 7311 8341
8885 8917 9104
6th Prize Rs.50/-
0246 1998 3533 4763 6634 7660 8858
0300 2120 3659 4929 6674 7778 9124
0394 2158 3733 4989 6698 7856 9285
0504 2198 3814 5032 6723 8124 9329
0530 2269 3823 5035 6769 8254 9331
0621 2295 3966 5082 6811 8295 9651
0749 2411 4162 5225 6924 8394 9662
0880 2418 4192 5517 7045 8466 9684
0916 2618 4257 5881 7052 8568 9728
0959 2805 4342 5909 7123 8604 9743
1056 2808 4369 6097 7210 8697
1388 2872 4381 6257 7236 8711
1652 2968 4461 6455 7385 8750
1740 2987 4508 6605 7395 8773
1938 3411 4750 6621 7449 8854

DAY - VISHNU SERIES Dr No:146
1st Prize Rs.50000/- 943153
2nd Prize Rs.7000/- 37680
3rd Prize Rs.3500/-
08945 16302 17781 35958 37251
39987 41699 70141 96107 97109
4th Prize Rs.200/-
0070 0925 1923 2191 2912 3343 3922
4299 6992 8704
5th Prize Rs.100/-
1696 2633 2871 3716 3830 4676 4964
6141 6155 8526
6th Prize Rs.50/-
0030 1764 3150 4518 6341 7535 9312
0129 1834 3241 4565 6377 7928 9317
0164 1925 3276 4845 6381 7960 9325
0333 2111 3503 5067 6471 8137 9333
0420 2141 3627 5129 6650 8160 9372
0535 2150 3759 5221 6678 8246 9399
0580 2199 3798 5323 6709 8325 9596
0724 2392 3905 5372 6760 8467 9695
0882 2506 3969 5432 6765 8535 9826
1258 2767 4002 5571 6830 8612 9972
1263 2781 4017 5653 6846 8621
1361 2970 4154 5887 7081 8668
1628 3009 4183 5947 7082 8684
1678 3119 4262 6145 7113 8932
1717 3138 4347 6327 7422 9199

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:01/08/22

DAY - SWARNALAXMI SERIES Dr No:146
1st Prize Rs.50000/- 241825
2nd Prize Rs.7000/- 63610
3rd Prize Rs.3500/-
17527 28916 39642 41328 52449
63231 74131 74846 85718 96309
4th Prize Rs.200/-
0687 1099 2798 4566 4839 8103 8689
9055 9464 9484
5th Prize Rs.100/-
0040 0792 1487 5328 5660 6075 6566
6787 8215 8565
6th Prize Rs.50/-
0128 1308 2731 4621 6007 7523 8812
0136 1313 2753 4636 6069 7590 8951
0196 1430 3121 4826 6167 7892 9061
0231 1470 3202 4952 6197 7971 9379
0295 1688 3319 5181 6462 8306 9414
0348 1864 3455 5286 6588 8310 9626
0492 1992 3527 5309 6675 8467 9817
0538 2159 3741 5399 6710 8543 9849
0539 2243 3896 5727 6790 8629 9859
0591 2326 4090 5759 6862 8663 9976
0597 2413 4162 5772 6890 8695
1067 2471 4232 5816 6975 8699
1094 2599 4377 5909 7129 8739
1105 2655 4532 5910 7419 8793
1293 2717 4579 5939 7444 8797

DAY - LION SERIES Dr No:5
1st Prize Rs.50000/- 527306
2nd Prize Rs.7000/- 95783
3rd Prize Rs.3500/-
16837 27494 38822 49361 51225
51698 62673 73283 84788 84939
4th Prize Rs.200/-
1587 2124 3895 3906 4017 5920 6766
7221 9692 9890
5th Prize Rs.100/-
1223 1293 1523 3009 3320 3469 5205
6829 7798 9723
6th Prize Rs.50/-
0144 1063 2758 3990 5695 7268 9307
0172 1282 2806 4079 5763 7297 9387
0191 1430 2816 4264 5769 7464 9389
0514 1446 2823 4283 5772 7564 9667
0547 1642 2839 4313 5784 7607 9669
0548 1720 2866 4378 6057 7685 9716
0598 2158 3187 4536 6316 7746 9738
0647 2196 3212 4566 6333 7760 9906
0648 2225 3214 4767 6458 8165 9949
0675 2255 3404 4921 6469 8675 9971
0740 2464 3420 5093 6545 8677
0782 2513 3463 5214 6614 8681
0976 2536 3578 5351 6805 8749
0985 2553 3745 5356 7050 8776
0990 2645 3781 5452 7051 9209

# నేటి నుండి మళ్లీ సంజయ్ పాదయాత్ర

≫ సాగనుంది. ఈ సారి అనేక గిరిజన తండాలు, బడుగు బలహీన వర్గాల ప్రభావం ఉన్న ప్రాంతాల మీదుగా పాదయాత్రను కొనసాగిస్తున్నట్లు నేతలు తెలిపారు. గత రెండు పాదయాత్రలు విజయవంతంగా కొనసాగిన నేపథ్యంలో మూడు విడదత పాదయాత్రను సైతం దిగ్విజయవంతం చేసే దిశగా పార్టీ శ్రేణులు కసరత్తు చేస్తున్నాయి. జనం పడుతున్న బాధలను స్వయంగా తెలుసుకోవడంతో పాటు వారికి భరోసా నింపడం, కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లడంతో పాటు రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్న విశ్వాసాన్ని ఈ మూడవ విడత పాదయాత్ర ద్వారా బండి సంజయ్ ఆధ్వర్యంలోని పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రజల్లో నింపనుంది. మరోవైపు మొదటి, రెండో విడత పాదయాత్రల్లో భాగంగా బండి సంజయ్ 67 రోజులు పాటు పాదయాత్ర చేసి 828 కిలోమీటర్లు నడిచారు. 13 జిల్లాలోని తొమ్మిది ఎంపి, 28 అసెంబ్లీ నియోజకవర్గాలలో నడవడంతో పాటు 66 సభలు నిర్వహించారు.

# మళ్లీ మోడీయే ప్రధాని అభ్యర్థి

≫ అంతేకాకుండా బిజెపి-జెడియూ పొత్తు కొనసాగుతుందని అమిత్ షా పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలతో పాటు 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసే పోటీ చేస్తాయని వివరించారు. బీహార్ రాజధాని పాట్నాలో రెండు రోజుల పాటు జరిగిన బిజెపి మోర్చాల ఉమ్మడి జాతీయ కార్యవర్గ సమావేశాలకు అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2024 ఎన్నికల్లో ప్రధాని మోడీ రిటైర్ అవుతారని, ఆయన స్థానంలో బిజెపి కొత్త అభ్యర్థిని తెరపైకి తీసుకొస్తుందనే ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికలకు రెండేళ్ల ముందే అమిత్ షా క్లారిటీ ఇచ్చారు. మోడీనే తమ అభ్యర్థి అని కార్యకర్తలకు స్పష్టం చేశారు. కశ్మీరీలు తయారు చేసిన త్రివర్ణ పతాకాలను ఈ కార్యక్రమంలో అందరికీ పంచారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీరీల ఆలోచనలు మారాయని తెలిపేందుకే వారు తయారు చేసిన జెండాలు పంపిణీ చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌ను పురస్కరించుకుని దేం నలుమూలలా జాతీయ జెండాలను ఎగురవేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. ఆగస్టు 13-15 వరకు మూడు రోజుల పాటు ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలని సూచించారు.

# పచ్చి వంకాయ కొరికిన ఎంపి

≫ గురించి ప్రస్తావిస్తూ పచ్చి వంకాయ కొరికి చూపించారు. గ్యాస్‌బండ మోతెక్కడంతో సామాన్యులకు వండుకోవడం కష్టంగా మారిందన్న ఉద్దేశంతో ఆమె ఇలా వినూత్నంగా నిరసన తెలిపారు. ఇటీవల స్వల్ప వ్యవధిలోనే గ్యాస్ సిలిండర్ ధరను నాలుగు సార్లు పెంచారు. ఒకప్పుడు రూ.600గా ఉన్న గ్యాస్ బండ ఇప్పుడు రూ.1100 దాటింది. సామాన్యులకు వంట చేసుకోవడం కూడా భారంగా మారింది. ప్రజలు పచ్చి కూరగాయలు తినాలని ప్రభుత్వం కోరుకుంటోందా? అని ఎంపి కకోలీ ప్రశ్నిస్తూ తన టేబుల్‌పై ఉన్న పచ్చి వంకాయను తీసుకుని కొరికారు. ఈ చర్యతో సభ్యులంతా నవ్వులు చిందించారు. గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని తృణమూల్ ఎంపి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు మొదలైన రోజే విపక్షాలు ధరల పెరుగుదల, నిత్యావసరాలపై జిఎస్టీ వంటి అంశాలను లేవనెత్తి ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. దీంతో సభా కార్యకలాపాలు స్తంభించి వాయిదాల పర్వం నడిచింది. ఈ క్రమంలోనే నలుగురు కాంగ్రెస్ ఎంపిలు సస్పెండ్ అవడం మరింత గందరగోళానికి దారితీసింది. అయితే ఆ ఎంపిలపై నేడు సస్పెన్షన్ ఎత్తివేశారు. విపక్షాలు కూడ ఆందోళనలపై వెనక్కి తగ్గడంతో సోమవారం లోక్‌సభలో ధరల పెరుగుదలపై చర్చ మొదలైంది.

# ఈ సంవత్సరం పాత ఫీజులే!

≫ టీఏఎఫ్ఆర్‌సీ ఇంజనీరింగ్ ఇతర వృత్తి విద్య కోర్సులకు బ్లాక్ పిరియడ్ 2022-25కు సంబంధించి ఫీజుల ప్రతిపాదనల కోసం ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలతోపాటు లా, బీఈడీ, బీపీఈడీ కాలేజీల యాజమాన్యాలతోనూ టీఏఎఫ్ఆర్‌సీ ముఖాముఖీ హియరింగ్‌ను పూర్తి చేసింది. టీఏఎఫ్ఆర్‌సీ ఇంజనీరింగ్ ఇతర వృత్తి విద్య కోర్సులకు బ్లాక్ పిరియడ్ 2022-25కు సంబంధించి ఫీజుల ప్రతిపాదనలను టీఎఎఫ్ఆర్‌సీ సిద్ధం చేసింది. వీటిని ఫైనల్ చేయడానికి టీఏఎఫ్ఆర్‌సీ సోమవారం సమావేశమైంది. టీఏఎఫ్ఆర్‌సీ కాలేజీ యాజమాన్యాలతో నిర్వహించిన ముఖాముః హియరింగ్ అనంతరం 2022-25 బ్లాక్ పిరియడ్‌కు సంబంధింది ఇంజనీరింగ్ కాలేజీలకు అత్యధికంగా రూ. 1.73 లక్షల ఫీజును ప్రతిపాదించగా.. మినిమమ్ ఫీజును రూ. 45,000గా ప్రతిపాదించారు. గత బ్లాక్ పిరియడ్‌లో మినిమమ్ ఫీజు రూ. 35,000 ఉండగా దానిని కాస్త ఈ బ్లాక్ పిరియడ్‌లో రూ. 45,000గా ప్రతిపాదించారు. 2022-25 బ్లాక్ పిరియడ్‌లో 18 శాతం నుంచి 40 శాతం వరకు కాలేజీలకు ఫీజుల పెంపు ప్రతిపాదనలు చేశారు. గత బ్లాక్ పిరియడ్‌లో రూ. లక్ష ఆపైన ఫీజు ఉన్న కాలేజీలు సుమారు 21 ఉన్నాయి. ఈ ఏడాది ఫీజుల ప్రతిపాదనల కోసం 175 కాలేజీల వరకు వచ్చినట్టు తెలిసింది. ఇంజనీరింగ్ పీజుల ప్రతిపాదనల కంటే ముందే బీఈడీ, లా, బీపీఈడీ కోర్సులకు సంబంధించిన ఫీజుల ప్రతిపాదనలు పూర్తి చేసింది. బీఈడీకి మినిమమ్ రూ. 20,000గా నిర్ణయించగా.. మ్యాక్సిమమ్ రూ. 36వేలుగా ప్రతిపాదించారు. లా కోర్సుకు కూడా మినిమమ్ రూ. 20,000గా మ్యాక్సిమమ్ ఫీజు రూ. 36,000 గా నప్రతిపాదించారు. ఎల్ఎల్ఎంకు మినిమమ్ రూ. 20వేలు కాగా.. మ్యాక్సిమమ్ రూ. 45,000గా ప్రతిపాదించారు. బీపీఈడీ కోర్సులకు మిమిమమ్ రూ. 17,000గా .. మ్యాక్సిమమ్ రూ. 28,000గా ప్రతిపాదించారు. గతంలో ఇంజనీరింగ్ కాలేజీలకు మినిమమ్ రూ. 35,000 కాగా.. అత్యధికంగా రూ. 1,13,500గా ఉన్నది. ఈ ఏడాది 2022-23లో కూడా గతంలో ఉన్న ఫీజులను వసూలు చేయాలని టీఏఎఫ్ఆర్‌సీ సోమవారం జరిగిన సమావేశంలో నిర్ణయించినట్టు తెలిసింది. ఇవే ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించనుంది. గత రెండేళ్లుగా కరోనాతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఏ కోర్సుకు కూడా ఫీజులను పెంచకూడదని నిర్ణయించినట్టు విశ్వసనీయంగా తెలిసింది.




సోమవారం న్యూఢిల్లీలో త్రివర్ణపతాకాల వ్యాన్‌లను జెండా ఊపి ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి

## వారం - వర్జ్యం

2-8-2022 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
పంచమి రా.2-15; ఉత్తర మ.3-29
వర్జ్యం మ.12-07 ల 1-43
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** దేవాలయాలు సందర్శిస్తారు. ప్రతికూలతలు ఎదురైనా పనులు పూర్తి.

**వృషభం:** సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ధన యోగం.

**మిథునం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. బ్యాంకు రుణాలు మంజూరవుతాయి.

**కర్కాటకం:** కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. సాహస నిర్ణయాలు అమలు.

**సింహం:** ఉద్యోగ ప్రయత్నం ముమ్మరం చేస్తారు. చిరకాల కోరిక తీరుతుంది.

**కన్య:** క్రీడాకారులకు బాగుంటుంది. ముఖ్యమైన నిర్ణయాలు అమలు పరుస్తారు.

**తుల:** విద్యార్థులకు శుభ యోగం. భూ-తగాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృశ్చికం:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**ధనుస్సు:** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. ఉద్యోగులకు స్థాన చలనం.

**మకరం:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. ధార్మిక చింతన అలవడుతుంది.

**కుంభం:** శత్రువులు మిత్రులవుతారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం:** స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి. చిరు వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 771

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు1:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 771 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,20,617పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 39,320మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,65,43,619మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,10,773మంది కోలుకోగా (98.80శాతం) సోమవారం 581మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 5733కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 289కరోనాపాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో4, భద్రాద్రి కొత్తగూడెంలో12, జగిత్యాల లో6, జనగామ్‌లో18, జయశంకర్ భూపాల పల్లిలో4, జోగులాంబ గద్వాలలో1, కామా రెడ్డిలో12, కరీంనగర్ లో31, ఖమ్మంలో8, కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో0, మహబూబ్‌నగర్‌లో10, మహబూబాబాద్‌లో8, మంచిర్యాలలో21, మెదక్‌లో10, మేడ్చల్ మల్కాజిగి రిలో 47, ములుగులో2, నాగర్‌కర్నూలులో7, నల్లగొండలో28, నారాయణ్‌పేటలో4 కేసులు నమోదయ్యాయి.

# నేతన్నకు కొత్త బీమా

≫ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. అర్హులైన చేనేత, పవర్ లూం కార్మికులు, అనుబంధ కార్మికులు అందరికి నేతన్న భీమా పథకాన్ని అమలు చేస్తామన్నారు.

చేనేత, జౌళి రంగానికి చరిత్రంలో ఎప్పుడూ లేని విధంగా ఏ ప్రభుత్వం కేటాయించని విధంగా 2016-17 నుంచి ప్రతి సంవత్సరం ప్రత్యేక బడ్జెట్‌ను బిసి వెల్ఫేర్ నుంచి రూ.1200కోట్ల రూపాయలను కేటాయిస్తుందన్నారు. చేనేత, జౌళి శాఖ రెగ్యులర్ బడ్జెట్‌కు ఇది అదనం అన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో చేనేత జౌలి శాఖ సాధారణ బడ్జెట్ కింద రూ.55.12కోట్లను కేటాయించినట్లు తెలిపారు. బలహీన వర్గాల సంక్షేమ బడ్జెట్ కింద స్పెషల్ బడ్జెట్ రూపంలో మరో రూ.400కోట్లను కేటాయించామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గనిర్దేశనంలో చేనేత కార్మికుల సంక్షేమం, ఉపాధి కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.

చేనేత మిత్ర పథకం ద్వారా ముడి సరుకు కాటన్, సిల్క్, ఉన్ని, నూలు, రంగు రసాయనాల కొనుగోలుపై 40శాతం రాయితీని/సబ్సిడీని కల్పిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం ఇచ్చే 10శాతం రాయితీకి అదనం అన్నారు. ఈ పథకంలో ఇప్పటి వరకు 20501 మందికి రూ.24,09,45,220 సబ్సిడీని వారి ఖాతాలో వేసినట్లున తెలిపారు. సహకార త్రిఫ్ట్ పథకంలో చేనేత కార్మికులు వేతనంలో 8శాతం పొదుపు చేసుకుంటే, ప్రభుత్వం తరుపున 8శాతం జమ చేస్తుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం 16శాతం జమ చేయడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాల లాకింగ్ పీరియడ్ వెసులబాటు కల్పించడం ద్వారా 20,537 మందికి రూ.96.43కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. చేనేత కార్మికులు బాగుపడేందుకు, వారి ఆర్థిక బాగు కోసం, రుణమాఫీ పథకం అమలు చేస్తుందన్నారు. చేనేత కార్మికులు బ్యాంకుల నుంచి చేనేత ఉత్పత్తుల కోసం 01.04.2010 నుంచి 31.03.2017 వరకు తీసుకున్న వర్కింగ్ కాపిటల్ వ్యక్తిగత లోన్ నుంచి రూ.1లక్షల రూపాయల రుణమాఫీ చేసినట్లు, అందులో భాగంగానే 10,148 చేనేత కార్మికుల నుంచి రూ.28.97కోట్ల రుణ విముక్తి అయ్యారన్నారు. చేనేత రంగంలో పరిశోధన, అభివృద్ధి బ్రాండ్ ప్రమోషన్‌ను అధ్యయనం చేసేందుకు ఇప్పటి వరకు రూ.284.92లక్షలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ పరిశోధనలో భాగంగా తెలంగాణాలో ప్రాచుర్యం ఉండి, అంతరించిపోయే కళాకృత్తులను వెలికి తీసి వాటికి నవీన రీతులలో జోడిచడం కోఒసం చర్యలు తీసుకున్నారు. పీతంబరి పట్టు చీరలు, ఆర్మూరు పట్టు చీరలు, హిమ్రూ చేనేతలు, సిద్దిపేట గొల్లభామ చీరలు లాంటి ఒకప్పటి గొప్ప కళాకృతులను పరిశోదించి తిరిగి వెలికి తీసి మనుగడలోకి తీసుకుని రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బతుకమ్మ చీరలను మరమగ్గాల మాక్స్/ఎస్ఎస్‌వె యూనిట్ల నుంచి తీసుకుని వస్తున్నారు. కోటి చీరలను మరమగ్గాల నుంచి తీసుకోవడంతో నెలసరి ఆదాయం రూ.8000, రూ.12000, రూ.16000, రూ.20000 వరకు పెరిగింది. చేనేత రంగంలో... పావలా వడ్డీ పథకం, మరమగ్గాల ఆధునీకరణ, చేనేత వస్త్ర ప్రదర్శన, చేనేత రంగంలో శిక్షణ మౌళిక సదుపాయాల కల్పన, మార్కెట్ ఇన్సెంటీవ్స్, హాండ్‌లూం పార్కు గద్వాల, పవర్ లూం రంగంలో సిరిసిల్లా టెక్స్‌టైల్ పార్కు, మిని టెక్స్‌టైల్ పార్కు వరంగల్, టి టిపిపి 2017-2020, సిరిసిల్లా అప్పారెల్ పార్కు, వర్కర్ టూ ఓనర్ పథకం, మరమగ్గాల సేవా కేంద్రం ఏర్పాటు, మరమగ్గాలకు వినియోగించే విద్యుత్‌పై 50శాతం సబ్సిడీ, మరమగ్గాల ఆధునీకరణ తదితర వాటిని అమలు చేస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చేనేత అభివృద్ధి, సంక్షేమం కోసం తెలంగాణలో అమలవుతున్న వినూత్న పథకాలను పలు రాష్ట్రాలు ఆసక్తి కనబరుస్తున్నాయని మంత్రి కెటిఆర్ తెలిపారు. ఒడిశా, కర్నాటక, మధ్యప్రదేశ్ నుంచి అధికారుల బృందాలు మన రాష్ట్రంలో పర్యటించి, మన చేనేత పథకాలను అధ్యయనం చేసి ప్రశంసించాయన్నారు.

గతం చూసి గర్వించడం తప్పు, ప్రస్తుతాన్ని అధ్యయనం చేయడం అవసరం.

-కుందుర్తి

# విద్యారంగం పట్ల ఎందుకింత నిర్లక్ష్యం?

**కుటిల రాజకీయ లక్ష్యాలతో కూడిన వైఖరిని విడనాడితేనే మనదేశం పురోగమి స్తుందన్న వాస్తవాన్ని అంగీకరించాలి. జ్ఞానవంతమైన మానవ వనరు లను అభివృద్ధిపరచడం ద్వారా మానవాభివృద్ధిలో ముంద డుగు వేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాలి. బాలలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించడం, ఉద్యోగాల కల్పన కోసం కృషి చేయడం ద్వారాపేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను అధిగమించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి.విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం ద్వారా 'విజ్ఞాన తెలంగాణ' ఆవిర్భావానికి బీజం వేయాలి.**

**వరగంటి అశోక్**

ఆరు నుండి పధ్నాలుగు సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని చెబుతున్నది భారత రాజ్యాంగంలోని 45వ ఆర్టికల్. విద్యాహక్కు చట్టం 2009 సంవత్సరంలో ఆమోదం పొంది చట్టమైన అనంతరం ఈ ఆర్టికల్‌కి పరిపుష్టి చేకూరి, దేశంలోని బాలలందరికీ విద్య అనేది హక్కుగా పరిణమించింది. అయితే ఆర్టీఐ వచ్చి పుష్కరకాలం గతించినప్పటికీ ఇప్పటికీ బాలలకు సరైన విద్య అందడం లేదన్నది కాదనలేని వాస్తవం. పాలకుల సంకుచిత విధానాల వల్ల, అనాలోచిత నిర్ణయాల వల్ల అందరికీ విద్య అనేది అందని ద్రాక్ష పండులాగే మిగిలిపోతున్నది. ప్రపంచీకరణ ప్రబలంగా విస్తరించిన 21వ శతాబ్దంలో కార్పొరేట్ శక్తులు విజృంభించి విద్యారంగాన్ని తమ గుప్పెట్లోకి తీసుకున్నాయి. విద్యారంగంలో ప్రభుత్వాలు తీసుకునే పాలసీ నిర్ణయాలను సైతం ప్రభావితం చేసే స్థాయికి ఇవి ఎగబాకాయి అనడంలో అతిశయోక్తి లేదు.గతంలో అనగా 1975 సంవత్సరం వరకు విద్యా విధానాల తయారీ, వాటి అమలు రాష్ట్రాల పరిధిలోనే ఉండింది. అయితే 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 1976 సంవత్సరంలో విద్యను ఉమ్మడి జాబితాలోకి చేర్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా చర్చిస్తూ, నిర్ణయాలు చేస్తూ విద్యారంగ అభివృద్ధికి పాటు పడాలనే ఉద్దేశంతోనే ఈ మార్పు చేశారు. కానీ తదనంతర కాలంలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే వీలు లేకుండా చేస్తున్న కేంద్ర ప్రభుత్వవిధానాల వల్ల రాష్ట్రాల హక్కులు హరించబడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యారంగ వినాశకర విధానాలను నియంత్రించలేని కేంద్రప్రభుత్వ అసక్తత వల్ల విద్యార్థులకు ఎనలేని నష్టం వాటిల్లుతున్నది. ' ఏ దేశాన్ని అయినా నాశనం చేయాలంటే ఆ దేశంపై అనుబాంబులు లేదా క్షిపణులు ప్రయోగించాల్సిన అవసరం లేదు.ఆ దేశ విద్యారంగాన్ని నాశనం చేస్తే సరిపోతుంది. విద్యార్థులు పరీక్షల్లో మోసం చేయడానికి అనుమతిస్తే సరిపోతుంది. అప్పుడు ఆ దేశం దానంతట అదే నాశనం అవుతుంది. అటువంటి మోసపు విధానాలచే తయారైన వైద్యుల చేతుల్లో రోగులు మరణిస్తారు. ఇంజినీర్ల చేతుల్లో భవనాలు కూలిపోతాయి. మానవత్వం నశిస్తుంది.న్యాయం అంతరించిపోతుంది. ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమవుతుంది అని దక్షిణాఫ్రికాలోని ఓ విశ్వవిద్యాలయం ప్రవేశ ద్వారం వద్ద ఇలా రాయబడి ఉంటుంది. ఇది విద్య ఔన్నత్యాన్ని, ప్రాశస్త్యాన్ని వివరించడానికి, అవిద్య వలన కలిగే నష్టాలను అవగాహన చేసుకోవడానికి ఉద్దేశించినది. అయితే ఈమాట భారతదేశంలోని వర్తమాన పరిస్థితులకు అద్దం పడుతున్నట్లుగా అనిపిస్తున్నది. ప్రస్తుతం దేశంలో బడుగు,బలహీనవర్గాలను విద్యకు దూరంచేస్తూ విజ్ఞానపు దీపాలను ఆర్పేసి, అజ్ఞానపు చీకట్లను పాదుకొల్పే కుతంత్రాలు ముమ్మరంగా విస్తరిస్తున్నవి. ప్రజలను చైతన్య స్రవంతిలో చేరనీయకుండా భావోద్వేగాల చట్రంలో బందీలను చేస్తూ, భావితరాల పాలిట మరణశాసనాలు లిఖిస్తున్నారు. మానవాభివృద్ధి సూచీలో ముమ్ముందుకు వెళ్లాల్సిన దేశం క్రమంగా వెనుకబడుతూ ప్రపంచ దేశాలే విస్తుపోతున్న విషయాన్ని మరిచిపోలేం. ఆకలికేకల సూచీలో సింగిల్ మార్కుకు దిగిరావాల్సిన దేశం అందుకు భిన్నంగా సెంచరీ మార్కును దాటి కటిక దారిద్ర్యానికి ఉదాహరణగా నిలిచే ఆఫ్రికా దేశాలకు సైతం సవాలు విసురుతున్నది. నిరుద్యోగం, పేదరికం కరాళనృత్యం చేస్తూ కనీవినీ ఎరుగని రీతిలో పైపైకి దూసుకుపోతున్నది.బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులుతగ్గిస్తూ, విద్య తమకు అప్రాధాన్యమైన రంగం అన్నట్లుగా పాలకులు తమ అంతర్యాన్ని తేటతెల్లం చేస్తున్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఏమీలేవు. విద్యా



సంవత్సరం ప్రారంభం నాటికే విద్యార్థులకు అందాల్సిన పాఠ్య పుస్తకాలు రెండు నెలలు కావస్తున్నాఇంకా 50శాతంకు అటు ఇటుగా మాత్రమే సరఫరా చేయడం ప్రణాళిక లేని అనాలోచిత నిర్ణయంగా భావించవచ్చు.ఏకరూప దుస్తులు సరఫరా చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా అగుపిస్తున్నది. అర్ధాకలితో పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అల్పాహారం అందించాలన్న సమాజపు డిమాండ్‌ను పట్టించుకున్న దాఖలాలు కనబడడం లేదు. మధ్యాహ్న భోజనానికి అతి దారుణంగా అత్యల్ప నిధులు కేటాయిస్తూ అనివార్యంగా నాణ్యత కొరవడేందుకు ఆస్కారం ఇస్తున్నది. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న పరిస్థితుల్లో కూడా అర్ధపుష్కర కాలంనాటి పాత రేట్లనే కొనసాగించడం హేయమైన చర్యగా భావించవచ్చు. కార్మికులను శ్రమదోపిడీకి గురిచేస్తూ అరకొర వేతనాలతో కాలంవెళ్లదీస్తూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రకటించిన గౌరవ వేతనం పెంపు హామీ అమలుకు నోచుకోకపోవడం బాధాకరం. పాఠశాలల్లో స్వచ్ఛ కార్మికులను నియమించడానికి వెనుకాడుతున్న ప్రభుత్వం పేద పిల్లల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న సంగతి మరువనక్కర్లేదు. స్వచ్ఛ కార్మికులకిచ్చే 2500 రూపాయల గౌరవ వేతనం మాత్రమే ప్రభుత్వానికి భారమవుతోందా? ఈ వేతనం గ్రామంలో ఇచ్చే నెలవారీ సామాజిక పెన్షన్లకు దాదాపు సమానంగా ఉన్నప్పటికీ ఇది కూడా చెల్లించడానికి ప్రభుత్వం సుముఖంగా లేకపోవడం సరికాదని పోషకులు కూడా వాపోవడం వారి దయార్థ హృదయానికి, ప్రభుత్వ కఠినత్వానికి తార్కాణంగా చెప్పుకోవచ్చు. ఇక ఉపాధ్యాయుల కొరత పాఠశాలల్లో తీవ్రంగా వేధిస్తున్న సమస్య. ఖాళీల భర్తీకి చొరవ చూపకుండా ప్రస్తుతం పనిచేస్తున్న వారిలో అదనపు ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తూ సమాజంలో నగుబాటుకు అవకాశం ఇస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగినందున రాష్ట్రవ్యాప్తంగా సర్దుబాటు చేద్దామనుకున్న ఉపాధ్యాయుల సంఖ్య ఐదువేలకు మించకపోవడం ఈ ప్రక్రియ అసంబద్ధతను వ్యక్తీకరిస్తున్నది. తమ ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో ఇతర పాఠశాలలకు పంపడాన్ని వ్యతిరేకిస్తున్న తల్లిదండ్రులు స్వయంగా రంగంలోకి దిగి అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. తమ ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో ఇతర పాఠశాలలకు పంపితే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు. సర్దుబాటు పేరుతో ప్రభుత్వం కావాలనే కాలయాపన చేయడం, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవడం, అప్పటివరకు తాత్కాలిక ఉపాధ్యాయులను లేదా విద్యావలంటీర్లను నియమించకపోవడం అంటే ప్రభుత్వానికి ఈ విద్యారంగం పట్ల ఉన్న నిర్లక్ష్యవైఖరిని బహిర్గతపరుస్తున్నది. ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన ఆంగ్లమాధ్యమం అమలులో మాత్రం ఎన్నో ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఉపాధ్యాయుల కొరత, పాఠ్యపుస్తకాల పంపిణీలో జాప్యం, ఆంగ్ల మాధ్యమ శిక్షణ సరైనరీతిలో సాగకపోవడం వంటి లోపాల వల్ల ఆంగ్ల మాధ్యమం చతికిలబడింది. పాఠశాలలకు ఘనమైన వైభవం తీసుకొచ్చే పథకంగా పేర్కొనబడిన 'మన ఊరు-మనబడి' కార్యక్రమం నిధుల జాప్యంతో వెనుకపట్టు పట్టింది. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిపై వెలువడుతున్న ఊహాగానాల నేపథ్యంలో నిర్మాణాలు, మరమ్మతులు చేపట్టాల్సిన కాంట్రాక్టర్లు పునరాలోచనలో పడ్డారు. ఆచితూచి అడుగులు వేస్తున్నారు. వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగవలసిన విద్యాశాఖలో నిర్లిప్తత, నిరాసక్తత నెలకొని ఉన్నది. ఒక దేశం అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలంటే అత్యంతప్రాధ్యాత నివ్వాల్సిన రంగం విద్యారంగం. అలాంటి విద్యారంగం పట్ల మన పాలకుల నిర్లక్ష్యపు ధోరణి ఇంకా చెప్పాలంటే వివక్షతా పూరితమైన వైఖరి మారాలి. కుటిల రాజకీయ లక్ష్యాలతో కూడిన వైఖరిని విడనాడితేనే మనదేశం పురోగమిస్తుందన్న వాస్తవాన్ని అంగీకరించాలి. జ్ఞానవంతమైన మానవ వనరు లను అభివృద్ధిపరచడం ద్వారా మానవాభివృద్ధిలో ముందడుగు వేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాలి. బాలలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించడం, ఉద్యోగాల కల్పన కోసం కృషి చేయడం ద్వారా పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను అధిగమించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి.విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం ద్వారా 'విజ్ఞాన తెలంగాణ' ఆవిర్భావానికి బీజం వేయాలి. ●

## సుస్థిర ప్రభుత్వంకోసం సవాళ్లతో సవారీ

స్వా

తంత్ర్యం సిద్ధించిన తర్వాత గడచిన 70ఏళ్లలో ఎన్నడూలేని సంక్షోభం ఎదుర్కొంటున్న శ్రీలంక ఆ పరిస్థితుల నుంచి బైటపడేందుకు సతమతమవుతున్నది. అంతర్జాతీయంగా ఆర్థిక సహకారం అందకపోవడం, ప్రపంచ బ్యాంకు,ఐఎంఎఫ్‌ల వంటి సంస్థల బెయిలౌట్ ప్యాకేజిపై స్పష్టత లేకపోవడం వంటి అంశాలు దేశంలోని ఆర్థిక అస్థిరతను మరింత పెంచుతున్నాయి. దిగుమతులపైనే ఆధారపడిన దేశం కావడంతో చెల్లింపులకు విదేశీ కరెన్సీ ఖజానా పూర్తిగా అడుగంటిపోవడం వల్లనే ఇపుడు నిత్యావసరాల కోసం సైతం ద్వీపకల్ప దేశంలో కొట్టుకునే సంఘటనలు తలెత్తుతున్నాయి. రెండునెలలుగా సుదీర్ఘ నిరసనల మధ్య ఎట్టకేలకు కొత్త అధ్యక్షుడుగా మాజీ ప్రధాని సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి రణిల్ విక్రమ్ సింఘేను అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ఇపుడు దేశంలో అస్థిరతను రూపుమాపి అన్ని వర్గాలకు సంబంధించిన ప్రభుత్వం కొనసాగించడమే శ్రీలంక అధ్యక్షుడి గురుతర బాధ్యతగా ఉంది. ఆదిశగా ఆయన చర్యలు చేపట్టినా నిరసనలు మాత్రం ఎక్కడా తగ్గడంలేదు. అన్నిపార్టీలతో కలిపిన జాతీయ ప్రభుత్వం ఏర్పాటుచేస్తే పరిస్థితులు కొంత సద్దుమణగడంతోపాటు రాజకీయాలు తగ్గి దేశ ఆర్థిక సుస్థిరతను చక్కదిద్దేందుకు ఆస్కారం కలుగుతుందన్నది ఆయన భావన. ఇందులోభాగంగానే అన్ని విపక్ష పార్టీలతోనూ ఆయన సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం అవుతున్నారు. తాత్కాలిక కేబినెట్‌లో వివిధ పార్టీలకు చెందిన సభ్యులతో మొత్తం 30మందివరకూ ఏర్పాటు చేయాల్సి ఉంది. దివాలా పరిస్థితుల నుంచి గట్టెక్కాలంటే ముందుసుస్థిర ప్రభుత్వం ఏర్పాటయిందన్న సంకేతాలు అంతర్జాతీయ సమాజానికి వెళ్లాలి. ఇపుడు రణిల్ విక్రమ్‌సింఘే ఆ దిశగానే అడుగులు వేస్తున్నారు. వారం రోజుల్లోపు చర్చలన్నింటినీ పూర్తిచేసి అఖిలపక్ష ప్రభుత్వం ఏర్పాటుచేయాలన్న ఏకైక లక్ష్యంతో విక్రమ్‌సింఘే ఉన్నారు. ఆయన లక్ష్యానికి ఇప్పటికీ కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నాయి. శ్రీలంక పార్లమెంటులో మెజార్టీ సభ్యులు ఇపుడు రాజపక్స పార్టీకి సంబంధించినవారే. అయినప్పటికీ విక్రమ్‌సింఘే వెనకడుగు వేయకుండా రాజ్యాంగసంస్కరణలతోపాటు కొత్త ప్రభుత్వం ఏర్పాటుదిశగా వెళుతున్నారు. గత అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేనకు చెందిన శ్రీలంక ఫ్రీడమ్‌పార్టీతోను, ప్రధాన విపక్షం సమాగి జన బలవేగయ(ఎస్‌జెబి)తోను జరిపిన చర్చలు కొంతవరకూ ఫలించాయి. అయితే ప్రభుత్వంలో చేరేందుకు ఎస్‌జెబి సంసిద్ధంగా లేదు. అయితే ఆపార్టీకి చెందిన కొందరు ఎంపిలు మాత్రం దేశ శ్రేయస్సుకోసం సిద్ధాంతాలు వేరయినా ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతివ్వాల్సిందేనని పట్టుబడుతున్నారు. ఇక మరోపార్టీ నేషనల్‌ఫ్రీడమ్‌ఫ్రంట్ పూర్తిగా రణిల్‌కు మద్దతిస్తామని ప్రకటించారు. ప్రస్తుతం హైతీలో నెలకొంటున్న అరాచక తరహా సమస్యలనుంచి బైటపడాలంటే అఖిలపక్ష జాతీయ ప్రభుత్వం ఏర్పాటుకావాల్సిందేనని ఎన్‌ఎఫ్‌ఎఫ్ పార్టీ చెపుతోంది. వాస్తవానికి అధ్యక్ష ఎన్నికల్లో ఎన్‌ఎఫ్‌ఎఫ్ దుల్లా అలహప్పెరుమకు మద్దతిచ్చినా అధ్యక్షుడుగా రణిల్ ఎన్నిక కావడంతో దేశ ఆర్థిక సర్వతోముఖాభివృద్ధికోసం జాతీయ ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతివ్వక తప్పదన్న భావనతోనే ఉంది. ముందు దేశప్రజల్లో ప్రజాస్వామ్యంపై విశ్వాసాన్ని పెంపొందించాల్సి ఉంది. ఇందుకు ఇపుడున్న సామాజిక రాజకీయ పరిస్థితులను చక్కదిద్ది అన్ని పార్టీలను ఏకతాటిపైకితెచ్చి అన్ని పార్టీల ప్రతినిధులతోకూడిన ప్రభుత్వం ఏర్పాటుకావాల్సిన అవసరం ఎంతోఉంది. ఇప్పటికీ శ్రీలంక పోడుజనపెరుమన ఎస్‌ఎల్‌పిపి పార్టీకి సంఖ్యాపరంగా మెజార్టీ ఉన్నా కొత్త ప్రభుత్వం ఏర్పాటులో ఆపార్టీకి సైతం ప్రాతినిధ్యం ఉంటుంది. అయితే ఎంపిల నిష్పత్తి ఆధారంగా ప్రభుత్వం ఏర్పాటవుతుందా లేక కేబినెట్ కూర్పు, జాతీయ ప్రభుత్వంలో పార్టీల ప్రాతినిధ్యంపై ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది.ఆదిశగానే ఇపుడు రణిల్ విక్రమ్‌సింఘేముందుకువెళుతున్నారు. మొత్తం 30 మందితో కూడిన కేబినెట్ ఏర్పాటు కావాలంటే ముందు అన్ని పార్టీల సంసిద్ధత ముఖ్యం అవుతున్నందున ఆ దిశగా సఫలీకృతులు కావడానికి రణిల్ సవాళ్లతో ఎదురీదక తప్పదంలేదని స్పష్టం అవుతోంది. 50 బిలియన్ డాలర్ల విదేశీ రుణచెల్లింపులు పూర్తికావాలంటే మరో రెండు దశాబ్దాలైనా పడుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ చక్కబడా లన్నా కనీసం రెండు ప్రభుత్వాల కాలం పడుతుందన్నది నిర్వివాదాంశం. ఈలోపు అంతర్జాతీయ సంస్థలనుంచి బెయిలౌట్ ప్యాకేజి అందుకోవాలన్నా ముందు దేశంలో అన్నిపార్టీలతో కలిపిన సుస్థిర ప్రభుత్వం ఏర్పాటైందన్న భావన అగ్రరాజ్యాలకు ఏర్పడాలి.అలాగే అంతర్జాతీయ ఆర్థిక సంస్థలకుసైతం ఏర్పడాలి. ఇపుడు రణిల్ విక్రమ్ సింఘే అన్నిపార్టీల ప్రతినిధులతో ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగితే ఆసంకేతాలు ఖచ్చితంగా వెళతాయని చెప్పవచ్చు. ఈ లక్ష్యసాధనలో ఎంత సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉన్ననేతఅయినా రణిల్ విక్రమ్‌సింఘే సవాళ్లతో ఎదురీదుతున్నారు.సుస్థిర అఖిలపక్ష ప్రభుత్వం ఏర్పడితే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించుకునే సత్తా విక్రమ్‌సింఘే భవిష్యత్తులో చూపించగలరనే నమ్మకం ఆదేశ ప్రజల్లో ముందు ఏర్పడాలి. అన్నిపార్టీల నాయకుల నుంచి ఏకాభిప్రాయం సాధించాలి. ఆర్థికసుస్థిరత ఏకైక అజెండాగా ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతోఉంది. దేశ ప్రజలకు నిత్యావసరాలైన ఇంధనం ఇతర అన్ని వనరులను అందుబాటులోకి తీసుకురావాలి. అంతర్జాతీయ సంస్థల నుంచి బెయిలౌట్ ప్యాకేజిలు సాధించుకోగలిగిననాడే శ్రీలంక ఆర్థిక పరిస్థితులు చక్కబడగలవని నిస్సందేహంగా చెప్పగలం.

నిన్నటి తప్పుల గురించి కానీ, రేపు రాబోయే కష్టం గురించి కానీ దిగులుపడడమే అతి గొప్ప కాలహరణ.



**మహాత్మాగాంధీ**

నువ్వీకార్యం సాధించలేవు అని అందరూ అన్న పనిని నిర్వహించడమే మనిషి జీవితంలో గొప్ప ఆనందం.



**వాల్డ్ బగెహాట్**

# ఈ సమాజ పయనం ఎటువైపు!

**రావుశ్రీ**

అనాదిగా భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థ యావత్ ప్రపంచానికి ఆదర్శం. మనం అంతా ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా గర్వంగా చెప్పుకుని, మురిసిపోతూ, ఆ వారసత్వాన్ని కాపాడుటకు నిరంతరం కృషి చేస్తూ ఉంటాం. ప్రస్తుతం కూడా చాలామంది అదే బాటలోనే పయనిస్తున్నారు.అయితే కొందరు ముఖ్యంగా గత దశాబ్దకాలంగా సామాజిక మాధ్యమాలు, సీరియల్స్, షోలు వివిధ రకాల వినోద కార్యక్రమాలు, అశ్లీల చిత్రాలు, వెబ్‌సైట్స్ లు ముఖ్యంగా అరచేతిలో వైకుంఠం మాదిరి ఆరు అంగుళాల 'సెల్' దాదాపు భారతదేశంలో సగం జనాభాను అందులో యువతను తన గుప్పిట్లో పెట్టుకొని, జీవితాలను దుర్భరం చేస్తూ, వివాహ వ్యవస్థను సైతం నాశనంచేస్తూ అక్రమ సంబంధాల వైపు విన్యాసాలు చేసేవిధంగా పలు కుటుంబాలను, పిల్లల జీవితాలను సైతం చిందరవందర చేయడం పట్ల ప్రస్తుత భారత సమాజం నివ్వెరపోయేలా చేస్తుంది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సంఘటన, గుడివాడ స్వప్న వ్యవహారం తాజా ఉదాహరణలు. వివాహ బంధం పవిత్రతను, కుటుంబ వ్యవస్థ పునాదులను ప్రశ్నిస్తుంది. ముఖ్యంగా విశాఖపట్నంలో జరిగిన సంఘటనను ఛేదించడంలో ప్రభుత్వ యంత్రాంగం సుమారు కోటి రూపాయలు ఖర్చు చేసి,అనేక శాఖలు పోలీసు, కోస్ట్‌గార్డ్ వంటి వారు చేసిన ప్రయత్నాలు మరువలేనిది. చివరకు ఈమె చేసిన పనిని ఏకోణంలో చూసినా సహేతుకంగా లేదుఅని పలువురు పేర్కొంటున్నారు. ఏవ్యక్తి అయినా తనకు ఇష్టంలేని అంశాలను రాజ్యాంగం కల్పించిన వివిధ పద్ధతుల్లో పోలీసు, న్యాయవ్యవస్థ ద్వారా పరిష్కారం చేసుకోవచ్చు. వారి స్వార్థం కోసం ఇటువంటి వ్యవస్థలతో ఆటలు ఆడరాదు. ప్రజా సొమ్మును వృధా చేయరాదు.ప్రజలకు సేవలు అందించే యంత్రాంగాలతో ఆటలు ఆడరాదు. మరికొందరు మగవాళ్ల నిత్యపెళ్లికొడుకులు వలే ప్రవర్తిస్తున్నారు. ఒకపక్క అక్రమ సంబంధాలు,మరోపక్క అక్రమార్జనలతో దేశం ఎటుపోతుంది అనే భావన కలుగుతుంది. కేంద్ర దర్యాప్తు, నిఘాసంస్థలు చేస్తున్న తనిఖీల్లో వివిధ బడా పారిశ్రామికవేత్తలు, సంస్థలు, రాజకీయ నాయకులు ముఖ్యంగా వివిధ రాష్ట్రాల మంత్రులు ఢిల్లీ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర ప్రస్తుతం అవినీతి వేలకోట్ల రూపాయల రూపంలో బయటపడుతుంది. ప్రత్యక్షంగా ఆ కట్టలుచూస్తుంటే కళ్లు బైర్లుకమ్ముతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ప్రజలకు సేవ చేయడానికి వస్తున్నారా? ఈ పదవులతో కోట్ల రూపాయలు సంపాదించడానికి వస్తున్నారా? ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలే నడుం బిగించాలి. తమ పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించుకోవాలి. రాజకీయాలకు అతీతంగా అందరూ పాదర్శకంగా ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేయడమే అందరి కర్తవ్యం.ముఖ్యంగా ఇటువంటి అవినీతి,అక్రమ సంబంధాలు మత్తు బానిసలు, అక్రమ దందాలు పెరగకుండా చూసుకోవాలి.రాజకీయ పార్టీలు కూడా తమ సభ్యులు మరింత ప్రజాస్వామ్య బద్ధంగా ఉండేటట్లు చూసుకోవాలి. ముఖ్యంగా పిల్లలు ప్రవర్తన, స్నేహితుల పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి.పిల్లలను కేవలం చదువుపేరుతో, మార్కులు గ్రేడుల కోసం, బాగా డబ్బుసంపాదించడం, ప్యాకేజీలకోసం తల్లిదండ్రులు తపన పడుతున్నారు తప్పా వారుమంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను విస్మరిస్తున్నట్లు కనపడుతుంది. ప్రతీ ఒక్కరూ పరిశీలన చేసుకోవాలి. నైతిక, సామాజిక, మానవిత విలువలు పెంపొందించాలి. అలాగే ప్రభుత్వ సంస్థలు, తనిఖీ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలి. ●

# ప్రజావాక్కు

### ఎవరిని నిందించాలి!

రాష్ట్ర విభజనతో ఎంతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయడానికి కేంద్ర మంత్రిగా వెంకయ్యనాయుడు గారు ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం వారు రాష్ట్రంలో అమలు జరుగుతున్న అనేక కేంద్ర ప్రాజెక్టుల వేగవంతానికి ఆయా శాఖల మంత్రులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. అయితే కేంద్ర నిధులతో అమలు అయ్యే ప్రాజెక్టులకు రాష్ట్రం తన వాటా సొమ్ము చెల్లించకపోవడంతో పలు ప్రాజెక్టులు పురుడు పోసుకోవడం లేదు. భూసేకరణ,డిపిఆర్ నివేదికలు అందచేయకపోవడం కూడా కారణాలుగా చెబుతున్నారు. మరోవైపు రాష్ట్రరాజధాని అమరావతిలో నెలకొల్పవలసిన అనేక కేంద్ర సంస్థ కార్యాలయాలకు భూకేటాయింపులు జరిగినా మూడు సంవత్సరాలుగా ఎటువంటి నిర్మాణాలు జరగడం లేదు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారు వీటిపై కూడా దృష్టిసారించి పనులు మొదలయ్యేలా చొరవ తీసుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బిజెపి ఆత్మవిమర్శ చేసుకోవాలి!

బిజెపి ఆలోచన అభివృద్ధి మాత్రమే అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వీర్రాజుగారు అంటున్నా, వారు ఆచరణలో అందుకు భిన్నంగా వ్యవహరించారు.బిజెపిపై అమరావతి రైతుల ఆగ్రహానికి ఇదే కారణం. మూడు రాజధానుల ప్రతిపాదన అసంబద్ధ, ఆచరణ సాధ్యంకానిది. ఆపైన ప్రజల మీద మోయలేని భారం పడుతుంది. ఈ విషయం తెలిసి రాష్ట్రాన్ని విడగొట్టిన కేంద్ర పెద్దలు తమకు బాధ్యత లేనట్లు వ్యవహరించారు. అలాగే ప్రత్యేక హోదాతో సహా అనేక విభజన హామీల అమలు విషయంలో బిజెపి సవతి తల్లిపాత్ర పోషించిందనే చెప్పాలి. కల్లబొల్లి మాటలతో ప్రజలను ఎల్లకాలం మభ్యపెట్టలేమని అన్ని రాజకీయ పార్టీల నేతలు గ్రహించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రోడ్లను బాగు చేయాలి

ఇటీవల కురిసిన భారీవర్షాలకు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గుంతల మయంగా మారిన ఈ రోడ్లలోప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నారు. అదేవిధంగా నిత్యం విధులకు హాజరయ్యే ఉద్యోగులు, వ్యాపారస్తుల పరిస్థితి దారుణంగా ఉంది. గుంతల మయంగా మారినరోడ్లలో ప్రయాణించడంవల్ల వాహనాలుతీవ్రంగా దెబ్బతినడంతోపాటు, వాహనదారులు ప్రమాదాలకు గురికా వాల్సి వస్తుంది.రోడ్లనుబాగుచేసి వాహనదారులకు మేలు చేయాలి.

-తోట యోగేంధర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### ఆయూష్ విధానంలో మార్పు అవసరం

ప్రపంచంలోకెల్లా అతిప్రాచీనమైన, అతిప్రభావంతమైన వైద్యంగా మన ఆయుర్వేదం ఖ్యాతికెక్కింది. కేన్సర్ వంటి ప్రాణాంతకవ్యాధులకు కూడా ఆయుర్వేదంలోచికిత్స ఉన్నట్లు అమెరికా, కెనడా వంటిదేశాలు తమ పరిశోధనల ద్వారా అంగీకరించాయి. భారత ప్రభుత్వం అయిదేళ్ల కిందట ఆయుర్వేదం, యునాని, సిద్ధ, హోమియో, నేచురోపతి, యోగా విధానాలను ఆయుష్ పేరిటఒక గొడుకు కిందకు తీసుకువచ్చింది. అయితే ఈవిధానం అనుకున్న లక్ష్యాలను అందుకోవడంలో విఫలమైంది. మండల స్థాయిలో ప్రతీ ప్రభుత్వ ఆస్పత్రిలో ఆయుష్ క్లీనిక్ ఉండాలన్న లక్ష్యం 10శాతం కూడా నెరవేరలేదు. హెర్బల్ ఔషధాలకు ప్రత్యేకరాయితీలు,పన్నులలో మినహాయింపు, ఇన్సూరెన్స్ పథకాలలో ఆయుష్‌ను చేర్చడం వంటి ప్రభుత్వ హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. ప్రజలు ఎదుర్కొనే ప్రాణాంతక వ్యాధులపై ఆధునిక విధానంలో పరిశోధనలు చేపట్టి ఆయుష్ విధానంలో చికిత్స విధానాలను రూపొందించాలి.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

### మంచినీళ్ల పేరిట అక్రమ దందా

రాష్ట్రంలో మినరల్ వాటర్ పేరిట కోట్లరూపాయల అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. పల్లెలు,పట్టణాలు, నగరాలలో గుర్తింపు లేని వాటర్ ప్లాంట్‌లు పుట్టగొడుగుల్ల పుట్టుకు వచ్చి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్ల వ్యాపారం నడుస్తుంది. అధికారులు కూడా మామూళ్లకి ఆశపడి ఈ వాటర్ ప్లాంట్‌లవైపు చూడడంలేదు. ఒక్కోవాటర్ క్యాన్‌కి రూ.20 నుండి 30 వరకు వసూలు చేయడం జరుగుతుంది. మినరల్ నీళ్లు తాగడం వల్ల కీళ్లనొప్పులు, అనారోగ్యం బారినపడుతున్నారు. వాటర్ క్యాన్‌లను శుభ్రం చేయకపోవడంవల్ల అడుగుభాగంలో నాచు లాంటి పచ్చని పదార్థం పేరుకుపోయి ఆ నీళ్లు ప్రజలు తాగడానికి వాడడం వలన విరోచనాలు కావడం జరుగుతుంది. అధికారులు తక్షణమే సీజ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.


-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

### కాశ్మీర్ భారత్‌లోనిదే!

జమ్మూకాశ్మీర్ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగమే. మన పొరుగు దేశం పాకిస్థాన్ మనదేశంలో వేర్పాటు వాద ధోరణులు రెచ్చగొడుతుంది. స్వాతంత్ర్యం రాకముందు భారత ఉపఖండాన్ని పాకిస్థాన్, భారత్‌గావీడదీసి ఇప్పుడు తిరిగి మనదేశాన్ని ముక్కలు చేయాలనుకోవడం పాకిస్థాన్‌కు మంచిది కాదు. కాశ్మీర్ దేశం భారతీయులదే.


-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట

# జనం..జనం..మహావిలయం



**సుంకవల్లి సత్తిరాజు**

మన పూర్వకాలంలో ఎంత మంది పిల్లలుంటే కుటుంబానికి అంత సంపదగా భావించేవారు. కాని వర్తమానంలో అలాంటి పరిస్థితులు లేవు. కుటుంబంలో ఒక్కరిని పెంచి, పెద్దచేసి, విద్యాబుద్ధులు నేర్పించే సరికి కుటుంబ పెద్దలకు ఆయువు హారతి కర్పూరంలా హరించుకుపోతున్నది. ఈ నేపథ్యంలో ఎక్కువ మంది పిల్లలను కనడం తలకు మించిన భారంగా మారింది.బాధ్యత గల తల్లిదండ్రులంతా ఈ విషయాన్ని అవగతం చేసుకుని సంతానాన్ని పరిమితం చేసుకున్నారు. ఇక బాధ్యత తెలియని వారే నారు పోసిన వాడే నీరు పోస్తాడనే నమ్మకంతో సంతానాన్ని పెంచుకుంటూపోతున్నారు. కొంతమంది పిల్లలనుకని,గాలికి వదిలేసి తమదారి తాము చూసుకుంటున్నారు. పెద్దల ఆలనా పాలనా లేక, వీధి బాలలుగా, బాలకార్మికుల్లా పెరిగి అసాంఘిక శక్తుల చేతుల్లోపడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న అభాగ్యజీవుల యధార్థ గాథలను ఒక్కసారి పరిశీలించాలి. సమాజాన్ని మేల్కొలపాలి. బాధ్యతను గుర్తు చేయాలి. జనాభా పెరిగితే కలిగే నష్టాలను వివరించాలి. కుటుంబంలోని జనసంఖ్యను ఆదాయ వనరుగా భావించే నాటికాలం పోయింది. మంది పెరిగితే మజ్జిగ పలచనౌతుందన్న పాతకాలపు సామెత నిజమైనది. 2050 నాటికి ప్రపంచ జనాభా 9.8 బిలియన్లకు చేరుకుంటుందన్న అంచనా ఉంది. ప్రస్తుత ప్రపంచ జనాభా సుమారు 7.96 బిలియన్లకు చేరింది. అదే భూమి, అవే వనరులు పెరిగిన జనాభాకు సరిపెట్టడం సాధ్యమా? యుద్ధాలవలన వివిధ రకాల మహమ్మారుల వలన గతంలో చాలా దేశాల్లో విపరీతమైన జననష్టం జరిగింది. జనసంఖ్య తగ్గడంతో కొన్ని దేశాలు ఆర్థికంగా ప్రగతి సాధించాయి. కొన్ని దేశాలు జనాభా పెరగడంతో ఆర్థికంగా వెనుకబడ్డాయి. 1987వ ఐక్యరాజ్యసమితి జనాభా పెరుగుదల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ జనాభా పెరుగుదలను అరికట్టాలని పిలుపునిచ్చింది. సందర్భానుసారంగా జరిగే జనాభా ఉత్సవాలు కేవలం ప్రవాసనాలుగా మిగిలిపోతున్నాయి. ఇకనైనా ప్రపంచం మేలుకోవాలి. రాబోయే జనాభా పెరుగుదల ప్రళయాన్ని ఆపాలి. నేటిప్రపంచం అన్నిరంగాల్లో ముందంజలో పయనిస్తున్నది. శాస్త్ర, సాంకేతికరంగాల్లో విప్లవాత్మక మార్పులొచ్చాయి. ఈ మార్పుల పర్యవసానంగా అనేక దేశాలు అభివృద్ధిచెందాయి. అనేక మందికి ఉపాధి లభిస్తున్నది. అయితే అభివృద్ధి అనేది కొద్ది దేశాలకే పరిమితమైనది. వర్ధమాన దేశాలు దశాబ్దాలు గడిచినా ఇంకా అభివృద్ధి చెందిన దేశాలుగా పరివర్తన చెందకపోవడానికి కారణం జనాభా సమస్య. జనాభా సమస్య కారణంగా వివిధ దేశాలలోని మానవ వనరులు పరాయి దేశాల అభివృద్ధికి సోపానాలుగా వినియోగించబడుతున్నాయి. భారత్ వంటి దేశాల్లో ప్రతిభకు కొదవ లేదు. మేధాసంపత్తికి పుట్టినిల్లు మనదేశం. అయితే ఇలాంటి మేధాసంపత్తి పరాయి దేశాల పాలిట వరంలా పరిణమించింది. అరకొర జీతాలతో నెట్టుకురాలేక విదేశాలకు యువత పయనమై ఆయా దేశాల అభివృద్ధికి సహకరించడం ఆశనిపాతం. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాలు అధిక జనాభాతో సతమతమవుతు



న్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెరిగిన జనాభాకు సరిపడా ఆహారం అందించడం, ఇతర సౌకర్యాలను కల్పించడం కష్టతరంగా మారింది. వివిధ దేశాలు అభివృద్ధికి వల విసిరివేయబడినట్టుగా అగుపించడానికి కారణం ఆయా దేశాల్లో పెరిగిన జనాభా సమస్య అని చెప్పవచ్చు.జనసాంద్రతవలన అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.జనసంఖ్య సమస్యలకు మూలం కావడం, అభివృద్ధి అడుగంటడం చూస్తున్నాం. జనాభా పెరుగుదల అభివృద్ధిపై వ్యతిరేక ప్రభావం చూపిస్తున్నమాట యథార్థం. ఏదైనా ఒక నిర్దిష్ట ప్రాంతంలో నివసించే ఒకేజాతికి చెందిన జీవుల సమూహమే 'జనాభా' అని నిర్వచించవచ్చు. ఒక చదరపు కిలోమీటరు ప్రాంతంలో నివసించే జనాభా సంఖ్యను జనసాంద్రత అంటారు. ఈ జనసాంద్రతను బట్టే ఆయా దేశాల అభివృద్ధిని అంచనా వేయవచ్చు. ప్రపంచంలో అధిక జనాభాగల దేశాల్లో చైనా,భారత్‌లు మొదటి,రెండవ స్థానాలను ఆక్రమించాయి. అయితే అధిక జనాభా కలిగినప్పటికీ చైనా ఒక అగ్రరాజ్యంగా, అభివృద్ధి చెందిన దేశంగాఏర్పడడానికి కారణం ఆ దేశంలో జనసాంద్రత మనకంటే తక్కువగా ఉండడమే. సరికొత్త గణాంకాల ప్రకారం 140 కోట్లకు చేరుకున్నట్లు తాజా గణాంకాలు సూచిస్తున్నాయి. ఇండియా జనసాంద్రత 427.9 కాగా 145 కోట్లతో అత్యధిక జనాభాగల దేశంగా అవతరించిన చైనా జనసాంద్రత 154 మాత్రమే. ఈ తారతమ్యమే ఇరుదేశాల జిడిపిలోని వ్యత్యాసానికి మూలకారణం. అమెరికా జనాభా 33కోట్లు దాటింది కాగా జనసాంద్రత కేవలం 34.పాక్ జనాభా 22 కోట్లు,జనసాంద్రత 287. ఈ కారణంగానే ఆర్థిక అసమానతలు ఏర్పడుతున్నాయి.భూభాగం తక్కువ,జనాభా ఎక్కువగా ఉంటే పెరుగుతున్న జనాభాకు చోటెక్కడ? నిలువ నీడెక్కడ? చైనా, ఇండియాల తర్వాత అమెరికా, ఇండోనేషియాలు,పాక్, బ్రెజిల్ దేశాలు అధిక జనాభాను కలిగి ఉన్నాయి. ఉత్తర అమెరికాలో కెనడా, యు.ఎస్, మెక్సికోలు అధిక జనాభాను కలిగి మొత్తంఖండంలో 90శాతం జనాభాను ఈ దేశాలే ఆక్రమించాయి. దక్షిణ అమెరికాలో బ్రెజిల్,కొలంబియా,అర్జెంటీనాలు అధిక జనాభాగల దేశాలు. ఆసియా ఖండం ప్రపంచ జనాభాలోసుమారు 59 శాతం, ఆఫ్రికా 17శాతం, యూరోప్ 9.5 శాతం, ఉత్తర, దక్షిణ అమెరికాలు ప్రపంచ జనాభాలో 10 శాతంపైగా ఆక్రమించాయి. ప్రపంచ జనాభాలో సగభాగం పైగా ఆసియా ఖండం ఆక్రమించింది. 2025 నాటికి ఆసియాలో మరింతగా జనాభా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. అతి త్వరలోనే భారత్ జనాభా చైనాను మించి పెరిగే అవకాశాలున్నాయి.ఏదేశమైనా అభివృద్ధి చెందాలంటే దేశ జనాభాకు సరిపడా వనరులుండాలి. విద్య, వైద్య ఆరోగ్య సదుపాయాలు, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉండాలి. తక్కువ భూభాగం కలిగి ఎక్కువ జనాభాతో బాధపడే దేశాలు అభివృద్ధిని సాధించలేవు. అధిక జనాభాతో బాధపడే దేశాల్లోని ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించడం కష్టం. ఈకారణంగానే చాలా దేశాలు వెనుకబడే ఉంటున్నాయి. విద్య,వైద్య,వసతి సౌకర్యాలు అరకొరగా ఉంటున్నాయి. సరైన విద్యాసదుపాయాలు లేక నైపుణ్యం కొరవడి ఉపాధి అవకాశాలకు దూరంటా ఉంటున్నాయి. ఉన్నత చదువుల కోసం విదేశాలకు పోవడం, ఉన్నత చదువులు చదివి స్వదేశంలో సరైన ఉపాధిలేక విదేశాలకుపోవడంవలన బ్రెయిన్‌డ్రెయిన్ సమస్య ఏర్పడింది. కుటుంబ నియంత్రణ పాటించడం, జనాభాను తగ్గించి పేదరికాన్ని పారద్రోలడం,లింగవివక్షతను రూపుమాపి, సమానత్వాన్ని, మానవత్వాన్ని మెరుగుపరచి మానవ హక్కులను కాపాడాలి.800కోట్లకు చేరువలోనున్న ప్రపంచజనాభాకు అన్నివసతులు కల్పించడం కష్టం. ఇప్పటికే జనాభా పెరుగుదలతో జనావాసాల కోసం అడవులను,పచ్చని భూములను ధ్వంసంచేసి,పర్యావరణాన్ని పాడుచేయడం జరుగుతుంది. దాని ఫలితాలను ప్రజలు చవిచూస్తున్నారు. పెరిగిన జనాభాకు ఆహార ఉత్పత్తులను పెంచడం కోసం రసాయానాలను విరివిగా వినియోగిస్తున్నాం. జనాభా పెరుగుదల అభివృద్ధికి విఘాతం. జనాభా విస్ఫోటనం ఒక విషమ సమస్య. ఈ విషమ సమస్యకు పరిష్కారం కనుగొనాలి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నేటి నుండి షూటింగ్‌లు బంద్

## ప్రొడ్యూసర్స్ గిల్డ్ నిర్ణయానికి ఫిల్మ్ ఛాంబర్ మద్దతు

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** సినీ చిత్ర నిర్మాణ వ్యయం, ఓటీటీ తదితర సమస్యలపై అగస్టు 1వ తేదీ నుండి షూటింగ్‌లు బంద్ జరగనున్నాయి. దీనిపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందువల్ల కొత్తగా మొదలయ్యే సినిమాలే కాకుండా, ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న సినిమాలు కూడా నిలిపోనున్నాయి. ప్రొడ్యూసర్స్ గిల్డ్ షూటింగ్‌ల బంద్ నిర్ణయాన్ని ఇప్పటికే ప్రకటించింది. షూటింగ్‌ల బంద్ నిర్ణయాన్ని ఇప్పటి వరకూ వ్యతిరేకించిన ఫిల్మ్ ఛాంబర్ తాజాగా ఈ బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో ఆదివారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రొడ్యూసర్స్ గిల్డ్ తలపెట్టిన షూటింగ్‌ల బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో చిత్ర నిర్మాణ వ్యయం పెరిగిపోవడం, టెక్నీషియన్ల వేతనాల పెంపు, ఓటీటీలో సినిమాల విడుదల సమయం, టికెట్ ధరల తగ్గింపు తదితర అంశాలపై చర్చ జరిగింది. ప్రస్తుతం చిత్రపరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అగస్టు 1వ తేదీ నుండి షూటింగ్‌లను నిలిపివేయాలని ఇటీవలే నిర్మాతల మండలి నిర్ణయించింది. ఇందులో సినిమా షూటింగ్‌ల నిలుపుదల, టికెట్ ధరలపై కూలంకషంగా చర్చించారు. షూటింగ్‌ల బంద్‌పై ఈ సమావేశంలో అందరూ మద్దతు ఇవ్వాలని తీర్మానించారు. ముఖ్యంగా ఓటీటీల్లో సినిమా విడుదలపై వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలిసింది. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. ఓటీటీల వల్ల థియేటర్లకు నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తమైంది.

**అందరం ఒకే తాటిపై ఉన్నాం: ఫిల్మ్ ఛాంబర్ నూతన అధ్యక్షుడు బసిరెడ్డి:** నిర్మాణ వ్యయం, ఓటీటీ తదితర సమస్యల విషయమై ప్రొడ్యూసర్స్ గిల్డ్ తీసుకున్న సినీ చిత్రీకరణల బంద్ నిర్ణయానికి ఫిల్మ్ ఛాంబర్ మద్దతు ఇస్తున్నట్లు ఛాంబర్ నూతన అధ్యక్షులు బసిరెడ్డి తెలిపారు. దీనిపై పెద్ద నిర్మాతలు, చిన్న నిర్మాతలు అనే బేధం లేకుండా అందరం ఒకే తాటిపై ఉన్నామని చెప్పారు. జనరల్‌బాడీ సమావేశం అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ అగస్టు 1వ తేదీ నుండి సినిమా షూటింగ్‌లను బంద్ చేయాలని పిలుపునిచ్చారు. ఈ బంద్ తాత్కాలికమేనని, చిత్ర పరిశ్రమలోని అందరూ ఏకాభిప్రాయానికి వచ్చిన తర్వాత షూటింగ్‌లను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అందరితో చర్చలు జరిగిన అనంతరం తిరిగి చిత్రీకరణ ఎప్పుడు ప్రారంభించాలనేదానిపై నిర్ణయానికి వస్తామని ఈ విషయాన్ని త్వరలో చెబుతామని వెల్లడించారు. అందరికీ న్యాయం చేయాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. సినీ ప్రేక్షకులు మళ్లీ థియోటర్లకు వస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఫిల్మ్ కౌన్సిల్ ఎంత ముఖ్యమో, ప్రొడ్యూసర్స్ గిల్డ్, తెలంగాణ ఫిల్మం చాంబర్ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సోమవారం నుండి ఫిల్మ్ ఫెడరేషన్ సమస్యలపై చర్చలు జరుపుతామని పేర్కొన్నారు. 24 క్రాఫ్ట్‌లో అందరికీ ఇబ్బందులు ఉన్నాయన్నారు. సమస్యలకు పరిష్కారం దొరికేంత వరకూ ఇదే నిర్ణయంపై ఉంటామని తెలియచేశారు.

**సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ బంద్: ప్రొడ్యూసర్ దిల్‌రాజు:** చిత్ర పరిశ్రమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ షూటింగ్‌లు జరిపేది లేదని నిర్మాత దిల్‌రాజు తేల్చి చెప్పారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న వాటికి కూడా బ్రేక్ ఇస్తామన్నారు. అందరం కూర్చొని మాట్లాడుకుంటామని తెలిపారు. నిర్మాణ వ్యయం తగ్గింపు, ఓటీటీ, రెమ్యునరేషన్, టికెట్ ధరల తగ్గింపు తదితర సమస్యలకు పరిష్కారం దొరికేంత వరకూ షూటింగ్‌లను నిర్వహించబోమని తేల్చి చెప్పారు.

### తెలుగు ఫిల్మ్ ఛాంబర్ నూతన అధ్యక్షుడిగా బసిరెడ్డి

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** తెలుగు ఫిల్మ్ ఛాంబర్ నూతన అధ్యక్షునిగా బసిరెడ్డి ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో ఆదివారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఇందులో నూతన అధ్యక్షునిగా బసిరెడ్డిని ఎన్నుకున్నారు. ఆయన ప్రస్తుత అధ్యక్షుడు కొల్లి రామకృష్ణపై 22 ఓట్లతో గెలుపొందారు. ఫిల్మ్ ఛాంబర్‌లో మొత్తం 48మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌కు ఓటు హక్కు ఉండగా, 42 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## జో బైడెన్‌కు మళ్లీ కరోనా



**వాషింగ్టన్, జులై31:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మళ్లీ కరోనా బారినపడ్డారు. ఈ నెల 22న బైడెన్ తొలిసారి పాజిటివ్‌గా తేలారు. అయితే చికిత్స తర్వాత కొవిడ్ నుంచి బైడెన్ పూర్తిగా కోలుకున్నట్లు అధ్యక్ష భవనం వైట్‌హౌస్ మూడురోజుల కిందనే ప్రకటించింది. కానీ తాజాగా నిర్వహించిన పరీక్షల్లో ఆయనకు మళ్లీ పాజిటివ్ రిపోర్టు వచ్చింది. దీంతో అమెరికా అధ్యక్షుడు మరోసారి ఐసోలేషన్‌కు వెళ్లారు. బైడెన్‌కు స్వల్ప లక్షణాలే ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధ్యక్షుడి వైద్యుడు కెవిన్ ఓకానర్ తెలిపారు. బైడెన్‌కు నిర్వహించిన యాంటిజెన్ పరీక్షల్లో పాజిటివ్ రిపోర్టు వచ్చిందన్నారు. వరుసగా నాలుగు రోజులు నెగెటివ్‌గా తేలిన తర్వాత మళ్లీ పాజిటివ్ రిపోర్టు వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మళ్లీ ఐసోలేషన్ నిబంధనలు పాటిస్తున్నారని వెల్లడించారు. బైడెన్‌కు అత్యవసర చికిత్స అందించాల్సిన లక్షణాలేమీ కనిపించలేదన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని చెబుతూ ఓ ప్రకటన విడుదల చేశారు.

## మోడీ దయతోనే మీరు తిరుగుతున్నారు

### బీహార్ మంత్రి రామ్ సూరత్ రాయ్ వ్యాఖ్య



**పాట్నా ,జులై31:** బీహార్ మంత్రి రామ్ సూరత్ రాయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారతీయులు ఇవాళ ప్రాణాలతో ఉన్నారంటే అది ప్రధాని నరేంద్రమోడీ చలవేనని ప్రశంసల జల్లు కురిపించారు. భారత్‌లో మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టారని కొనియాడారు. ముజఫర్‌పూర్‌లో ఓ బహిరంగసభలో మాట్లాడుతూ మీరందరు బతికున్నారంటే అందుకు కారణం ప్రధాని మోడీయే. ఆ ఘనత ఆయనకే దక్కుతుంది. కరోనా సంక్షోభ సమయంలో వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేయడమే కాకుండా, దేశ ప్రజలందరికీ ఉచితంగా పంచిపెట్టారు అని వివరించారు. ఇప్పటికీ అనేక దేశాలు కరోనా సంక్షోభంతో కొట్టుమిట్టాడుతుంటే భారత్‌లో మాత్రం ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి చర్యలు వేగంగా జరుగుతున్నాయని రామ్ సూరత్ రాయ్ పేర్కొన్నారు. ఓసారి పాకిస్థానీలను అడగండి వాళ్ల పరిస్థితి ఏమిటో మనం టీవిల్లో చూస్తుంటాం. భారత్‌లో మాత్రం అలాంటి పరిస్థితులు లేవు. మనం ఎంతో ప్రశాంతంగా ఉన్నాం అని తెలిపారు.

## మన్‌కీబాత్‌లో ప్రధాని నోట పెద్దాపురం మరిడమ్మ, సమ్మక్కసారలక్కల ప్రస్తావన



**న్యూఢిల్లీ,జులై 31:** ప్రధాని నరేంద్రమోడీ తన నెలవారీ మన్‌కీబాత్ రేడియో కార్యక్రమంలో తన మనోభావాలను మరోమారు దేశప్రజలతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరిజిల్లా లోని పెద్దాపురంలో ఉన్న మరిడమ్మఆలయం గురించి ప్రస్తావించారు. మన దేశంలోని అనేక రాష్ట్రాల్లో గిరిజన సమాజానికి చెందిన అనేక రకాలైన సంప్రదాయక జాతరలు జరుగుతాయని ఇందులో కొన్ని జాతరలు గిరిజన సంస్కృతితో ముడిపడి ఉన్నాయని తెలిపారు. మరికొన్ని జాతరలు గిరజనుల చరిత్ర వారసత్వంతో ముడిపడి ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మరిడమ్మ జాతర కూడా ఆదివాసీ సమాజానాకి చెందిన ఆచారాలతో ముడిపడిన పెద్ద జాతర అని మోడీ వెల్లడించారు. ఈ జాతర జ్యేష్ఠఅమావాస్యనుంచి ఆషాఢ అమావాస్య వరకూ జరుగుతుందని వివరించారు. ఇక్కడి గిరిజన సమాజం ఈ జాతరను శక్తి ఉపాసనతో ముడిపెడతారని అన్నారు. మేడారం సమ్మక్క సారక్క జాతర కూడా ఇలాంటిదేనన్నారు. జాతరలకు ఎంతో సాంస్కృతిక మహత్యం ఉందని జాతరలు ప్రజల మనసులను కలుపుతాయని వ్యాఖ్యానించారు.

## ఢిల్లీ కొత్త పోలీస్ కమిషనర్‌గా సంజయ్ అరోరా

**న్యూఢిల్లీ,జులై 31:** ఢిల్లీ కొత్తపోలీస్ కమిషనర్‌గా సంజయ్ అరోరా నియమితులయ్యారు. ఇప్పటి వరకూ ఉన్న రాకేష్ ఆస్థానా స్థానంలో ఆయన ఢిల్లీ కమిషనర్‌గా బాధ్యతలుచేపడతారు. ప్రస్తుతం ఇండో టిబెట్ సరిహద్దుభద్రతా దళం చీఫ్‌గా ఆయన బాధ్యతలునిర్వహిస్తున్నారు. సోమవారం నుంచి ఆయన కొత్తగా కమిషనర్ బాధ్యతలు చేపడతారు. 2025 జులై 31వరకూ ఆయన పదవిలో కొనసాగుతారు. లేదా హోంశాఖనుంచి తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ ఆయన కమిషనర్‌గా కొనసాగుతారు. సశస్త్రసీమాబల్ డైరెక్టర్ జనరల్ ఎస్‌ఎల్ తావోసేన్ ఐటిబిపి చీఫ్‌గా అదనపు బాధ్యతలునిర్వహిస్తారు. ఆగ్మట్ కేడర్‌కు బయటినుంచి వచ్చినమూడో అధికారిగా సంజయ్ అరోరా బాధ్యతలునిర్వహిస్తున్నారు. 1984 బ్యాచ్ ఐపిఎస్ అధికారి రాకేష్ ఆస్థానాను 2021 జులైలో నియమించారు. అజయ్‌రాజ్‌శర్మ 1966



బ్యాచ్ ఉత్తరప్రదేశ్ కేడర్ ఐపిఎస్ అధికారి 1999లో కమిషనర్‌గా పనిచేసారు. ఇపుడు సంజయ్ అరోరా కూడా 1988 బ్యాచ్ ఐపిఎస్ తమిళనాడు బ్యాచ్ అధికారి ఢిల్లీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అరుణాచల్‌ప్రదేశ్, గోవా, మిజోరమ్, యూనియన్‌టెరిటరీ(ఆగ్మట్)కు అరోరాను డిప్యూటేషన్‌పై నియమించారు. జైపూర్‌లోని మాలవీయ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీనుంచి ఇంజనీరింగ్ పట్టభద్రుడయిన అరోరా ఐపిఎస్‌లో చేరిన తర్వాత తమిళనాడులో వివిధ ప్రాంతాల్లో పనిచేసారు. బందిపోటు వీరప్పన్ ఆతని గ్యాంగ్‌ను తుదముట్టించడంలో కీలకంగా వ్యవహరించారు. ముఖ్యమంత్రి గ్యాలంట్రీ మెడల్‌ను కూడా సాధించారు.

2000 నుంచి 2002 వరకూ ముస్సోరిలోని ఐటిబిపి ఫోర్స్ అకాడమీ శిక్షకులుగాపనిచేసారు. కోయంబత్తూరు కమిషనర్ గాను, చైన్నై అదనపు కమిషనర్‌గా కూడా పని చేసారు. గత ఏడాది ఆగస్టునుంచి ఐటిబిపి చీఫ్‌గా పనిచేస్తున్నారు. యుఎన్ పీస్‌కీపింగ్ మెడల్‌తో పాటు రాష్ట్రపతి పోలీస్‌మెడల్‌ను కూడా సాధించారు. వాస్తవానికి ఆస్తానా గత ఏడాదే రిటైర్ కావాల్సి ఉన్నా ఏడాది పాటు ఆయన పదవీకాలాన్ని పొడిగించారు.

## విజయవాడతో సహా మూడు సహకార బ్యాంకుల్లో విత్ డ్రాలపై నిషేధం

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కొరడా ఝుళిపిస్తోంది. నిబంధనలు పాటించని బ్యాంకులపై భారీ జరిమానాతోపాటు, పలు ఆంక్షలు విధిస్తోంది. ఇప్పటికే పలు బ్యాంకులపై చర్యలు తీసుకున్న రిజర్వ్ బ్యాంక్ తాజాగా మరో మూడు సహకార బ్యాంకులపై కఠినమైన చర్యలు చేపట్టింది. ఈ బ్యాంకుల ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నందున బ్యాంకు నుండి నగదు విత్ డ్రా చేసుకోవడంపై నిషేధం విధించింది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన దుర్గ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుతో పాటుగా, సోలాపూర్ ది కర్మలా అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్, బాస్మత్‌నగర్ జైప్రకాశ్ నారాయణ్ నగరి కో ఆపరేటివ్ బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ చర్యలు తీసుకుంది. ఈ మూడు బ్యాంకుల నుండి విత్ డ్రా చేసుకునేందుకు పరిమితిని నిర్ణయించింది. వివిధ బ్యాంకుల్లో నగదు ఉపసంహరణలు వేర్వేరుగా నిర్ణయించినట్లు రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. నిబంధనలు ఉల్లంఘించినందునే ఈ ఆంక్షలు విధించినట్లు పేర్కొంది. దుర్గ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నుండి 1.5 లక్షల రూపాయలు, కర్మలా అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్‌లో 10వేల రూపాయలు వరకూ మాత్రమే నగదు ఉపసంహరణ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది.

## భూటాన్ రాజుతో చీఫ్‌ఆఫ్ ఆర్మీ మనోజ్‌పాండే సరిహద్దు చర్చలు

**న్యూఢిల్లీ,జులై 31:** భారత్ భూటాన్‌లమధ్య రక్షణ రంగ పరంగాను, దౌత్యపరంగాను మరింతగా సంబంధాలను పటిష్టం చేసుకునేందుకు రెండుదేశాలు పరస్పరం ముందుకువచ్చాయి. భారత చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాఫ్ జనరల్ మనోజ్‌పాండే భూటాన్ పర్యటనలో ఆదేశ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యే వాంగ్‌చుక్ ఇతర మిలిటరీ, సివిల్ అధికారులతో భేటీ అయ్యారు. చైనా నిరంతరాయంగా తన మిలిటరీ స్థావరాలు, మౌలికవనరులను భారత సరిహద్దుల వెంబడి పెంచుకుంటూ పోతుండటంపై ఇటీవల భూటాన్ సరిహద్దులోకూడా చైనా స్థావరాల ఏర్పాటుకు ముందుకు రావడం వంటి అంశాలక్రమంలో చీఫ్‌ఆఫ్ ఆర్మీస్టాఫ్ పర్యటన కీకలంగా మారింది. డోక్లామ్ పీఠభూమి వెంబడి చైనా రోడ్లు, మిలిటరీ స్థావరాలు, ఇతర కీలక మౌలికవనరులను ఏర్పాటుచేయడాన్ని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి భూటాన్ ప్రాంతీయ భద్రత, రక్షణ రంగ సవాళ్లను కూడా అధిగమించేందుకువీలుగా భారత్ చర్చలుజరుపుతోంది. చైనా కార్యకలాపాలు డోక్లాంపరిసరాల్లో మరింతగా పెరగకుండా తమతమ అభ్యంతరాలను తెలియజేసేవిధంగా భూటాన్‌ను సైతం భారత్ ఒప్పించగలిగింది. భూటాన్‌రాజధాని థింపులో భూటాన్‌రాజు వాంగ్‌ఛుక్ ఇతర మిలిటరీ సీనియర్ అధికారులతో కేవలం చైనా దూకుడుపైనే చర్చలు జరిపినట్లు తేలింది. భారత్ ఆహారభద్రతకు ప్రాధాన్యతనిస్తూ రెండు ఉత్పత్తుల ఎగుమతులపై ఆంక్షలు కూడా ప్రకటించింది. థింపు చేరిన ఆర్మీ చీఫ్‌కు పూర్తి అధికారిక మర్యాదలతో స్వాగతం పలికారు. జనరల్ పాండే భూటాన్ లెఫ్టినెంట్ జనరల్ బాటూత్షెరింగ్‌తో విస్తృత స్థాయిలో చర్చలు జరిపినట్లు సమాచారం. ప్రత్యేకించి డోక్లామ్ ట్రైజంక్షన్‌పైనే చర్చలు ఎక్కువ ఉన్నాయి. 2017 సంవత్సరంలో భారత్ చైనా సైనికదళాలు 73 రోజులపాటు ఆ ప్రాంతంలోతీవ్రస్థాయి ఉద్రిక్తతలకు కేంద్ర బిందువుగా మారాయి. చైనా ఆప్రాంతంలో రోడ్డునిర్మాణం ప్రారంభిస్తే భూటాన్ ఆప్రాంతం తమ భూభాగంలోనిదని స్పష్టం చేసింది. దీనితో భూటాన్‌కు మద్దతుగా భారత్‌సేనలు డోక్లాం జంక్షన్‌వద్ద మొహరించాయి. భూటాన్ మిలిటరీ సామర్థ్యం పెంపుకోసం నియమితులయిన భారతీయ అధికారులతోకూడా పాండే చర్చలుజరిపారు. డోక్లాంకు తూర్పువైపున చైనా గ్రామాలను నిర్మిస్తున్న చిత్రాలు వెలువడటంతో వెంటనే భూటాన్‌ను అప్రమత్తంచేసేందుకు పాండే పర్యటన జరిపినట్లు తెలుస్తోంది. భూటాన్‌తో చైనాకు 400 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. రెండుదేశాలు ఇప్పటివరకూ 24 సార్లు చర్చలు జరిగాయి. అయితే ఇప్పటికీ పరిష్కారం కాలేదు. భారత రక్షణ,భద్రతపరంగా డోక్లామ్ సరిహద్దు ఎంతో కీలకం అవుతుంది.





## ఝార్ఖండ్ ఎమ్మెల్యే కారులో పట్టుబడిన నగదు

### డబ్బును లెక్కించేందుకు కౌంటింగ్ మెషీన్లు తెప్పించిన పోలీసులు

**రాంచీ, జులై 31:** ఝార్ఖండ్‌కు చెందిన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రయాణిస్తున్న కారు నుంచి పోలీసులు పెద్ద మొత్తంలో నగదు పట్టుకున్నారు. పశ్చిమబెంగాల్‌లోని హౌరాలో ఈ ఘటన చోటు చేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు ఎమ్మెల్యేలను ఇర్ఫాన్ అన్సారీ, రాజేశ్ కచప్, మన్ బిక్సల్ కొంగరిగా గుర్తించారు. ఎమ్మెల్యే బేరసారాల కోసమే ఈ సొమ్మును తరలిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేలను అదుపులోకి తీసుకున్న పోలీసులు ప్రశ్నిస్తున్నారు. పట్టుబడిన మొత్తాన్ని లెక్కించేందుకు కౌంటింగ్ మెషీన్లను తెప్పిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎమ్మెల్యేలు ప్రయాణిస్తున్న టొయోటా ఫార్చ్యూనర్ ఎస్‌యువి వాహనంపై జామ్‌తరా ఎమ్మెల్యే' అని స్టిక్కరింగ్ ఉంది. దీనిని బట్టి అది ఎమ్మెల్యే ఇర్ఫాన్ అన్సారీదేనని గుర్తించారు. (రిజీ నుంచి కచప్ అసెంబ్లీకి ప్రాతినిథ్యం వహిస్తుండగా, కొంగరి, కోలెబిరాకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఝార్ఖండ్‌లోని ముక్తి మోర్చా కాంగ్రెస్ సారథ్యంలోని హేమంత్ సోరెన్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బిజెపి ఆ సొమ్ము ఇచ్చిందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇది ఖచ్చితంగా బిజెపి పనేనని, బిజెపియేతర ప్రభుత్వాలను పడగొట్టడం ఆ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఝార్ఖండ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బంధు టిర్కీ ఆరోపించారు. ఈ ఆరోపణలపై స్పందించిన ఝార్ఖండ్ బిజెపి నేత ఆదిత్య సాహు మాట్లాడుతూ రాష్ట్రంలోని జెఎంఎం కాంగ్రెస్ అవినీతికి పట్టుబడిన సొమ్మే ఉదాహరణ అని ఆరోపించారు. వారు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిందన్నారు. ప్రజాధనాన్ని వారు' ఇతర' అవసరాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపించారు. బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ కూడా ఈ ఘటనపై స్పందించింది. ఝార్ఖండ్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు హార్స్‌ట్రేడింగ్ కోసమే ఈ సొమ్మును తరలిస్తున్నట్లు టిఎంసి ఓ ట్వీట్‌లో ఆరోపించింది. టిఎంసి అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇటీవల మాట్లాడుతూ మహారాష్ట్రలానే ఝార్ఖండ్ ప్రభుత్వాన్ని కూడా కూల్చేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

## శివసేన ఎంపి సంజయ్‌రౌత్ ఇంటిపై ఇడి దాడులు



**ముంబయి, జులై 31:** మహారాష్ట్ర ఎంపి, శివసేన సీనియర్ నేత సంజయ్ రౌత్ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. పత్రాచల్ భూ కుంభకోణం కేసులో ఇడి తనిఖీలు నిర్వహిస్తోంది. ఈ కేసులో రౌత్‌ను ఇడి అదుపులోకి తీసుకునే అవకాశం ఉందని శివసేన మద్దతు దారులు చెబుతున్నారు. రౌత్ మద్దతుదారులు ఆయన నివాసం వెలుపల గుమిగూడారు. ఇడి, బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. తనపై ఇడి చర్యల నేపథ్యం లో తాను శివసేనను విడిచిపెట్టబోనని, పోరాడుతూనే ఉంటానని రౌత్ ట్వీట్ చేశారు. సంజయ్ రౌత్‌కు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇడి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇడి ఏప్రిల్‌లో రౌత్ భార్య వర్షా రౌత్, ఆయన సహచరులకు చెందిన సుమారు రూ.11.15 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన విషయం తెలిసిందే. పత్రాచల్ భూ కుంభకోణంలో సంజయ్‌రౌత్ ప్రమేయం ఉన్నట్లు ఫిర్యాదులు రావడంతో ఇది వరకు రెండుసార్లు ఆయనకు సమన్లను జారీ చేశారు. అయితే, ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున, ఆగస్టు 7 తర్వాత మాత్రమే హాజరవుతానని రౌత్ తన లాయర్ల ద్వారా ఇడికి తెలియచేశారు. ఈ నేపథ్యంలో ఇడి అధికారులు ఈ ఉదయం తెల్లవారుజామున ముంబైలోని రౌత్ ఇంటికి వచ్చి ఆయనపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆయన ఇంటి వద్ద భారీ సంఖ్యలో సిఆర్‌పిఎఫ్ బలగాలు మోహరించాయి. సంజయ్‌రౌత్ మాత్రం తాను ఏ తప్పూ చేయలేదని స్పష్టం చేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 19,673, మృతులు 45

### దేశంలో మొత్తం బాధితులు 4,40,19,811

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జులై31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 19,673కేసులు నమోదయ్యాయి. 45 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితుల సంఖ్య 4,40,19,811కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,33,49,778మంది కోలుకోగా 1,43,384మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,357కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.48 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.20శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,45,606కి చేరగా, 78,84,495మంది వరకు కోలుకున్నారు. 1,48,101మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,19,451కి చేరింది. అందులో 66,33,610మంది కోలుకున్నారు. 70,459మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,05,671కి చేరింది. అందులో 39,55,018మంది కోలుకున్నారు. 40,144మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,42,779కి చేరింది. అందులో 34,91,653 మంది కోలుకున్నారు. 38,032 మంది మరణించారు.

## డిహెచ్‌ఎఫ్‌ఎల్ నిందితుడు అవినాష్ బోసాలే నుండి హెలికాప్టర్ స్వాధీనం చేసుకున్న సిబిఐ



**ముంబయి, జులై31:** దేశంలో సంచలనం సృష్టించిన రూ.34 వేల కోట్ల విలువైన దివాన్ హౌసింగ్ ఫైనాన్సింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ స్కాంలో సిబిఐ అధికారులు అనేకచోట్ల సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో పుణెలో నిందితుడు, ప్రాపర్టీ బిల్డర్ అవినాష్ భోసాలేకు చెందిన ఓ ప్రాంగణంలో సిబిఐ అధికారులు తనిఖీ చేపట్టారు. అక్కడ హ్యాంగర్ తరహాలో నిర్మితమైన పెద్ద హాలులో నిలిపివున్న ఓ అగస్టా వెస్ట్ లాండ్ హెలికాప్టర్‌ను చూసి అధికారులు ఆశ్చర్యపోయారు. ఆ హాలులో అన్నీ పాప్ సంగీత సంస్కృతిని ప్రతిబింబించే పోస్టర్లు ఉన్నాయి. కాగా ఈ బ్యాంకు ఫ్రాడ్ కేసులో సిబిఐ ఇప్పటికే డిహెచ్‌ఎఫ్‌ఎల్ ఉన్నతాధికారులు కపిల్ వాధ్వాన్, దీపక్ వాధ్వాన్ తదితరులపై సిబిఐ చార్జిషీటు నమోదు చేసింది. 17 బ్యాంకులతో కూడిన కన్సార్టియంను వారు మోసగించి రూ.34,614 కోట్ల మేర రుణాలను దారిమళ్లించినట్లు ఆరోపణలు వచ్చాయి. అనంతరం వారు పలు షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి, సమాంతర ఆడిట్ వ్యవస్థను కూడా సిద్ధం చేసినట్లు వెల్లడయింది. లేని వ్యక్తులకు నకిలీ లోన్లు ఇవ్వడం ద్వారా డిహెచ్‌ఎఫ్‌ఎల్‌లోని పబ్లిక్ ఫండ్స్‌ను కాజేసేందుకు వీరు పథక రచన చేసినట్లు గుర్తించారు.

## భూవాతావరణంలోకి చేరిన చైనా రాకెట్ శిథిలాలు

**న్యూఢిల్లీ, జులై31:** చైనా లాంగ్‌మార్చ్ 5 బి రాకెట్‌కు చెందిన భారీ శకలాలు భూకక్ష్యలోకి ప్రవేశించాయి. వీటికి సంబంధించిన వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ప్రజలు వీటిని ఉల్కాపాతంగా భ్రమించి వీడియోలు తీసుకున్నారు. హిందూ మహాసముద్రంపై ఇవి భూవాతావరణంలోకి ప్రవేశించాయి. అమెరికా స్పేస్ కమాండ్ కూడా ఇదే సమయంలో చైనా రాకెట్ శిథిలాలు భూ వాతావరణంలోకి చేరినట్లు నిర్ధారించింది. తూర్పు, దక్షిణాసియా ప్రాంతాల్లోని చాలా చోట్ల ప్రజలు వీటిని వీక్షించారు. మలేసియా మీదుగా ఈ శకలాలు ప్రయాణిస్తోన్న వీడియోను నాసా ఆస్ట్రోనాట్ క్రిస్ హాడ్‌ఫీల్డ్ కూడా షేర్ చేశారు. వీటిలో ఎన్ని భూమిని తాకి ఉండవచ్చనే సందేహం వ్యక్తం చేశారు. మరోవైపు చైనా ఏజెన్సీ పనితీరును నాసా అడ్మినిస్ట్రేటర్ బిల్ నిల్సన్ తప్పుపట్టారు. చైనా తన రాకెట్ల శిథిలాలు భూవాతావరణంలోకి రాకుండా అడ్డుకోలేకపోతోందని పేర్కొన్నారు. అంతరిక్ష కార్యకలాపాలు నిర్వహించే దేశాలు అత్యుత్తమ విధానాలను అనుసరించాలని పేర్కొన్నారు. లాంగ్‌మార్చ్ 5బి వంటి రాకెట్ల శిథిలాలు ఆస్తి, ప్రాణ నష్టం కలుగచేసే ప్రమాదం ఉందన్నారు. చైనా ఇటీవల లాంగ్‌మార్చ్ 5 బి రాకెట్‌ను ప్రయోగించింది. ఇది అంతరిక్షంలో నిర్మించతలపెట్టిన స్పేస్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన ల్యాబరేటరీ మాడ్యూల్‌ను తరలించింది.

## ప్రపంచదేశాల్లో ఆగని వైరస్ కల్లోలం

### 58.19 కోట్లమందికి వైరస్

### 64.19 లక్షలమంది మృతి

**జెనీవా,జులై 31:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన ఒక్క రోజు లోనే 4.24 లక్షలకొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 74,651 మందికి కరోనాసోకుతుంటే 824 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో ఆదివారం నాటికి 58.19 కోట్లమందికి కరోనాసోకి 64.19 లక్షలమంది చనిపోయారు. మరో 42,334 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 55.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.36 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనాకేసులు 21.55 కోట్లకుపైబడి 18.77 లక్షలమంది చనిపోయారు. మరో 8084 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 81.91 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.04 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.05 లక్షలమంది చనిపోయారు. మరో పదివేలమంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.31 కోట్లకుపైగా నమోదుకాగా మరో 57.85 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 16.98కోట్ల మందికిపైగా బాధితులుంటే వారిలో 14.48 లక్షలమంది చనిపోయారు. మరో 12,525 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 16.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 69.39 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.22 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.15 లక్షలమంది చనిపోయారు. మరో 10,540 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 5.93 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 15.96 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,56,880 మంది చనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.14 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 16,767 మంది చనిపోయారు. రికవరీలు 1.08 కోట్లకుపైగా నమోదయ్యాయి. ఇప్పటికీ 5.16,814 మంది ఆసుపత్రుల్లోనేకొనసాగుతూ మృత్యువుతో పోరాడుతున్నారు.



## సంస్థల్ని బలోపేతం చేస్తేనే భారత్‌కు భవిష్యత్తు

### రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్

రాయ్‌పూర్, జులై31: ఉదారవాద ప్రజాస్వామ్యాన్ని, అందులోని సంస్థల్ని బలోపేతం చేయడంలోనే భారతదేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ఆర్థిక పురోగతికి ఇది ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో ఒక విభాగమైన ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్' రాయ్‌పూర్‌లో నిర్వహించిన అయిదో వార్షికోత్సంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మెజారిటీ వాదం బలపడి ఒకదేశ రాజకీయ నాయకులు మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని ఉద్యోగ సంక్షోభాన్ని కప్పిపుచ్చుకోవాలనుకుంటే శ్రీలంక తరహా పరిస్థితులు తలెత్తుతాయని రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. పెద్ద సంఖ్యలో ఉన్న మైనారిటీలను ద్వితీయశ్రేణి పౌరులుగా చూపించే ప్రయత్నం చేస్తే అది దేశాన్నే విభజిస్తుందని వ్యాఖ్యానించారు. ఫలితంగా దేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం కూడా చోటుచేసుకునే పరిస్థితి వస్తుందన్నారు.' భారత ఆర్థిక వృద్ధికి ఉదారవాద ప్రజాస్వామ్య అవసరమెంత' అనే అంశంపై మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఆశించిన స్థాయిలో పురోగమించడంలేదని రాజన్ అభిప్రాయపడ్డారు. దేశ వృద్ధిరేటు మందగించడానికి కొవిడ్ 19 సంక్షోభం ఒక్కటే కారణం కాదన్నారు. అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం తర్వాత భారత్ వృద్ధి ఆశించిన స్థాయిలో లేదన్నారు.

## ధరల పెరుగుదల, నిరుద్యోగంపై గళమెత్తనున్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ, జులై31:** ధరల పెరుగుదల, నిరుద్యోగంపై కాంగ్రెస్ గళమెత్తనుంది. ఆగస్టు 5న దేశవ్యాప్తంగా నిరసనలు తెలపనుంది. పార్లమెంట్ నుంచి రాష్ట్రపతి భవన్ వరకు ర్యాలీగా వెళ్లిన అనంతరం ప్రధాని మోడీ నివాసాన్ని చుట్టుముట్టనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంట్‌లోని లోక్‌సభ, రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించే కాంగ్రెస్ నేతలు ముందుగా పార్లమెంట్ వద్దకు చేరుకుని రాష్ట్రపతి భవన్‌కు ర్యాలీగా వెళ్లి అక్కడ నిరసన తెలపనున్నారు. అక్కడి నుంచి ప్రధాని నివాసాన్ని ముట్టడించనున్నారు. రాష్ట్రాల్లో గవర్నర్ల ఇంటి వద్ద కూడా కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేయనున్నాయి. పార్లమెంట్ ఉభయ సభ ల్లోనూ విపక్షాలు గళమెత్తుతున్నాయి. జీఎస్టీ, నిత్యావసరాలు, గ్యాస్, ఇంధన ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా విపక్ష సభ్యులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ప్లకార్డులు చేతబట్టి, వెల్‌లోకి దూసుకొచ్చి, ప్రభుత్వానికివ్యతిరేకంగానినాదాలు చేస్తూ, ప్రశ్నలవర్షం కురిపిస్తున్నారు.

## పోలీసుల అదుపులో జనశక్తి అగ్రనేత కూర రాజన్న

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** సిపిఐఎంఎల్ జనశక్తి అగ్రనేత కూర రాజన్నను సిరిసిల్ల జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఇంటి నుంచి బయటకు వస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వేములవాడ మండలం మారుపాక వద్ద 2013 జరిగిన కేసులో అరెస్టు వారెంటు పెండింగ్‌లో ఉండడంతో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తున్నది. కోనరావుపేట మండలం సుద్దాల చెందిన ఏనుగు ప్రభాకర్ అలియాస్ వేణుగోపాల్‌చారి మారుపాక వద్ద హత్య చేసిన కేసులో ఇప్పటికే రాజన్న అరెస్ట్ అయ్యారు. ఈ కేసులో కోర్టుకు రాజన్న హాజరు =కాకపోవడంతో వారంటు జారీ కావడంతో సిరిసిల్ల పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. రాజన్న అరెస్టును జిల్లా పోలీసులు ఇంకా ధ్రువీకరించలేదు.

# పర్యాటక కేంద్రాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ

● టూరిజం శాఖ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు: మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 8 నుంచి 22 వరకు అన్ని పర్యాటక కేంద్రాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు రాష్ట్ర అబ్కారీ, క్రీడ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాసగౌడ్ తెలిపారు. అలాగే, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా నాటక, నృత్య, సంగీత కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు మంత్రి శ్రీనివాసగౌడ్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా శాఖ తరపున క్రీడలలో యువతను ప్రోత్సహించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ క్రీడలను నిర్వహించాలని ఆదేశించారు. అలాగే, పర్యాటకులను ఆకట్టుకునే విధంగా టూరిజం శాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. టూరిజం కేంద్రాలలో, చారిత్రక ప్రాధాన్యం, కట్టడాల వద్ద విద్యుత్ దీపాలను అలంకరించాలన్నారు. ఈ సన్నాహక సమావేశంలో యువజన సర్వీసుల శాఖ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, పర్యాటక శాఖ ఎండి మనోహర్, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, క్రీడా శాఖ డిప్యూటీ డైరెక్టర్ సుజాత, క్రీడా పాఠశాల ఓఎస్డీ డా.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 75 యేళ్ల స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ జెండాకు ప్రాధాన్యత ఇస్తున్నారు.. రూపకర్తను మరిచారు

కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** దేశంలో 75 యేళ్ల స్వాతంత్ర్య వేడుకలలో జాతీయ జెండాకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, మరి జాతీయ జెండాను రూపొందించిన పింగిలి వెంకయ్యకు సైతం ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హను మంతరావు అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మాట్లాడారు. పింగలి వెంకయ్య విగ్రహాన్ని పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ జెండా మీదా ఎంత ప్రేమ చూపిస్తుందో మన తెలుగువాడైన పింగళి వెంకయ్యకు కూడా అంత గౌరవం ఇవ్వాలన్నారు. పింగలి వెంకయ్య కుటుంబ సభ్యులకు పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని, పార్లమెంటులో విగ్రహం ఏర్పాటు చేయాలంటూ తీర్మానం చేసి పంపాలన్నారు. ఆగస్టు 2న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆ గ్రామానికి వెళ్లి జాతీయ జెండా ఎగురవేస్తామన్నారు.

## సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌పై దాడి కేసులో 16 మందికి బెయిలు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రక్షణ బలగాల్లో ఉద్యోగాల భర్తీ కోసం కేంద్రం చేబట్టిన అగ్నిపథ్ పథకాన్ని నిరసిస్తూ జూన్ 17న సికిం దాబాద్ రైల్వేస్టేషన్‌పై నిరుద్యోగులతోపాటు ఇంకొందరు దాడిచేసి బీభత్సం చేసిన ఘటనలో అరెస్టయిన 64 మందిలో 16 మందికి హైకోర్టు సోమవారం షరతులతో కూడిన బెయిలు మంజూరుచేసింది. 'అగ్నిపథ్'ను రద్దుచేయాలని నిరుద్యోగులతోపాటు మిలటరీ భర్తీలకు శిక్షణ ఇచ్చే ప్రైవేటు సంస్థలకు చెందిన రెండు వేల మంది ఈ దాడికి పాల్పడడం సంచలనం రేపింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు నిందితులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. వీరిని చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు.కాగా వీరి తరపున పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కోర్టులో బెయిలు పిటిషన్ దాఖలు చేయగా విచారించిన హైకోర్టు 16 మందికి షరతులతో కూడిన బెయిలు మంజూరు చేసింది. కాగా మిగతా వారికి బెయిలు కోసం కూడా హైకోర్టులో పిటిషన్ దాఖలయ్యింది. దీనిపై ఒకటి రెండు రోజుల్లో విచారణ జరిగే వీలుంది.

## హుస్నాబాద్ మైనారిటీ పాఠశాలలో 20 మందికి కొవిడ్

### 16 మంది విద్యార్థులు, నలుగురు సిబ్బందికి పాజిటివ్

### ఆందోళనలో విద్యార్థుల తల్లితండ్రులు

**హుస్నాబాద్/హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** హుస్నాబాద్ పట్టణంలోని మైనారిటీ బాలికల పాఠశాలలో కరోనా కళకళం రేగింది.గడిచిన మూడు రోజులుగా పాఠశాలలోని ముగ్గురు బాలికలు తీవ్రజ్వరంతోపాటు గొంతు నొప్పిగా ఉందని విషయం తెలుసుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి సోమవారం రోజున వారిని హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కరోనా పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి పాజిటీవ్ రావడంతో అప్రమత్తమైన ప్రిన్సిపాల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ రమేష్‌రెడ్డితో మాట్లాడి సోమవారం పాఠశాలలోనే కరోనా టెస్టు క్యాంపు నిర్వహించి విద్యార్థులు 172 మందితో పాటు 39 మంది సిబ్బందికి కూడా పరీక్షలు నిర్వహించడంతో అందులో 16 మంది విద్యార్థులతో పాటు నలుగురు సిబ్బందికి సైతం పాజిటివ్ నిర్ధారణ అయింది. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లింత ండ్రులు భయాందోళనకు గురై పాఠశాలలో ఉన్న తమ పిల్లలను తమ ఇండ్లకు తీసుకెల్లేందుకు పాఠశాల ఎదుట బారులు తీరారు.ఈ విషయంపై ప్రభాతవార్త ప్రిన్సిపల్‌తో మాట్లాడగా పాఠశాలలో పాజిటివ్ వచ్చిన విద్యార్థులలో 15 మందిని తమ తల్లితండ్రులు వచ్చి తీసుకెల్లారని,ఇంకా ఒక్కరు మాత్రమే పాఠశాలలో ఉన్నారని,పాఠశాల విద్యార్థులకు కరోనా పాజిటీవ్ వచ్చిందనే విషయం తెలియగానే పాజిటీవ్ వచ్చిన విద్యార్థులను క్వారంటైన్‌లో ఉంచి పాఠశాలలో హైఫోక్లోరైడ్‌తో పిచికారి చేయించామని, మిగిలిన విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లల కోసం ఆందోళన చెందవద్దని పాఠశాలలో ఉన్న తమ విద్యార్థుల బాగోగులు మేమే చూసుకుంటామన్నారు. పాఠశాలకు ఎలాంటి సెల వులు కూడా ప్రకటించలేదని సూచించారు.

# ప్రభుత్వ గురుకులాలు, వసతిగృహాలు తనిఖీ చేయండి

### కలెక్టర్లకు మంత్రి కెటిఆర్ దిశానిర్దేశం
### నేటి సాయంత్రంలోగా నివేదిక ఇవ్వాలి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు గురుకులాలు, వసతి గృహాల నిర్వాహకులను మంత్రి కెటిఆర్ ఆదేశించారు. మంత్రి కెటిఆర్ మార్గదర్శనం, ఆదేశాలు జిల్లా కలెక్టర్ సూచన మేరకు సోమవారం రాజన్న సిరిసిల్లా జిల్లాలోని అన్ని ప్రభుత్వ గురుకులాలు, వసతి గృహాలను జిల్లా అధికారులైనా మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు తహశీ ల్దార్లు హాస్టళ్లకు నియమించిన హాస్టల్ ప్రత్యేక అధికారులు తనిఖీ చేశారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత మండలంలోని గురుకులాలు, తహశీల్దార్ సంబంధిత మండంలోని కెజిబివిలు, మోడల్ స్కూళ్లను తనిఖీ చేశారు. మంగళవారం కూడా తనిఖీలు చేపట్టనున్నారు. హాస్టల్ వంట గది, స్టోర్ రూంలు, టాయిలెట్లను తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలు అపరిశుభ్రతను పరిశీలించారు. వార్డెన్ ప్రతి రోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతమైన, రుచికరమైన భోజనం వడ్డీస్తున్నారా? లేదా అని పరిశీలించారు. వంట చేసే సమయంలో ఉపయోగిస్తున్న నీటిని పరిశీలించారు. మంగళవారం సాయంత్రం తనిఖీ నివేదికను జిల్లా కలెక్టర్‌లకు అందజేయనున్నారు.

**నేతన్న బీమాపై మంత్రి కెటిఆర్ సమీక్ష**

జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా నేతన్నల కోసం చేపట్టనున్న నేతన్న బీమా కార్యక్రమాన్ని మంత్రి కెటిఆర్ సమీక్షించారు. టెక్స్‌టైల్స్ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్‌తోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులుతో మంత్రి కెటిఆర్ మాట్లాడారు. నేతన్నల బీమా కార్యక్రమం ప్రారంభోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ సమీక్షించారు. ఇప్పటికే బీమా కార్యక్రమాన్ని సంబంధించి క్షేత్రస్థాయిలో నేతన్నలకు సమాచారం తమ శాఖ తరుపున అందిస్తున్నామని, రాష్ట్రంలో ఉన్న సుమారు 80వేల మంది నేతన్నలకు ఈ బీమా లబ్ధి చేకూర్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను టెక్స్‌టైల్ శాఖ అధికారులు మంత్రి కెటిఆర్‌కు వివరించారు. నూతన బీమా కార్యక్రమాన్ని విజయవంతం చేసేం దుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులను దిశానిర్దేశం చేశారు.



## బండి సంజయ్‌కి భయపడే చేనేత బీమా ప్రకటన

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప

**హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌కు భయపడి చేనేత బీమా పథకాన్ని ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు మంత్రి కెటిఆర్ ప్రకటించారని బిజెపి అధికార ప్రతినిధి సంగప్ప అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో పాదయాత్ర ప్రముఖ్ డా.మనోహార్‌రెడ్డి, సహ ప్రముఖ్ కుమ్మరి శంకర్, రాష్ట్ర నాయకులు సుధాకర్‌శర్మలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ నెల 7న చేనేత కార్మికులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా భారీఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. దీంతోపాటు ప్రజాసంగ్రామ యాత్ర ప్రారంభం కానుండడంతో భయపడి టిఆర్‌ఎస్ ప్రభుత్వం దిగొచ్చి చేనేత బీమా పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు. కెసిఆర్ ఏ పథకం ప్రవేశపెట్టిన రాజకీయ లబ్ధి కోసమే అన్నారు. మళ్లీ మునుగోడు ఎన్నికలు వస్తున్నట్లు ప్రచారం కావడం, బండి సంజయ్ ఆందోళనలకు సమాయత్తం కావడంతో వీటిని దృష్టిలో ఉంచుకుని చేనేత బీమాను ప్రకటించారన్నారు. అనంతరం 3వ పాదయాత్ర సందర్భంగా బండి సంజయ్ మీద రాసిన సలసల మరిగే నెత్తురు పాటల సీడిని ఆవిష్కరించారు.

## ఎసిబికి చిక్కిన ఇద్దరు అధికారులకు జైలు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఎసిబికి చిక్కిన ఇద్దరు వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు జైలు శిక్ష విధిస్తూ ఎసిబి కోర్టులు సోమవారం తీర్పు వెల్లడించింది. న గరంలోని అబిడ్స్‌లోని వాణిజ్య పన్నుల విభాగం సర్కిల్‌లో సిటిఓగా పనిచేసిన యాదగిరి రాజు, ఎసిటివోగా పనిచేసిన శంకర్ రెడ్డిలు రెండేళ్ల క్రితం నాగరాజు అనే చి రు వ్యాపారి వద్ద ఒక ఫైల్‌ను పైఅధికారి వద్దకు పంపేందుకు మూడు వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిపోయారు. ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేసిన ఎసిబి వారిని రిమాండుకు తరలించి, కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేసింది. దీనిని విచారించిన ఎసిబి కోర్టులు ఇద్దరు నిందితులకు రెండు సెక్షన్ల కింద తలా నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో ఆరునెలల సాధారణశిక్ష అనుభవించాల్సి వుంటుంది.

## ప్రశాంతంగా ప్రారంభమైన టెన్త్, ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం 1 నుంచి ఇంటర్మీడియట్, 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఇంటర్, టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ప్రారం భమైనట్టు అధికారులు ప్రకటించారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఆగస్టు 10 వరకు కొనసాగనున్నాయి. ఎస్‌ఎస్‌సీ పరీక్షలకు 55,662 మది దరఖాస్తు చేసుకు న్నారు. మొదటి రోజు ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్షకు 25,338 మందికి గానూ 19,519 మంది (77.03 శాతం) హాజరైనట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా నమోదు కాలేదు. టెన్త్ విద్యార్థుల అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 204 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**ఇంటర్ పరీక్షలు ప్రారంభం..**

ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి మొదటి సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1కి సంబందించి 79,347 మందికి గానూ 71,057 మంది (89.60 శాతం) పరీక్షకు హాజరైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి సయ్యదన ఉమర్ జలీల్ ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2కి సంబంధించి 36,264 మందికి గానూ 32,090 మంది(88.50 శాతం) హాజరైనట్టు తెలిపారు. రాష్ట్రంలో ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా నమోదు కాలేదని చెప్పారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 3,55,142 మంది విద్యార్థులు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. వారి కోసం రాష్ట్రవ్యాప్తంగా 855 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్‌డి నోటిఫికేషన్ జారీ

● కేటగిరి-1కి 6 లోపు దరఖాస్తు చేసుకోవాలి
● కేటగిరి-2కి 18 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పీహెచ్‌డీ) ప్రోగ్రామ్స్‌లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్‌ను జారీ చేశారు. పీహెచ్‌డీ అడ్మిషన్స్‌ను కేటగిరీ-1, కేటగిరీ-2లో రెండింటికీ నిర్వహించనున్నారు. పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఉస్మానియా యూనివర్సిటీ 2017లో నోటిఫికేషన్ జారీ చేయగా.. ఇప్పుడు 2022లో నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ డి రవీందర్ బాధ్యతలు చేపట్టిన తరువాత 1995 నుంచి 2014 వరకు థీసిస్ సమర్పించడం పెండింగ్‌లో ఉన్న వారందరికీ థీసిస్ సమర్పించడానికి ఈ ఏడాది జనవరి 30 వరకు అవకాశం కల్పించారు. దీంతో సుమారు 1000 నుంచి 1200 మంది తమ పాత పీహెచ్‌డీలకు సంబంధించిన థీసిస్ సమర్పించడానికి అవకాశం కల్పించారు. ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌లో కేటగిరీ-1లో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్(జేఆర్ఎఫ్) హోల్డర్స్‌కు అడ్మిషన్స్‌ను ఇవ్వనున్నారు. కేటగిరీ-2లో వివిధ ఫ్యాకల్టీల్లో ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. కేటగిరీ-1లో జేఆర్ఎఫ్ ఉన్న వారు సంబంధిత ఫ్యాకల్టీ డీన్‌లు జారీ చేసిన అడ్మిషన్ నోటిఫికేషన్‌ల ద్వారా దరఖాస్తులను ఈ నెల 6వ తేది సాయంత్రం 5 గంటల లోపుగ సంబంధిత డీన్స్ కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. ఇక కేటగిరీ-2లో వివిధ ఫ్యాకల్టీల్లో పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరు కావల్సి ఉంటుంది. ప్రవేశ పరీక్షను కంప్యూటర్ బేస్డ్‌గా మల్టీపుల్ ఛాయిస్‌తో పరీక్షను నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఉస్మానియా యూనివర్సిటీ సోమవారం జారీ చేసింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి జారీ చేశారు. దరఖాస్తులను ఈ నెల 18 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. దరఖాస్తులను సెప్టెంబర్ 17వరకు స్వీకరిస్తారు. అపరాధ రుసుం రూ. 1000తో సెప్టెంబర్ 24 వరకు స్వీకరిస్తారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 1500 జనరల్ అభ్యర్థులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు రూ. 1000గా నిర్ణయించారు. పీజీలో జనరల్ అభ్యర్థులు 55 శాతం మార్కులు సాధించిన వారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు 50 శాతం మార్కులు సాధించిన వారు మాత్రమే పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు అర్హులుగా న్ణయించారు. పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షను 70 మార్కులకు నిర్వహించనున్నారు. అందులో జనరల్ అభ్యర్థులు 50 శాతం మార్కులు(35 మార్కులు) సాధిస్తే అర్హత పొందుతారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు 45 శాతం మార్కులు(32 మార్కులు) సాధిస్తే అర్హత పొందుతారని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. పీజీ పరీక్ష రాసి ఫలితాలు వెలువడని వారు.. అలాగే ప్రస్తుతం పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వారు పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు కాదని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు.

# రూ.700 కోట్లతో 109 అర్బన్ ఫారెస్ట్ పార్కుల అభివృద్ధి

● ఇప్పటివరకు నాటిన మొక్కలు 258 కోట్లు
● 8వ విడత హరితహారంలో 19.54 కోట్ల మొక్కలే లక్ష్యం



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రూ.700 కోట్ల అంచనా వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 109 అర్బన్ ఫారెస్టు పార్కులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకు రూ.400 కోట్లు వెచ్చించి మొత్తం 39 అర్బన్ ఫారెస్టు పార్కులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇటీవల మరో 6 అర్బన్ ఫారెస్టు పార్కులను ప్రారంభించడం ద్వారా మొత్తం 45 అర్బన్ ఫారెస్టు పార్కులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అటవీ శాఖ, హెచ్‌ఎండిఏలు సంయుక్తంగా అర్బన్ ఫారెస్టు పార్కులను అభివృద్ధి చేస్తున్నారు. అడవులను రక్షించాలి...పచ్చదనం పెంచాలి అనే ఏకైక లక్ష్యంతో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు రాష్ట్రవ్యాప్తంగా హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 258 కోట్ల మొక్కలు నాటారు. 8వ విడతలో 19.54 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అటవీ సంరక్షణ, పునర్జీవ చర్యలతో రాష్ట్రంలో పచ్చదనం, పర్యావరణం, పరిఢవిల్లుతుంది. ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుండటంతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలచింది. ఇతర రాష్ట్రాల అధికారులు ఈ హరిత హారం కార్యక్రమాలను అధ్యయనం చేసి ఆయా రాష్ట్రాలలో అటవీ సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు మార్గదర్శిగా ఉన్నది. ఆరోగ్యంతో పాటు ఆహ్లాదం కలిగించేలా హైదరాబాద్‌తో పాటు పలు పట్టణాలలో అర్బన్ ఫారెస్ట్ పార్కులను ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాలలో రూ.22 కోట్లతో హెచ్‌ఎండిఎ ఆరు పార్కులను అభివృద్ధి చేసింది. హైదరాబాద్ మహానగర వాసులకు సరికొత్త ఉల్లాస వాతావరణం కల్పించదంతో పాటు ఆ పార్కులలో ఇతర సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశారు. ఆ దిశగా మరో 6 అటవీ ఉద్యాన వనాలు (అర్బన్ ఫారెస్టు పార్కులు) నగరవాసులకు ప్రభుత్వం ఇటీవల అందుబాటులోకి తెచ్చింది. రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం నియోజకవర్గంలోని నాగారం, పల్లెగడ్డ, సిరిగిరిపురం, శ్రీనగర్, తుమ్మలూర్, మన్యంకంచ అర్బన్ ఫారెస్ట్ పార్కులను ఇటీవల ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు స్ఫూర్తితో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా హెచ్‌ఎండిఎ, అటవీ శాఖ అధికారులు రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. కాంక్రీట్ జంగల్‌గా మారిన హైదరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలలో అర్బన్ లంగ్ స్పేస్ క్రియేట్ చేసేందుకు అర్బన్ ఫారెస్ట్ పార్కులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నందుకు ప్రజలు హర్షిస్తున్నారు.

## ప్రముఖ హాస్యనటుడు సారథి కన్నుమూత

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** సీనియర్ హాస్యనటుడు కె.జె.సారథి (83) సోమవారం ఉదయం కన్నుమూశారు. కిడ్నీ, లంగ్స్ సమస్యలతో బాధపడుతున్న ఆయన.. నెల రోజులుగా హైదరాబాద్ సిటిన్యూరో సెంటర్‌లో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 2 గంటల ప్రాంతంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కడలి విజయసారథి. 1942 జూన్ 26న పశ్చిమగోదావరి జిల్లాలోని పెనుగొండలో ఆయన జన్మించారు. దాదాపు 350 చిత్రాలకుపైగా నటించడమే కాకుండా నిర్మాతగా మారి రెబల్‌స్టార్ కృష్ణంరాజుతో ధర్మాత్ముడు, అగ్గిరాజు, శ్రీరామచంద్రుడు, విధాత వంటి చిత్రాలను నిర్మించారు.

## వీఆర్వోల సర్దుబాటుపై ప్రభుత్వ ఉత్తర్వులు

రెవెన్యూ మినహా ఇతర శాఖల్లో లాటరీ పద్ధతి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో సర్‌ప్లస్‌గా ఉన్న వీఆర్వోలను ఇతర శాఖలకు సర్దుబాటు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రెవెన్యూ శాఖ మినహా మిగతా ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీల ఆధారంగా వీఆర్వోలను సర్దుబాటు చేసే అధికారాన్ని జిల్లా కలెక్టర్లకు అప్పగించింది. రెవెన్యూ శాఖలో మిగిలి ఉన్న పలు శాఖలలో భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. ఈమేరకు దానికి సంబంధించిన జీవో విడుదలైంది. వీఆర్వోల సర్దుబాటులో భాగంగా ఆయా జిల్లాల కలెక్టర్లు కేటాయించిన శాఖలలో సంబంధిత జిల్లా అధికారులు వీఆర్వోలను అంతే సమాన స్థాయి కలిగిన పోస్టులలో నియమించాలని పేర్కొన్నారు. అలాగే, వీఆర్వోవోలను లాటరీ పద్ధతిలో ఇతర శాఖలలో సర్దుబాటు చేయాలనీ, జూనియర్ అసిస్టెంట్లు హోదాలో వీఆర్వోలను నియమిం చాలని జీవోలో పేర్కొన్నారు. సంబంధిత ఉద్యోగి విధులలో చేరిన రోజు నుంచి వారి జీతభత్యాలు, అలవెన్సులను వారికి అందేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ పేరిట జారీ చేసిన జీవోలో స్పష్టం చేశారు.

## టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌రాయుళ్లు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఆన్‌లైన్‌లో క్రికెట్ మ్యాచ్‌లను బెట్టింగ్ చేస్తున్న ఒక ముఠా గుట్టును దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఈ సం దర్భంగా ఇద్దరు పందెం రాయుళ్లు పట్టుబడగా వీరి వద్ద నుంచి ఐదు లక్షల 91 వేల 820 రూపాయల నగదుతో పాటు రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబ ంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి సునితా రెడ్డి సోమవారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని ఫలక్‌నుమాకు చెందిన కపిల్ సోలంకి (36) కొంత కాలంగా ఆర్థికంగా ఇబ్బందులు చవిచూస్తుండడంతో ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహించేందుకు నిర్ణయించాడు. దీని తరువాత తనకు పరిచయం వున్న మైలార్‌దేవుపల్లి దుర్గానగర్‌కు చెందిన సందీప్ (34)తో పాటు ముంబాయికి చెందిన రాహుల్‌తో కలిసి ఈ గోల్‌మాల్ వ్యాపారం నిర్వహించసాగాడు. ఈ బెట్టింగ్ కోసం కపిల్ సోలంకి లక్ష్99.కం, లక్ష్ ఎక్స్‌సిహెచ్.కం, డైమండ్ ఎక్స్‌సిహెచ్.కం అనే అప్లికేషన్లను వాడుతున్నాడు. ఇదే సమయంలో నగరంలో తనకు తెలిసిన ఫంటర్లు, ఇతరులతో కలిసి వారికి యూజర్ ఐడి ఇస్తూ అన్ని రకాల క్రికెట్ మ్యాచ్‌లను ఆన్‌లైన్ ద్వారా పందెం కాయసాగాడు. కాగా కపిల్ సోలంకి వ్యవహారంపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలోని పోలీసు బృందం, సుల్తాన్ బజార్ పోలీసులతో కలిసి కోఠిలో ఆదివారంరాత్రి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సోలంకితో పాటు సందీప్ పట్టుబడ్డారు. వీరి నుంచి రూ. ఐదులక్షల 91 వేల 820 నగదు, రెండు సెల్‌ఫోన్లను జప్తుచేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణకు సుల్తాన్‌బజార్ పోలీసులకు అప్పగించారు.

# కుమ్మక్కయిన చీకోటి ప్రవీణ్, టిఆర్ఎస్ నేతలు

### ఆధారాలను బయటపెట్టిన ఎఐసిసి జాతీయ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కాసినో విషయంలో టిఆర్‌ఎస్ పెద్దల పాత్రపై సిఎం కెసిఆర్ స్పందించాలని, నిజాయితీని నిరూపించుకోవాలని ఎఐసిసి జాతీయ అధికార ప్రతినిధి దాసోజుశ్రవణ్ సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డారు. చీకోటి వ్యవహారంపై పక్షపాతం లేకుండా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈడి అధికారులు బ్యాంక్ లాకర్లను స్వాధీనం చేసుకుని సమగ్రమైన విచారణ జరిపించాలన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలు కష్టాలు పడుతుంటే చికోటి ప్రజల సొమ్మును కాసినో ఆడుకుంటునాన్రన్నారు. మంత్రులు తలసాని, ఎర్రబెల్లి, మల్లారెడ్డి, టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల సంబంధాలపై ఎందుకు చర్యలు లేవని ప్రశ్నించారు. వారిని విచారణ జరిపించాలన్నారు. టిఆర్‌ఎస్ పెద్ద పాత్రపై కెసిఆర్ తక్షణమే స్పంచిందించాలని, సిబిఐతో విచారణ జరిపించాలన్నారు.



చేయని తప్పుకు సోనియాగాంధీని ఈడి విచారణ జరిపిస్తున్నారని, కానీ ఇంత పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరుగుతుంటే టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రుల పేర్లు వచ్చినా ఎందుకు విచారణ చేయడం లేదన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. చిట్టా దేవేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆలిండియా ఐఎన్‌టియుసి జనక్‌ప్రసాద్ దేశంలో ఉన్న 8 లక్షల ఆటోడ్రైవర్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్‌లో కెసిఆర్ ఆటో డ్రైవర్‌లకు ఇచ్చిన వాగ్దానాలను మరిచారు. ప్రభుత్వం, పోలీసులు ఆర్‌టిఏ దాడులు పెరిగిపోయాయన్నారు. ఆటోడ్రైవర్టల రెన్యువల్ సమస్యలు ఉన్నాయని, రూ.1000కోట్లతోన ప్రత్యేక నిధి ఇవ్వాలన్నారు. పెన్షన్ సౌకర్యంతో పాటు గౌరవం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత జీవితాలలో వెలుగులు నింపుతామని కెసిఆర్ మోసం చేశాడని, ఎన్నికలలో ప్రచారం కోసం వారిని వాడుకున్నారంటూ దాసోజు అన్నారు.

# దళిత బంధుకు నిధుల కొరత లేదు

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్



**హైదరాబాద్, అగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణలో దళిత బంధు పథకం అమలకు ఏ మాత్రం నిధుల కొరత లేదని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కె ఈశ్వర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో ఈ పథకం అమలుకు ఎటువంటి అనుమానాలకు తావు లేదన్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి 100 యూనిట్లకు సంబంధించి మొత్తం 11,500 పూర్తి కాగా, మిగిలిన 335 యూనిట్లకు నాలుగైదు రోజుల్లో గ్రౌండింగ్ పూర్తవుతుందని వివరించారు. నియోజక వర్గానికి 1,500యూనిట్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ త్వరలోనే మొదలవుతుందని చెప్పారు. అన్ని రంగాల్లోనూ అణగారిన ఎస్సీ వర్గాల జీవితాల్లో వెలుగు నింపేందుకు సీఎం కేసీఆర్ దళిత బంధును అమలు చేస్తున్నారన్నారు. ఇది విప్లవాత్మకమైన పథకమని, ఇటువంటి పథకం దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. రానున్న ఎనిమి దేళ్లలో తెలంగాణ వ్యాప్తంగా 17లక్షల ఎస్సీ కుటుంబాలకు ఈ పథకం అందుతుందని వెల్లడించారు.

# క్యాసినోపై ఇడి విచారణ

≫ సైదాబాద్‌కు చెందిన చీకోటి ప్రవీణ్, బోయిన్‌పల్లికి చెం దిన దాసరి మాధవరెడ్డి, వారి అనుచరుడు ట్రావెల్ ఏజెంట్ సంపత్ మరో ఇద్దరు స్నేహితులు రాకేష్, వెంకట్‌లను సోమవారం నాడు ఈడీ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. నగరంలోని బషీర్‌బాగ్‌లో గల ఈడీ కార్యాల యానికి ఉదయం 11 గంటల సమయంలో ప్రవీణ్, మాధవరెడ్డి సహా మిగతా ముగ్గురు హాజరయ్యారు. వీరిని రాత్రి పది గంటల వరకు ఈడీ అధికారులు విచారించారు. ప్రవీణ్ తదితరులకు సహాయంచేసేందుకు న్యాయవాదులు కూడా వెంటవున్నారు. ఈ విచారణకు ఈడీ జాయింట్ డైరక్టర్ అభిషేక్ గోయల్ నాయకత్వం వహించారు. ఈడీ అధికారులు ప్రవీణ్, మాధవరెడ్డి సహా మిగ తా ముగ్గురి నుంచి వివరాలు రాబట్టినట్లు తెలిసింది.మరో వైపు విచారణ సమయంలో ప్రవీణ్, మాధవరెడ్డిలతో పాటు మిగతా ముగ్గురు తమ బ్యాంకు స్టేట్‌మెంట్స్‌ను ఈడీ అధికారులకు అందజేశారు. దీంతో పాటు క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా జరిగిన లావాదేవీలను కూడా అందించారు.

**ఈడీ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు...ప్రవీణ్, మాధవరెడ్డి సన్నిహితుల ఫోన్లు స్విచాఫ్:** ఇదిలావుండగా క్యాసినో వ్యవహారంలో చీకోటి ప్రవీణ్, మాధవరెడ్డి తదితరుల విచారణ సందర్భంగా ఈడీ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. విచారణ సమయంలో నోటీసులు అందుకున్న వారు మినహా ఇతరులను లోపలికి అనుమతించలేదు. ఈడీ కార్యాలయం వద్ద ప్రవీణ్, మాధవరెడ్డి సన్నిహితులు కొందరు వుండగా వారిని అక్కడి నుంచి దూరం పంపించి వేశారు. కాగా ఈ ఘటన తరువాత ప్రవీణ్, మాధవరెడ్డిల అనుచరులంతా సెల్‌ఫోన్లు స్విచాఫ్‌చేశారు. ఈ కేసులో ప్రవీణ్. మాధవరెడ్డిల సహా వా రి అనుచరులు ముగ్గురి విచారణ పూర్తయిన తరువాత హవాలా ఏజెంట్లు, క్యాసినోలకు హాజరైన వారిని, ఇందులో ఆడిపాడిన సినీ తారలను ఈడీ విచా రించే వీలుందని తెలుస్తోంది. దీని తరువాత ప్రవీణ్, మాధవరెడ్డిలకు సన్నిహి తంగా వుంటూ వారి వెంటే వున్న వారిని కూడా ఈడీ విచారించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ లె క్కన క్యాసినో వ్యవహారంలో ఈడీ విచారణ నాలుగైదు రోజుల పాటు కొనసాగే వీలుంది.

# సీతారామం సినీ టికెట్ల ధర ఖరారు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ నెల5వ తేదీన విడుదల కానున్న సీతారామం సినిమా టికెట్ల ధరలను ఖరారు చేశారు. తెలంగాణలో సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలిపి 150 రూపాయలు,మల్టీప్లెక్స్ థియేటర్లలో జీఎస్టీతో కలిపి 195 రూపా యలుగా నిర్ణయించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో సింగిల్ స్క్రీన్ థియోటర్లలో జీఎస్టీతో కలిపి 147 రూపాయలు, మల్టీప్లెక్స్ థియేటర్లలో 177 రూపాయలు జీఎస్టీతో కలపి ధరలను ఖరారు చేశారు. కాగా హను రాఘవపూడి దర్శకత్వంలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ హీరోగా సీతారామం సినిమాలో నటించారు. మృణాల్ ఠాకూర్, రష్మిక మందన్నా ఫి మేల్ లీడ్ పాత్రలను పోషిస్తున్నారు. వైజయంతి మూవీస్ సమర్పణలో స్వప్న సినిమాస్ బ్యానర్‌పై స్వప్నదత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో 5వ తేదీన థియేటర్లలో విడుదల కానుంది.

# ఈసెట్ పరీక్షకు 91 శాతం మంది హాజరు

## నేడు ప్రాథమిక కీ విడుదల: కన్వీనర్ విజయ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2022 సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఈసెట్-2022కి 91 శాతం మంది హాజరైనట్టు కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ పరీక్షను నిర్వహించారు. పరీక్షకు 10,331 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 9402 మంది హాజరైనట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రాథమిక కీని నేడు(మంగళవారం) సాయంత్రం 6 గంటలకు విడుదల చేయనున్నారు. అభ్యర్థులు తమఅభ్యంతరాలను 4వ తేది సాయంత్రం 6గంటల వరకు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని కన్వీనర్ తెలిపారు.

# నేడు పీజీఈసెట్-2022

## 19 సబ్జెక్టుల్లో అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్ష: కన్వీనర్ లక్ష్మీనారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్‌లో పీజీ అడ్మిషన్ల కోసం నిర్వహించే పీజీఈసెట్-2022 పరీక్ష నేడు(మంగళవారం) నిర్వహించనున్నారు. పరీక్షను రెండు సెషన్‌లలో నిర్వహిస్తున్నట్టు పీజీఈసెట్-2022 కన్వీనర్, ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు 14,933 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. పరీక్షను 12 ఆన్‌లైన్ సెంటర్లలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందులో 5 కేంద్రాల్లో హైదరాబాద్‌లో ఉండగా 7 కేంద్రాలు వరంగల్‌లో ఉన్నట్టు తెలిపారు.

### తెలుగు రాష్ట్రాల రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూ.సె) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 111.29 | 18,000 | 18,000 |
| నారాయణపూర్ | 37.64 | 36.80 | 20,000 | 11,770 |
| ఉజ్జయిని | 117.24 | 106.04 | 4,560 | 584 |
| జూరాల | 9.66 | 8.22 | 50,000 | 48,131 |
| తుంగభద్ర | 105.86 | 103.70 | 43,547 | 39,852 |
| శ్రీశైలం | 215.81 | 195.66 | 1,20,754 | 31,784 |
| నాగార్జునసాగర్ | 312.05 | 225.24 | 21,046 | 6,828 |
| మూసి | 4.46 | 2.82 | 4,468 | 3,858 |
| పులిచింతల | 45.77 | 39.27 | 6,539 | 10,400 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 95.11 | 9,399 | 12,235 |
| సింగూరు | 29.91 | 28.38 | 3,836 | 2,872 |
| నిజాంసాగర్ | 17.80 | 16.16 | 6,500 | 6,500 |
| శ్రీరామసాగర్ | 90.31 | 75.47 | 24,720 | 24,154 |
| మధ్యమానేరు | 27.50 | 20.41 | 6,084 | 9,859 |
| దిగువ మానేరు | 24.07 | 20.03 | 4,521 | 2,789 |
| కడెం | 7.60 | 3.26 | 2,627 | 3,618 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 14.34 | 97,276 | 1,18,331 |

# మెదక్ రైల్వే రేక్ పాయింట్ ప్రారంభం

## మెదక్ ప్రాంత వాసుల చిరకాల వాంఛ నెరవేరింది: మంత్రులు హరీష్‌రావు, నిరంజన్ రెడ్డి



సోమవారం రేక్ పాయింట్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు హరీష్‌రావు, నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి తదితర నాయకులు

**మెదక్, ప్రభాతవార్త ప్రతినిధి:** మెదక్ ప్రాంత వాసుల చిరకాల వాంఛ నెరవేర్చిన ఘనత కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వానిదే అని మంత్రులు హరీష్‌రావు, నిరంజన్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మెదక్ రైల్వే స్టేషన్‌లో రైల్వే రేక్ పాయింట్‌ను మంత్రులు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ లో ఎరువుల నూతన రేక్ పాయింట్ ప్రారంభం అనేది చాలా గొప్ప విషయమని, ఈ ప్రాంత వాసులు ఎన్నో ఏళ్ల నుండి కళ గంటున్న కళ నెరవేర్చడం ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమైందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిలు అన్నారు. మెదక్ పట్టణానికి రైలు వచ్చిందంటే రాష్ట్ర ప్రభుత్వ వాటా 100 కోట్ల రూపాయలు తొందరగా చెల్లించి త్వరితగతిన పూర్తి చేసుకున్నామని ఈ సందర్భంగా ఆయన సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గతంలో ఎరువుల కావలన్నా, మెదక్ ప్రాంతంలో పండిన వరి పంటను ప్రతి సంవత్సరం సనత్‌నగర్‌లోని ఎఫ్‌సీఐకి తరలించాల్సి వచ్చేదని, ఎరువులు తీసుకురావడం, బియ్యాన్ని సనత్ నగర్‌కు తరలించడానికి రెండూ కూడా మెదక్‌లోని రేక్ పాయింట్ నుండి అతి సులువుగాఎగుమతులు, దిగుమతులు చేసుకోవచ్చన్నారు. మెదక్‌లో నిర్మించిన రేక్ పాయింట్ వల్ల మెదక్, సిద్ధిపేట ప్రాంత ప్రజలకు, రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రేక్ పాయింట్ వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విధంగా సింగూర్ జలాలు మెదక్ జిల్లా వాసులకే దక్కుతున్నాయన్నారు. అలాగే వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లా వాసులకు ఈ రోజు ఎంతో శుభ దినమని, దశాబ్దాల తరబడి ఎదురుచూస్తున్న ఈ ప్రాంత వాసుల కోరిన నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిల ప్రత్యేక చొరవ వలనే అని, రైల్వే లైన్‌తో పాటు రేక్ పాయింట్‌ను కూడా ఒకేసారి ప్రారంభించుకోవడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. గూడ్స్ రైళ్లు రావడం వల్ల వ్యవసాయ ఉత్పత్తులతో పాటు ఇతర వ్యాపార లావాదేవీలు కూడా పెరుగుతాయని, దాంతో ఈ ప్రాంతం పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. దేశంలోనే రైతులకు ఎక్కువ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వం, టీఆర్ఎస్ ప్రభుత్వం అని, ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని అన్నారు. ఇక్కడ రేక్ పాయింట్ ఏర్పాటుతో సనత్‌నగర్‌లోని ఎఫ్‌సీఐలో బియ్యం నిల్వ చేసి ఇతర రాష్ట్రాలకు పంపే బదులు రైల్వే రేక్ పాయింట్ ప్రక్కన పెద్ద పెద్ద గోదాంలు నిర్మిస్తే మెదక్ నుండే దేశంలోని వివిధ రాష్ట్రాలకు బియ్యం పంపిణీ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మాదేవేం దర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఫారుక్ హుస్సేన్, యాదవరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ర్యాకల హేమలత, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, కలెక్టర్ హరీష్, అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్యరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి తదితరులు పాల్గొన్నారు.

# షూటింగ్‌ల బంద్ అంతంత మాత్రమే

## కొనసాగుతున్న స్టార్ హీరోల చిత్రీకరణ

## బంద్‌పై ఫిల్మ్ ఛాంబర్ నుండి ఫెడరేషన్‌కు అందని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** చిత్ర నిర్మాణ వ్యయాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ తెలుగు రాష్ట్రాల్లో చేపట్టిన సినిమా షూటింగ్‌ల బంద్ అంతంత మాత్రంగానే జరుగుతోంది. ఫిల్మ్ ఛాంబర్ నిర్ణయానికి వ్యతిరేకంగా పలువురు నిర్మాతలు తొలి రోజు సోమవారం షూటింగ్‌లను కొనసాగిస్తున్నారు. తెలుగు సినిమా షూటింగ్‌ల బంద్‌పై గందరగోళం ఏర్పడడంతో పలు చిత్రీకరణలకు అంతరాయం లేకుండా జరుగుతున్నాయి. ప్రస్తుతం తెలుగుతో పాటు, తమిళ, కన్నడ సినిమాల చిత్రీకరణలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో దాదాపు 20కు పైగా సినిమాలకు సంబంధించిన షూటింగ్‌లు జరుగుతున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా చిత్రీకరణలు జరుగుతున్న వాటిల్లో ప్రధానంగా స్టార్ హీరోల సినిమాలు ఉండడం విశేషం. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో విజయ్ 'వారసుడ్ను, సితార ఎంటర్ట్రైన్మెంట్‌లో ధనుష్ 'సార్ష షూటింగ్‌లు జరుగుతున్నాయి. షూటింగ్‌లను బంద్ చేయాలని ఫిల్మ్ ఛాంబర్ నుండి ఫిల్మ్ ఫెడరేషన్‌కు నోటీసు అందకపోవడంతో ఈ గందరగోళం ఏర్పడింది. సినిమా షూటింగ్‌ల బంద్ సమాచారం ఫెడరేషన్‌కు లేఖ అందకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ క్రమంలో బంద్ చేయాలనే నోటీసు అందకపోగా, దీనిపై స్పష్టత లేకపోవడంతో ఫెడరేషన్‌కు చెందిన వర్కర్స్ అంతా సినిమా చిత్రీకరణలకు వెళ్లిపోయారు. బంద్‌పై ఫిల్మ్ ఛాంబర్ నుండి అధికారికంగా లేఖ అందితేనే బంద్‌కు సహకరిస్తామని చిత్ర పరిశ్రమకు చెందిన కార్మికులు స్పష్టం చేస్తున్నారు. కాగా ప్రొడ్యూసర్స్ గిల్డ్ నిర్ణయానికి తెలుగు ఫిల్మ్ ఫెడరేషన్ కూడా పూర్తి మద్దతు ఇవ్వడంతో నిర్మాణంలో ఉన్న పెద్ద, చిన్న సినిమాలు దాదాపు 30 వరకూ నిలిచిపోతాయని భావించారు. అయితే కొన్ని సినిమాలు జరగడంతో చిత్ర పరిశ్రమలో చర్చనీయాం శంగా మారింది. కాగా చిత్ర నిర్మాణ వ్యయం, ఓటీటీ, టికెట్ల ధరల తగ్గింపు తదతర అంశాలపై తెలుగు సినిమా ప్రొడ్యూసర్స్ గిల్డ్ అగస్టు 1వ తేదీ నుండి షూటింగ్‌లను బంద్ చేయాలని నిర్ణయించింది. సినిమా టికెట్ ధర సామాన్యులకు అందుబాటులో ఉంచాలని, నగరాలు, పట్టణాల్లోని సాధారణ థియోటర్లు, సి క్లాస్ సెంటర్లలలో టికెట్ ధరలు 100 రూపాయలు, 70 రూపాయల జీఎస్టీతో కలిపి ఉంచాలని, మల్టీప్లెక్స్‌లో జీఎస్టీతో కలిపి 125 రూపాయలు, మీడియం బడ్జెట్, మీడియం హీరో సినిమాలకు టికెట్ ధర నగరాలు, పట్టణాల్లో 100 రూపాయలుతోపాటు, జీఎస్టీ కలిపి ఉండాలని, అదే సి సెంటర్లలో 100 రూపాయలు జీఎస్టీతో కలిపి ఉండాలని, మల్టీప్లెక్స్‌లో అత్యధికంగా 150 రూపాయలు, జీఎస్టీతో మాత్రమే ఉండాలని గిల్డ్‌కు చెందిన నిర్మాతలు ప్రతిపాదిస్తున్నారు. అలాగే భారీ బడ్జెట్ చిత్రాలను 10 వారాల తర్వాతే ఓటీటీకి ఇవ్వాలి. పరిమిత బడ్జెట్‌లో తెరకెక్కిన చిత్రాలు 4వారాల తర్వాత ఓటీటీకి ఇవ్వవచ్చు. 6 కోట్ల రూపాయల లోపు బడ్జెట్ చిత్రాలపై ఫెడరేషన్‌తో చర్చించాక తుది నిర్ణయం తీసుకోవాలి. సినిమా ప్రదర్శనకు వీపీఎఫ్ (వర్చువల్ ప్రింట్ ఫీజు) చార్జీలు ఎగ్జిబిటర్లే చెల్లించాలి, నిర్మాతలను తప్పుదోవ పట్టిస్తున్న మేనేజర్ల వ్యవస్థ రద్దు, సమయ పాలన ఖచ్చితంగా అమలు చేయడం, తమ సహాయకులకు వసతి, ఇతర సౌకర్యాలు కావాలని నటులెవరూ డిమాండ్ చేయడానికి వీలులేదని, వాళ్ల పారితోషికం నుంచే సహాయకులకు చెల్లింపులు జరుపు కోవాలని అంటున్నారు.

**అందరూ షూటింగ్‌లు ఆపాల్సిందే: నిర్మాత నట్టికుమార్**

నిర్మాతల గిల్డ్ తీసుకున్న నిర్ణయం ప్రకారం అందరూ సినిమా షూటింగ్‌లను ఆపాల్సిందేనని నిర్మాత నట్టి కుమార్ స్పష్టం చేశారు. షూటింగ్‌లు నిలుపుదల చేయక పోయినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిత్ర పరిశ్రమలో సమస్యలను పరిష్కరింప చేసే దిశగానే షూటింగ్‌ల బంద్‌న ప్రొడ్యూసర్స్ గిల్డ్ నిర్ణయించిందని, దీనికి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కూడా పూర్తి మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కానీ నేడు బైలింగ్వేల్ సిని మాల చిత్రీకరణలు జరుగుతున్నాయన్నారు. ఈ విధంగా దాదాపు 16 సినిమాలకు సంబంధించి షూటింగ్‌లు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటికి పనిచేసేది తెలుగు సాంకేతిక నిపుణులు, వర్కర్స్ కాబట్టి అందరూ చిత్రీకరణలు ఆపాల్సిందేనని తేల్చిచెప్పారు. నిర్మాత దిల్‌రాజు తాను చెప్పిన విషయానికి కట్టుబడి ఉండాలన్నారు. తెలుగు ఫిల్మ్‌ఛాంబర్ నుండి బంద్‌పై అధికారిక లేఖరానుందని తెలిపారు. చిత్రపరిశ్రమ అందరూ ఫిల్మ్‌ఛాంబర్ నిర్ణయానికి కట్టుబడి వ్యవహ రించాలని పేర్కొన్నారు.

# నగరంలో కాల్పుల కలకలం

≫ నుంచి తుపాకీతో కాల్పులు జరిపడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మాదాపూర్ పోలీస్‌స్టేషన్ సమీపంలోగల నీరూస్ జంక్షన్‌వద్ద సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకున్న ఈఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈఘటనకు సంబంధించి బాలానగర్ డిసిపి సందీప్‌రావు తెలిపిన ప్రకారం వివరాలు ఇలావున్నాయి. పాతబస్తీలో నివాసముండే ఇస్మాయిల్(39),ముజాహిద్ అలియాస్ ముజ్జు ఇద్దరూ వేర్వేరు నేరాల నేపథ్యంలో జైలుకు వెళ్లగా జైల్లోనే వీరిద్దరికీ పరిచయం ఏర్పడింది. జైలునుంచి బయటకు వచ్చిన తర్వాత సన్నిహితంగా ఉంటున్న ఇద్దరూ కలిసి రియలెస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. గండిమైసమ్మ ప్రాంతంలోని 250 గజాల ప్లాటుతోపాటు జహీరాబాద్‌లో మూడెకరాల స్థలం విషయమై వీరిద్దరి మధ్య వివాదం ఏర్పడింది. ముజాహిద్ అనుచరుడైన జిలానీ పేరుపై జహీరాబాద్‌లోని స్థలాన్ని ఇస్మాయిల్ రిజిస్ట్రేషన్ చేయించగా అనంతరం జిలాని ఇస్మాయిల్ మాట వినడం లేదు. అతనికి ముజాహిద్ అండగా ఉండడంతో వివాదం ముదిరింది. ఈవిషయమై గతంలో పలుమార్లు ఇద్దరూ తమ అనుచరులతో కలిసి చర్చించుకున్నా వివాదం సమసిపోలేదు. ఈ నేపథ్యంలోనే మరోమారు ఈవిషయమై చర్చించుకొని పరిష్కరించుకోవాలనుకున్న ఇరువురూ తమ అనుచరులతో ఆదివారం సాయంత్రం పది గంటలకు మాసబ్‌ట్యాంక్‌లో కలిశారు. అక్కడి నుంచి బంజారాహిల్స్, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో తిరుగుతూ రాత్రి ఒంటిగంట ప్రాంతంలో మాదా పూర్ జుబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ల సరిహద్దులోవున్న నీరూస్ జంక్షన్‌కు చేరుకున్నారు. చాలాసేపు వారి మధ్య వాదనలు జరుగగా అకస్మాత్తుగా తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో ముజా హిద్దీన్ అతని అనుచరుడు జిలానీ కలిసి రెండు తుపాకులతో ఇస్మాయిల్‌పై కాల్పులు జరిపారు. ఆరు రౌండ్ల కాల్పులు జరపడంతో ఇస్మాయిల్ అక్కడే కుప్పకూలాడు. అక్కడేవున్న ఇస్మాయిల్ స్నేహితుడు జహాంగీర్ అడ్డుకోవడానికి యత్నించగా అతనికి సైతం గాయాలయ్యాయి. అనంతరం ముజాహిద్ తన అనుచరులతో అక్కడి నుంచి పరారయ్యాడు. అప్పటికే ఇస్మాయిల్ కొనవూపిరిలో ఉండగా అతని అనుచరులు ఉస్మానియా అసుపత్రికి తరలించడంతో అప్పటికే అతను మృతిచెందాడు. ఈఘటనలో గాయపడ్డ జహంగీర్ ఆరోగ్యం నిలకడగా వుందని వైద్యులు తెలిపారు. కాల్పుల సమాచారమందుకున్న మాదాపూర్ ఇన్‌స్పె క్టర్ రవీంద్రప్రసాద్ ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు. అనం తరం ఘటనా స్థలానికి చేరుకున్న బాలానగర్ డిసిపి సందీప్‌రావు కాల్పులకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. జాగిలాలు, క్లూస్‌టీమ్‌ల సహాయంతో ఆధారాలను సేకరించారు.

**అతి దగ్గరినుంచి కాల్పులు జరిపారు:జహాంగీర్**

ముజాహిద్, జిలానీలు కలిసి అతి తగ్గర నుంచి ఇస్మాయిల్‌పై కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షి, ఈఘటనలో గాయపడ్డ జహాంగీర్ మీడియాకు తెలిపాడు. అడ్డుకునేందుకు యత్నించిన తనకూ గాయాలయ్యాయన్నారు. ఆరు రౌండ్ల కాల్పులు జరుపగా రెండు బుల్లెట్లు ఇస్మాఇయల్ తలలోకి దూసుకుపోయాయని దీంతో కిందపడిపోయిన అతన్ని హుటాహుటీన ఉస్మానియా అసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడని తెలిపారు. చర్చలతో వివాదం సమసిపోతుందని తాను భావించానని, అకస్మాత్తుగా జిలాని తుపాకీతో కాల్చాడని ఆవెంటే ముజాహిద్ సైతం కాల్పులు జరిపాడన్నారు.

**నాలుగు బృందాలు ఏర్పాటు**

హైటెక్‌సిటీ మాదాపూర్‌లో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న కాల్పుల ఘటన వ్యక్తి హత్యకు దారితీయడంతో సైబరాబాద్ పోలీసులు కేసును చేధించేందుకు ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. ప్రతినిత్యం విఐపిలు పర్యటించే హైసెక్యూర్ జోన్‌లో తుపాకి కాల్పుల ఘటన చోటుచేసుకోవడంతో దీన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ ర్యాంకుగల నలుగురు అధికారులతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని బాలానగర్ డిసిపి సందీప్‌రావు మీడియాకు తెలిపారు. నిందితులు మాజాహిద్, జిలాని వాడిన రెండు తుపాకులు దేశీయంగాతయారైనవేనని బుల్లెట్ల ఆధారంగా గుర్తించామన్నారు. అయితే రెండు నాటు తుపాకులకు లైసెన్సు లేదన్నారు. మృతిచెందిన ఇస్మాయిల్‌తోపాటు నిందితుడు ముజాహిద్‌పై గతంలో పలు నేరాలపై కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు.

**పోలీసుల అదుపులో నిందితులు**

మాదాపూర్ నీరూస్ కూడలిలో తమ ప్రత్యర్థిపై కాల్పులు జరిపి పరారైన ముజాహిద్,జిలానీలను సోమవారం సాయంత్రం పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిసింది. వీరికితుపాకులు ఎక్కడినుంచి వచ్చాయి, వీరు గతంలో ఇంకా ఏనేరాలకు పాల్పడ్డారన్న విషయమై విచారణ జరుపుతున్నారని సమాచారం అయితే ఈవిషయాన్ని మాదాపూర్ పోలీసులు ఇంకా నిర్ధారించలేదు.

# రోగులకు చిరుధాన్యాలతో చేసిన పోషకాహారాన్ని అందిస్తున్న అపోలో హెల్త్ సిటీ: ప్రారంభించిన డాక్టర్ సంగీతా రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రోగులకు చిరుధాన్యాలతో చేసిన పోషకాహారాన్ని అందిస్తున్న భారతదేశపు మొట్టమొదటి ఆసుపత్రిగా అపోల్ హెల్త్ సిటీ నిలిచింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు అపోలో ఆసుపత్రి జాయింట్ మేనేజింగ్ డైరక్టర్ సంగీతా రెడ్డిని ఐటన్యూ ట్రిహబ్ సీఈవో డాక్టర్ దయాకరరావు అభినందించి సత్కరించారు. హైదరాబాద్‌లోని జొన్నలు మరియు ఇతర తృణధాన్యాలకు సంబంధించిన పరిశోధనా సంస్థ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్(ఐసీఏఆర్-ఐఐఎంఆర్) హాస్పిటల్స్ లో రోగులు తృణధాన్యాల వినియోగాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఐసీఏఆర్-ఐఐఎంఆర్ న్యూట్రిహబ్ కార్యక్రమాన్ని ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించినందున ఇది అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. న్యూట్రిహబ్, ఐసీఏఆర్-ఐఐఎంఆర్ డాక్టర్ బి దయాకరరావు, అపోలో ఆసుపత్రి గ్రూప్స్ జేఎండీ డాక్టర్ సంగీతారెడ్డిని సత్కరించారు. అపోలో హాస్పిటల్స్ గ్రూప్, జూబ్లీహిల్స్‌లోని అపోలో హెల్త్‌సిటీ రోగులకు ఇప్పుడు సూపర్ ఫుడ్ మిల్లెట్‌ను చురుకుగా అందిస్తున్న భారతదేశంలోని మొట్టమొదటి హాస్పిటల్‌గా గుర్తింపు అందుకుంది. ఈ సందర్భంగా సంగీతారెడ్డి మాట్లాడుతూ మిల్లెట్ సాగు మరియు వినియోగం పర్యావరణ మరియు ఆరోగ్యదృక్కోణం నుంచి ప్రతి ఒక్కరికీ ప్రయోజనం కలిగిస్తుందన్నారు. తృణధాన్యాలను పండిచడంఅనేది పర్యావరణ అనుకూలమైందన్నారు. వాటిని పండించడానికి వర్షపు నీరు సరిపోతుందన్నారు. కాబట్టి నీటి వనరులు కూడా ఎక్కువగా అవసరం ఉండదన్నారు. వాటి సాగుకు ఎరువులు మరియు పురుగు మందులు అవసరం లేదన్నారు. సాగు చేయడానికి మరియు గణనీయమైన లాభాలను ఆర్జించడానికి చవకైనవన్నారు. అన్నింటికి మించి చాలా ఆరోగ్యకరమైనవని అన్నారు. ప్రస్తుత తరం పడుతున్న అనేక జీవనశైలి వ్యాధులకు దివ్య ఔషధమన్నారు. అపోలో హాస్పిటల్స్ అన్నింటిలోనూ సూపర్ ఫుడ్ మిల్లెట్ డైట్‌ని పేషంట్లలో బాగా ప్రాచుర్యంలోకి తీసుకువస్తుందన్నారు.

# రూ.400 కోట్లతో కోహెడ మార్కెట్

## మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఆసియాలోనే అత్యంత పెద్దదిగా కోహెడ మార్కెట్‌ను నిర్మించనున్నట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి చెప్పారు. ఇందుకుగాను 400 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఢిల్లీలోని అజాద్‌పూర్, ముంబాయిలోని వాసి, గుజరాత్‌లోని రాజ్‌కోటన మార్కెట్ల లేఅవుట్ నమూనా మాదిరిగా కోహెడ మార్కెట్‌ను నిర్మించ తలపెట్టినట్లు వివరించారు. 178 ఎకరాల్లో నిర్మించ తలపెట్టిన కోహెడ మార్కెట్ స్థలంలో 41.57 ఎకరాల్లో షెడ్లు, 39.70 ఎకరాల్లో కోల్డ్ స్టోరేజీలు, 39.70 ఎకరాల్లో 681కమిషన్ ఏజెంట్ల దుకాణాలు, రహదారులు, పార్కింగ్ తదితర సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్, అంతర్జాతీయ విమానాశ్రయం, రీజినల్ రింగ్ రోడ్ దగ్గరగా ఉండడంతో కోహెడ మార్కెట్‌కు ప్రాధాన్యత సంతరించుకోనుందని పేర్కొన్నారు. ఈ సమా వేశంలో వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# శీలానికి వెలకట్టిన గ్రామపెద్దలు

## పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలి

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా నిజాంపేట మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన ఓ దళిత యువతిపై ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో అదే సామాజిక వర్గానికి చెందిన దళితుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయమైన బాధిత బాధితురాలు ఆదివారం సాయంత్రం నిజాంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. దీంతో నిజాంపేట పోలీసులు అత్యాచారానికి పాల్పడిన పాపిబాబును తీసుకొచ్చి విచారించగా తాను మహిళపై అత్యాచారం చేసినట్లు ఒప్పుకున్నాడు. అయితే ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు కావడంతో నార్లాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది కుల పెద్దలు అదే రోజు సాయంత్రం పోలీస్‌స్టేషన్ వచ్చి గ్రామంలో మాట్లాడుకుంటామని ఎస్సైకి చెప్పడంతో పోలీసులు బాధితురాలిని, అత్యాచారానికి ఒడిగట్టిన పాపి బాబును వారి వెంటన పంపించేశారు. కాగా కుల పెద్దలు సోమవారం పంచాయతీ వివరించి అత్యాచారానికి గురైన బాధితురాలు శీలానికి 60వేల రూపాయాలు వెలకట్టారు. అందులో నుంచి మొదటి విడతగా 30 వేల రూపాయలను బాధితురాలికి అందజేశారు. మరో 30 వేల రూపాయలు తర్వాత ఇస్తామని అన్నారు. అంతేకాకుండా కులపెద్దలు అందరూ కలిసి తీర్పు చెప్పరాని దీనికి కట్టుబడి ఉండాలని బాధితురాలికి హుకుం జారీ చేశారు. అయితే అత్యాచారం జరిగిన విషయంలో తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని నిజాంపేట ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు పోలీస్‌స్టేషన్‌కు వచ్చినమాట వాస్తవమేనని ఈ విషయంలో తమకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ఇవ్వలేదన్నారు. నిందితుడిని మాత్రం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించినట్లు తెలిపారు.

# తగ్గిన చికెన్ ధరలు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణలో చికెన్ ధరలు తగ్గాయి. మొన్నటి వరకూ చికెన్ కిలో 280 రూపాయల వరకూ ఉండగా, ఇప్పుడది 180 రూపాయలు 200 రూపాయల వరకూ ధర పలుకుతోంది. వేసవి కాలంలో వేడికి కోళ్లు చనిపోవడం, ఉత్పత్తి తగ్గడంతో చికెన్ ధరలు భారీగా పెరిగాయి. అయితే వర్షాకాలం కావడంతో వాతావరణం మరి కోళ్ల ఫారాలు కళకళలాడుతున్నాయి. దీనికితగినట్లుగా ప్రస్తుతం శ్రావణ మాసం రావడంతో పూజలు వంటి కారణాలతో చికెన్ వినియోగం తగ్గింది. ఈ విధంగా అమ్మకాలు తగ్గడంతో చికెన్‌ధరల్లో కూడా తగ్గుదల చోటు చేసుకుందని వ్యా పారవర్గాలు చెబుతున్నాయి. సాధారణంగా ప్రతీ ఏడాదీ శ్రావణ మాసంలో చికెన్ అమ్మకాలు దాదాపు 35 శాతం వరకూ తగ్గుతాయని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు చికెన్ ధరలు తగ్గాయని వెల్లడిస్తున్నారు.



# సాంగ్ షూటింగ్ కంప్లీట్

మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం 'గాడ్‌ఫాదర్'..ఫస్ట్‌లుక్, టీజర్‌కు అభిమానులు, ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది.. ఇటీవల చిరంజీవి అంతర్జాలాన్ని షేక్‌చేసిన సాంగ్‌షూట్ నుంచి ఫొటోను పంచుకున్నారు. చిరంజీవితోపాటు బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్‌ఖాన్ కూడ ఇందులో నటిస్తున్నారు. వీరిద్దరూ కలిసి చేసిన సాంగ్ షూటింగ్ పూర్తయిందని తెలిసింది.. ఈ పాటకు ప్రభుదేవా కొరియోగ్రఫీ అందించారు. సంగీత సంచలనం థమన్ సంగీతం అందించారు.. మెగాస్టార్, బాలీవుడ్ స్టార్ హీరో ఇద్దరి స్టెప్పులనుచూసి థియేటర్లు దద్దరిల్లిపోవటం ఖాయంగా తెలుస్తోంది.. ఈచిత్రంలో నయనతార, సత్యదేవ్, సునీల్ తదితరులు నటిస్తున్నారు.. కొణిదెల ప్రొడక్షన్స్ కంపెనీ,సూపర్‌గుడ్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తు



# ఈవెంట్ కోసం బాలయ్య

నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా రాబోతున్న చిత్రం 'బింబిసార'..చారిత్రాత్మక కథాంశంతో ప్రేక్షకుల చెంతకు తీసుకురావటానికి మేకర్స్ భారీ సన్నాహాలు చేస్తున్నారు.. కళ్యాణ్‌రామ్ స్వయంగా నిర్మిస్తున్నారు. ఫాంటసీ డ్రామాగా తెరకెక్కుతున్న ఈచిత్రం ఆగస్టు 5న థియేటర్లలో విడుదల కానుంది.. కాగా ఇటీవల యంగ్ టైగర్ ఎన్టీఆర్ ముఖ్యఅతిథిగాప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించిన విషయం విదితమే.. కాగా తాజా సమాచారం ప్రకారం ఈచిత్రం థియేట్రికల్ రిలీజ్‌కు ముందు మరొక భారీ ఈవెంట్‌ను మేకర్స్ ప్లాన్‌చేస్తున్నట్టు తెలిసింది.. నటసింహ నందమూరి బాలకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని సమాచారం. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన రాబోతోందని తెలుస్తోంది..

# అందమైన ప్రేమ

**మరో బ్యూటిఫుల్ పిక్‌ను షేర్‌చేసిన నమ్రత**

'సరిలేరు నీకెవ్వరు' చిత్రంతో బ్లాక్‌బస్టర్ అందుకున్న సూపర్‌స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం ఫ్యామిలీతో స్విట్జర్లాండ్‌లో విహారయాత్రను ఎంజాయ్ చేస్తున్నారు.. కాగా తాజాగా సోమవారం మహేష్



భార్య నమ్రత తన ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్ ద్వారా మరొక అందమైన ఫొటోను షేర్‌చేశారు.. మహేష్‌తో తను ఉన్న ఫొటోను అభిమానులతో పంచుకున్నారు.. ఈ ఫొటోలో మహేష్ భార్య నమ్రతను కౌగిలించుకుని కన్పిస్తు న్నారు.. సెయింట్ మోర్టిజ్ ఇది.. నథింగ్ కంపేర్ టు యూ.. అంటూ క్యాప్షన్ కూడ పెట్టారామె.. ఈ ఫొటో ఇపుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.. కెరీర్ పరంగా చూస్తూ మహేష్ త్వరలో త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తన ఎస్ఎస్ఎంబి 28 సెట్‌లో జాయిన్ కాబోతున్నారు. ఈ చిత్రంలో మహేష్ సరసన పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది..

# మెగాస్టార్‌ను కలిసిన 'లైగర్' టీం

పాన్‌ఇండియా స్టార్ విజయ్ దేవరకొండ, సౌత్‌బ్రేకింగ్ డైరెక్టర్ పూరిజగన్నాధ్ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్నచిత్రం లైగర్... దిగ్రేట్ మైక్‌టైసన్ ఈచిత్రంతో ఇండియన్ సినిమాలో అరంగేట్రం చేస్తున్నారు.. ఇటీవల విడుదలైన ట్రైలర్, రెండు సింగిల్స్ సినిమాపై అంచనాలు పెంచేశాయి.. దేశం మొత్తం ఎదురుచూస్తున్న ఈచిత్రానికి సంబంధించి ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. ఇటీవల ఈచిత్రం టీం ముంబైలోని ఓ మాల్‌కు వెళ్లారు.. బాలీవుడ్ ప్రెస్, ట్రేడ్‌ను ఆశ్చర్యపరిచేలా



ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యారు.తాజాగా మెగాస్టార్ చిరంజీవి 'గాడ్‌ఫాదర్' సెట్‌ను లైగర్ టీం సందర్శించింది.. అక్కడ వేసిన ప్రత్యేక సెట్‌లో గాడ్‌ఫాదర్ టీం, చిరంజీవి సల్మాన్‌ఖాన్‌లపై స్పెషల్‌సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు. తమ సినిమా కోసం ఇద్దరు సూపర్ స్టార్ల ఆశీస్సులు తీసుకుంది లైగర్ టీం.. పూరి కనెక్ట్స్, ధర్మ ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి. పూరిజగన్నాధ్, చార్మీకౌర్, కరణ్‌జోహార్, అపూర్వ మెహతా సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.. హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 25న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది..

# విశాఖతీరంలో 'సీతారామం' వేడుక

దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ జంటగా వైజయంతీ మూవీస్ సమర్పనలో స్వప్న సినిమా పతాకంపై అశ్వినీదత్ నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం సీతా రామం'. రష్మిక మందన్న కీలకపాత్రలో నటిస్తోంది.. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 5న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా యూనిట్ విశాఖ తీరంలో గ్రాండ్ ఈవెంట్‌ను



నిర్వహించింది.. దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, ప్రేక్షకుల గొప్పప్రేమను పొందిన నేను అదృష్ట వంతుడిని అన్నారు. తెలుగు సినిమాలు చేస్తూనే ఉంటానని అన్నారు. సీతారామం అద్భుతమైన దృశ్యకావ్యమన్నారు. అందరూ థియేటర్లలో చూడాలని కోరారు. సుమంత్ మాట్లాడుతూ, గొప్ప టీంతో పనిచేయటం మర్చిపోలేని అనుభూతి అన్నారు. కార్యక్రమంలో మృణాల్ ఠాకూర్, తరుణ్ భాస్కర్ మాట్లాడారు. ఆగస్టు 5న ఈచిత్రం తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో ఏకకాలంలో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు.

# 'నటసింహ' పవర్‌ఫుల్ లుక్

సెన్సేషనల్ మూవీన 'అఖండ' విజయం తర్వాత నందమూరి నటసింహ నందమూరి బాలకృష్ణ తన తదుపరి 107 వ



చిత్రం చేస్తున్నారు.. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఈచిత్రం తెరకెక్కుతోంది.. క్రాక్ వంటి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తర్వాత గోపీచంద్ చేస్తున్న చిత్రం ఇదే కావటం విశేషం... ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఇప్పటికే బాలకృష్ణ లుక్‌ను విడుదల చేయగా అద్భుతమైన స్పందన వచ్చింది.. బాల య్య ఈచిత్రంతో మరో బ్లాక్‌బస్టర్ తను తన ఖాతాలో వేసుకున్నట్టే అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. కాగా దర్శకుడు గోపీచంద్ మలినేని ఇవాళ మరో ఫొటోను విడుదల చేశారు. తెల్లటి డ్రెస్‌లో, గుబురుగడ్డంతో..కళ్లకు స్టైలిష్ గ్లాసెస్ పెట్టుకుని సూపర్‌స్టైల్‌గా అభిమానుల మధ్య ఉన్న బాలయ్య కన్పిస్తున్నారు. ఈ పిక్‌తో మరోసారి ఎన్‌బికె 107పై సర్వత్రా చర్చ స్టార్ట య్యింది.. కాగా ఈసినిమాకు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ ఇవ్వండి అంటూ అభిమానులు కోరుతున్నారు.

# లాల్ సింగ్ చద్దా' థీమ్ పోస్టర్



మెగాస్టార్ చిరంజీవి సమర్పణ (తెలుగు)లో వయాకామ్ స్టూడియోస్, పారామౌంట్ పిక్చర్స్, అమీర్‌ఖాన్ ప్రొడక్షన్స్ పతాకంపై అమీర్‌ఖాన్, కరీనా కపూర్, అక్కినేని నాగచైతన్య నటీనటులుగా అద్వైత్ చందన్ దర్శకత్వంలో అమీర్‌ఖాన్, కిరణ్‌రావు, జ్యోతి దేశ్‌పాండే, అజిత్ అంధారే సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం లాల్ సింగ్ చద్దా...ఈసినిమాకోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తు న్నారు.. నాగచైతన్య బాలరాజుగా కీలకపాత్రలో అమీర్‌ఖాన్‌తో కలిసి సైనికుడిగా కన్పిస్తున్నారు.. తెలుగులో ఈసినిమాను గీతా ఆర్ట్స్ సంస్థ డిస్ట్రిబ్యూట్ చేస్తుండటం విశేషం... అన్నికార్య క్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రాన్ని తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఆగస్టు 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. తాజాగా ఈసినిమాకు సంబంధించి థీమ్ పోస్టర్‌ను విడుదల చేశారు.. మనం కథలోనేనా, కథే మనలోనా, ఏంటో ఈ విచిత్రం అనే పదాలుతో రూపొందిన ఈ పోస్టర్ ప్రేక్షకవర్గాల్లో ఆసక్తి రేపుతోంది.

# గొప్ప సినిమా చేసే అవకాశం ఇచ్చారు: దర్శకుడు వశిష్ట్


నందమూరి కళ్యాణ్‌రామ్ టైటిల్ పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం బింబిసార.. వశిష్ట్ దర్శకత్వంలోఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌పై హరికృష్ణ.కె ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 5న విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా దర్శకుడు వశిష్ట్ మీడియాతో మాట్లాడారు. కథంతా ఓ ఫార్మాట్‌లోకి వచ్చిన తర్వాత కళ్యాణ్‌గారికి మిమ్మల్ని ఓ సారి కలవాలని అనుకుంటున్నాను.. అంటూమెసేజ్ పంపాను.. పటాస్ సినిమా నుంచి ఆయనతో ట్రావెల్ ఉంది.. మెసేజ్ చూసుకున్న ఆయన కలిశారు.. నేను చెప్పిన పాయింట్ బాగా నచ్చింది..రెండు మూడు రోజుల్లో కలుద్దామని అన్నారు. అపుడు నిర్మాత హరిగారికి కథ నెరేట్ చేశాను.. ఆయనకు నచ్చింది. తర్వాత సినిమా ఎలా ముందుకెళ్లిందనేది అందరికీ తెలిసిందే.. తొలి సినిమాకు డైరెక్టు చేసినా నా సబ్జెక్టుపై నమ్మకం.. దాన్నే కళ్యాణ్‌గారు హరిగారు నమ్మారు. బింబిసార వంటి గొప్ప అవకాశాన్ని ఇచ్చారు.. వారు నాకు ఇచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకోకవటానికి ఎంత కష్టపడాలో అంతా కష్టపడ్డాను.. నాకు టీం కూడ బాగా సపోర్ట్‌చేసింది.. కెమెరామెన్ చోటాగారు, ఆర్ట్‌డైరెక్టర్ కిరణ్‌గారు, ఫైట్‌మాస్టర్‌ఇలా అందరి సపోర్ట్‌తో సినిమాను అనుకున్న సమయంలో పూర్తిచేయగలిగాం.. నాకు ముందు నుంచి డైరెక్షన్ అంటేనే ఇష్టం.. అయితే మధ్యలో ప్రేమలేఖ రాశా అనేసినిమాలో హీరోగా నటించాను.. అయితే ఆసినిమా రిలీజ్ కాలేదు. చివరకు నాకు వచ్చిన, నచ్చిన పని చేసుకోవటం ఉత్తమం అన్పించింది.. దాంతో మళ్లీ దర్శకత్వ శాఖ వైపు అడుగు వేశాను.. బింబిసారుడు అనే రాజు 500 సంవత్సరాలకు ముందు పరిపాలించిన రాజు. ఆయనకు సంబంధించిన వివరాలేవీ తెలియదు.. కాబట్టి నేను కొత్తగా నేర్చుకుంటూ దాన్ని తెరకెక్కించే ప్రయత్నం చేశాను.. ఓ రకంగా చెప్పాలంటే నేను ప్రతిరోజు టైమ్ ట్రావెల్ చేసినట్టు నాకు అన్పించేది.. బింబిసారుడికి సంబంధించిన త్రిగర్తల అనే సామ్రాజ్యాన్ని క్రియేట్ చేశాం.. కీరవాణిగారినే మ్యూజిక్ డైరెక్టర్ అనుకున్నాం.. అఇయతే ఆయన బిజీగా ఉన్నారు.. దీంతో ఆయన్ని కలవలేదు.. అపుడు చిరంతన్ భట్‌గారిని అనుకున్నాం.. ఎందుకంటే అప్పటికే ఆయన ఈ టైప్ ఆఫ్ మూవీ గౌతమీపుత్ర శాతకర్ణని చేసి ఉన్నారు. సీనియర్ ఎన్టీఆర్ నుంచి ఇప్పటిదాకా చాలా మంది హీరోలు రాజుల పాత్రల్లో మనల్ని అలరిం చారు.. వారికి దగ్గర పోలికల్లో మన సినిమాలో హీరోలుక్ ఉండకూడదని అన్పించింది.. ఆ సమయంలో మా డిజైనర్ రాము కొన్ని స్కెచెస్ ఇచ్చారు.. అందులో ఇప్పటి లుక్ అందరికీ నచ్చింది.సినిమాలో సిజికి ఎక్కువ ప్రాధాన్యం ఉంది.. దీంతో సినిమాకు సమయం పట్టింది.. బింబిసార చిత్రాన్ని రెండు భాగాలుగా చూపించ బోతున్నాం.. ఇందులో పాత్రలన్నింటికీ ప్రాధాన్యత ఉంటుంది.. కాబట్టి అన్నింటినీ ఓ సినిమా లోనే చూపించలేం.. కాబట్టి రెండు భాగాలు చేయాలని అనుకుం టున్నాం.. తదుపరి బింబిసార 2 ఉంటుంది. బింబిసారుడు అనే క్యారెక్టర్ ఓ సూపర్ మ్యాన్‌లాంటి క్యారెక్టర్ దీన్ని 3,4 భాగాలుగా కూడ చూపించవచ్చు



# బుల్లెట్ ప్రూఫ్ కారులోనే జర్నీ

బాలీవుడ్‌స్టార్ హీరో సల్మాన్ ఖాన్ తాజాగా బుల్లెట్ ప్రూఫ్ కారును ఉపయోగిస్తున్నారు. ఎందుకంటే పెద్ద కారణమే ఉంది.. కొన్నిరోజు లక్రితం సల్మాన్‌కు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ నుంచి బెదిరింపులు వచ్చాయట.. గతంలో బిష్ణోయ్ గ్యాంగ్ సింగర్ సిద్ధూను





హతమార్చిన వైనం విదితమే.. దీంతో సల్మాన్ తన భద్రతా కారణాల దృష్ట్యా బుల్లెట్ ప్రూఫ్ కారును వాడుతున్నారు.. ప్రస్తుతం ఆయన అందులో ప్రయాణం చేస్తున్నారు.. ఇదిలా ఉండగా సల్మాన్ ఖాన్‌తోపాటు ఆయన కుటుంబ భద్రతను కూడ రెట్టింపుచేశారు.. తాజాగా ఆయన గన్ లైసెన్స్‌కు కూడ అప్లై చేసుకున్నారనే సంగతి తెలిసిందే..

# ఇంకా వివక్షత ఉంది..!



తాప్సీ పన్ను.. 'ఝుమ్మంది నాదం' చిత్రంతో తెలుగులో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.. అనతి కాలంలో చాలా మంది అభిమానులను సంపాదిం చుకుంది.. కాగా మహిళల పట్ల సినీ పరిశ్రమలో వివక్షత ఉందని, తన కెరీర్ స్టార్ట్ నుంచి అది చూస్తూనే ఉన్నానని తెలిపింది.. షూటింగ్ లొకేషన్ వద్ద నుంచి అకామిడేషన్ , ఇతర సౌకర్యాలు ,రెమ్యూనరేషన్ వరకు అందరూ మేల్, ఫిమేల్ అనే తేడాలు చూపిస్తున్నారని తెలిపింది.. స్టార్స్‌కు ఒక విధంగా, మిగిలినవారిని మరోవిధంగా ట్రీట్ చేస్తున్నారని పేర్కొంది.. మేకప్, కాస్ట్యూమ్స్, హెయిర్ స్టైలిస్ట్..ఇలా హెల్పర్ల విషయంలో కూడ చిన్నచూపు ఉంటోందని తెలిపింది.. హీరోయిన్‌గా ఒక స్టార్‌డమ్ వచ్చాక పరిస్థితుల్లో మార్పులు వచ్చేవని, కానీ ఎంత మార్పు వచ్చినా హీరో కంట తక్కువ గానే చూస్తారని తాప్సీ ఆవేదన వ్యక్తం చేసింది.ఇపుడు నిర్మాతగా మారిన తర్వాత తను సెట్స్‌లో ఈ తేడాలు లేకుండా చేసుకుంటున్నానని తెలిపింది.

# 'మగధీర'కు 13 ఏళ్లు

పాన్‌ఇండియా మూవీ దర్శకుడు రాజమౌళి, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ కాంబినేషన్‌లో వచ్చిన 'మగధీర' ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే. ఇండియన్ సినిమాలో అప్పట్లో నూతన రికార్డులను క్రియేట్ చేసింది.. ఈ చిత్రానికి నేటికి 14 సంవత్సరాలు పూర్తిచేసుకుంది. 2009లో సరిగ్గా



ఆగస్టు 1న ఈచిత్రం భారీ అంచనాల మధ్య విడుదలైంది. అభిమానులు, సినీ ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈచిత్రాన్ని రాజమౌళి తెరకెక్కించారు. విశేషం ఏంటంటే ఈచిత్రం మొదటి షో పూర్తకాకుండానే ప్రభంజనం సృష్టించింది.. రామ్‌చరణ్ డైలాగులు ఇండస్ట్రీలో కొత్త ఊపు తెచ్చిపెట్టాయి. కోట్లాది మంది అభిమానులను ఈ చిత్రం ఉర్రూతలూగించింది..

# 'డై హార్డ్ ఫ్యాన్' నుంచి సాంగ్



శ్రీహాస్ సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై శివ ఆలపాటి, ప్రియాంక శర్మ జోడీగా నటించిన చిత్రం 'డై హార్డ్ ఫ్యాన్స్' యంగ్ డైరెక్టర్ అభిరామ్ ఎం. ఈచిత్రాన్ని తెరకెక్కిస్తుననఆనరు. ఈచిత్రాన్ని చంద్రప్రియ సుబుద్ది నిర్మిస్తున్నారు. కాగా హీరోయిన్లకు కూడ అభిమానులు చాలా మంది ఉంటారు ఈసినిమాలో నటించే హీరోయిన్లు అంటే యూత్‌లో ఎంత క్రేజ్ ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు.. అలాంటి ఓ అభిమాని తను అభిమానించే హీరోయిన్‌ను కలవాలనుకుంటాడు.. అనుకోకుండా హీరోయిన్‌ను కలిస్తే ఆ రాత్రి ఏంజరిగిందనేది? ఈచిత్రం ముఖ్యకథాంశంగా ఉంటుంది. ఈచిత్రానికి మధు పొన్నాస్ సంగీతం అందిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి 'అరెరే.. కుదురే లేదే .. అనే పాటను విడుదల చేశారు.. హరిచరణ్ ఆలపిం చగా, లక్ష్మీ ప్రియాంక సాహిత్యం అందించారు. ఈ పాట ఎంతో వినసొంపుగా ఉంది.. ఈచిత్రంలో షకలక శంకర్, రాజీవ్ కనకాల, నోయల్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. ఈచిత్రం ఈ ఆగస్టులోనే ప్రేక్షకుల ముందుకు రావటానికి సిద్ధమవుతోంది.

# సీనియర్ హాస్యనటుడు సారధి మృతి

ప్రముఖ హాస్యనటుడు కడలి జయసారధి (83) కన్నుమూశారు. గత నెలరోజులుగా ఆయన ఆరోగ్య సమస్యలపై చికిత్స పొందుతూ సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు.. జయసారధి 1960లో సీతారామ కళ్యా ణం చిత్రంతో వెండితెరకు పరిచయం అయ్యారు.. ఈచిత్రంలో ఆయన నలకూబరునిగా నటించారు.. పలు చిత్రాల్లో ఎన్నో హాస్యపాత్రల్లో తెలుగు ప్రేక్షకులను మెప్పించారాయన.. దాదాపు 372 తెలుగు సినిమాల్లో వివిధ పాత్రల్లో మెప్పించారు.. తెలుగుచిత్ర సీమ మద్రాసు నుంచి హైదరాబాద్‌కు తరలించటంలో సారధి ఒకింత క్రియా శీలకంగా వ్యవహరించారు.. మూవీ ఆర్టిస్ట్స్ అసోయేషన్ (మా) వ్యవస్థాపక సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ సినీ కార్మికుల సంస్థకు వ్యవస్థాపక కోశాధికారిగా పనిచేశారు.. అంతేకాదు రంగస్థల రంగానికి కూడ ఆయన వంతు సేవ చేశారు.. బుష్యేంద్రమణి, స్థానం నరసింహారావు, రేలంగి వెంట్రామయ్య, బి.పద్మనాభం వంటి లెజెండరీ నటులతో కలిసి నాటకాల్లో పలు వేషాలు ధరించారు. నందమూరి తారక రామారావు, దర్శకత్వంలో వచ్చిన సీతారామ కళ్యా ణం, సినిమాలో నలకూబరునిగా తొలిసారిగా చిత్రరంగ ప్రవేశం చేశారు.. నటుడిగానే కాకుండా విజయవంతమైన పలు చిత్రాలకు నిర్మాతగా కూడ వ్యవహరించారు. 'ధర్మాత్ముడు', అగ్గిరాజు, శ్రీరామ చంద్రుడు చిత్రాలను నిర్మించారు.. అంతేకాదు నవత కృష్ణంరాజు నిర్మించి జమిందార్ గారి అమ్మాయి, పంతులమ్మ, అమెరికా అమ్మాయి, ఇంటింటి రామాయణం , ఓఇంటి బాగోతం, వంటి చిత్రా మ్యూజిక్ సిట్టింగ్స్ అన్నీసారధి చూసుకున్నారు.. కృష్ణంరాజుతో ఉన్న సాన్నిహిత్యంతో గోపీ కృష్ణా మూవీస్ బ్యానర్‌లో రూపొందిన చిత్రాలకు సారధి సాంకేతికంగా పలు పనులుచూసుకునేవారు. ఇదిలా ఉండగా చిత్రపురికాలనీ నిర్మాణంలో సారధి కీలకపాత్ర పోషించారు.. సారధి మృతిపట్ల ఇండ్రస్టీకి చెందిన పలువురు ప్రముఖులు, ఆయన సహచరులు సంతాపం వ్యక్తంచేశారు.





# అనన్యపాండే.. నవరసాల సోయగాలు



బాలీవుడ్ బ్యూటీ అనన్యపాండే.. తెలుగులో 'లైగర్'మూవీ ద్వారా ఎంట్రీ కాబోతోంది.. సోషల్‌మీడియాలో ఒకింత యాక్టివ్‌గా నే ఉంటూ వస్తోంది.. తాజాగా ఒక ఫొటో పోస్ట్‌చేసింది.. అందులో విభిన్న భావాలను పలి కిస్తూ అందాలొలికించింది.. నవరసాలు ఫార్మాట్‌లో ఉన్న ఈ ఫొటో సోషల్ మీడియాలో వైలర్‌గా మారింది..సోషల్‌మీడియాలో రోజురోజుకీ ఫాలోవర్స్ సంఖ్యను పెంచుకుంటోంది..





# నాగుల చవితి విశిష్టత



**సర్ప సర్ప భద్రాంతే దూరం గచ్ఛ మహావిషమ్**
**జనమేజయ యాగాంతే ఆస్తిక వచనమ్**
**అనంతాయ నమస్తుభ్యం సహస్రశిరస్తే నమంః**
**నమోస్తు పద్మనాభాయ నాగానాం పతయేనమః**
**అనంతో వాసుకిం శేషం తక్షకః గుళికస్తథా**

ప్రకృతి మానవుని మనుగడకు జీవనాధరమైనది కనుక దానిని దైవ స్వరూపనంగా భావించి మన పూర్వీకులు చెట్టును, పుట్టను, రాయిని రప్పను, కొండను, కోనను, నదిని, పర్వతాన్ని ఇలా సమస్త ప్రాణికోటిని దైవ స్వరూపంగా చూసుకొంటూ పూజిస్తూవస్తున్నారు. ఇదే మన భారతీయ సంస్కృతిలోని హిందువుల పండగల విశిష్టత నిశితంగా పరిశీలిస్తే.. అందులో భాగంగానే 'నాగుపాము' ను కూడా నాగరాజుగా, నాగదేవతగా పూజిస్తూ వస్తున్నారు. ఈ పండగ రోజు గుళ్ళలో ఉన్న పుట్టలలో కానీ లేదా ఊరి బయట ఉన్న పాము పుట్టలో పాలు పోస్తారు. పుట్టలో పాలు పోయటమనేది భారతదేశంలో అనాదిగా వస్తున్న ఆచారం. అన్ని ప్రాంతాలలో ఎంతో సందడి సందడిగా కనిపిస్తుంది. ఈ పండగకు పిల్లలతో కుటుంబ సభ్యలతో కలిసి చిన్నపాటి గ్లాస్‌లో పాలను తీసుకొని వెళ్లి పుట్టలో పోస్తుంటారు. దేవాలయాల్లో రాతి విగ్రహా జంట పాముల ప్రతిమలు, రెండు పాములు మెలికలు వేసుకొని రావి, వేప చెట్ల కింద దర్శనం ఇవ్వటం మనము ఎక్కువ గమనిస్తుం టాము. చవితినాడు సర్పాలను పూజిస్తే సర్వరోగాలు, వైవాహిక దాంపత్యదోషాలు, గర్భదోషాలు పోయి ఆరోగ్యవంతువుతారని భక్తులు విశ్వాసంతో పుజిస్తారు. ఎందుకంటే కుజ దోషం, కాలసర్ప దోషానికెఇ అధిదేవత సుబ్రహ్మణ్యమ స్వామి కాబట్టి నాగుపాము పుట్టకు పూజి చేస్తే కళత్ర దోషాలు తొలగుతాయని శాస్త్రాలు సూచిస్తు న్నాయి. అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగ జరుపుకుంటారు. కొందరు శ్రావణ శుద్ధ చతుర్థినాడు జరుపుకుంటారు. ఇవి రైతులకు కూడా ఎంతో మేలును చేకూరుస్తాయి ఈ పాములు భూమి అంతర్భాగమందు నివసిస్తూ భూసారాన్ని కాపాడే ప్రాణులుగా సమస్త జీవకోటికి నీటిని ప్రసాదించే దేవతులుగా తలచేవారు. ఇవి పంటలను నాశనంచేసే క్రిమికిటకాదులను తింటూ, పరోక్షంగా 'రైతు' కు పంటనష్టం కలగకుండా చేస్తాయట! అలా ప్రకృతి పరంగా అవి మనకు ఎంతో సహాయపడుతూ ఉంటాయి. ❑

ఆధ్యాత్మికం

# అరుస్తూ కోట్లు సంపాదిస్తోంది..



**ఏదైనా హారర్ సినిమా చూసేటప్పుడు వచ్చే సన్నివేశాల కంటే.. దానికి నేపథ్యంగా వచ్చే అరుపులు, కేకలు మనల్ని మరింత భయభ్రాంతులకు గురిచేస్తుంటాయి. ఆ సన్నివేశాన్ని మరింత రియాల్టీగా ప్రేక్షకులకు చేరవ చేస్తాయి. హాలీవుడ్ సినిమాల బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే ఇలాంటి అరు పులు, కేకలు తనవే అంటోంది ఆష్లే. పెల్డన్. వృత్తిరీత్యా స్క్రీమ్ ఆర్టిస్ట్ అయిన ఆమె.. హాలీ వుడ్‌లో పలు హారర్ సినిమాలకు, టీవీ సిరీస్‌లకు తన గళాన్ని అరువిస్తోంది. ఇలా తన వృత్తిని ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నానని చెబుతోంది.**

సినిమా అంటే మనం తెరపై కనిపించే నటీనటుల్నే చూస్తుంటాం. కానీ అది హిట్ కావాలంటే తెరవెనుక ఎంతోమంది నేపథ్య కళాకారుల కృషి దాటుంటుంది. న్యూయార్క్‌కు చెందిన ఆష్లే పెల్డన్ కూడా అలాంటి ఆర్టిస్టే. సాధారణంగా ఇంట్లో ఎవరైనా చిన్న పిల్లలు అరవడం, కేకలేయడం వింటే చిరాకు పడతాం. కానీ సహజంగా వచ్చిన ఈ ట్యాలెంట్‌తో అటు పేరు, ఇటు డబ్బూ సంపాదించచ్చని నిరూపిస్తోంది స్క్రీమ్ ఆర్టిస్ట్.

**ఏడేళ్లకే మొదలుపెట్టి..** ఆష్లే చిన్నతనం నుంచి చాలా అల్లరి పిల్ల.. చురుగ్గా ఉండేది. ఎవరైనా తనకు నచ్చని పనిచేస్తే వాళ్లపై అరిచేది, కేకలేసేది. అయితే ఇదే ట్యాలెంట్ పెద్దయ్యాక ఆమెను సెలబ్రిటీగా మార్చుతుందని అప్పుడు ఆమెకు తెలియదు. తాను ఏడేళ్ల వయసున్నప్పుడు అనుకోకుండా 'చైల్డ్ ఆఫ్ యాంగర్ అనే సినిమా అవకాశం వచ్చింది. హింసకు గురైన ఓ ఆరేళ్ల అమ్మాయి కథ అది. అందులో పాత్ర అనుభవించే వేదన, భావోద్వేగాలకు తగినట్లుగా అరువులు, కేకల్ని తన గళంలో వినిపించి పాత్రకు ప్రాణం పోసింది ఆష్లే. అంతేకాదు. మొదటి సినిమాతోనే అందరినీ ఆకట్టుకుంది. అలా ఆమె ట్యాలెంట్ బయటపడంతో అవకాశాలూ వరుసకట్టడం ప్రారంభమైంది. 20 ఏళ్ల వయసొచ్చే వరకు 'ఫ్రీ గయ్'. 'పారానార్మల్ యాక్టివిటీ',. స్క్రీమ్'.. వంటి సుమారు 40కి పైగా సినిమాలకు, మరెన్నో టీవీ షోలకు స్క్రీమింగ్ ఆర్టిస్ట్‌గా పనిచేసిందామె. తన గొంతుతో కెరీర్‌లో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన ఆష్లే.. ఇప్పుడు సినిమాల్లో స్క్రీమింగ్ ఆర్టిస్ట్‌గానే కాదు. డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా, వీడియో గేమ్స్, రేడియో స్పాట్స్, ఆడియో బుక్స్, వంటి వాటికీ తన గళాన్ని అరువిస్తోంది.

**'స్టంట్'కి ఏ మాత్రం తీసిపోదు ....** అయినా అరవడం, కేకలేయడం కూడా ఓ కళనేనా.. అందులో అంత కష్టమేముంది? అని అడిగితే.. స్టంట్ మాస్టర్ నేర్పించే విన్యాసాలు, పోరాట సన్ని వేశాలకు ఇదేమీ తీసిపోదని చెబుతోంది ఆష్లే. 'నా వాయిస్ నాకు ఆ దేవుడిచ్చిన గొప్ప వరం. ఇదే నా ప్రత్యేకత కూడా! సాధారణంగా సినిమా లో భాగంగా నా పని పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంటుంది. అప్పుడే సన్నివేశాలకు తగినట్లుగా అరుపులు, కేకలు, వాయిస్‌ను మైక్రోఫోన్ సహా యంతో రికార్డ్ చేసుకొని.. ఆపై ఆయా సీన్స్‌కి జతచేస్తారు. అయితే ఇలా అరవడం, కేకలేయ డంలో అంత కష్టమేముందనుకుంటారు చాలా మంది. కానీ ఇందులోనూ సన్నివేశానికి తగిన ట్లుగా భావోద్వేగాలను పలికించాల్సి ఉంటుంది. భయం, కోపం, ఆనందం, విజయం.. వంటి ఎమోషన్స్‌కి తగినట్లుగా నా గొంతును సమరించుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఆ సన్నివేశానికి సహజత్వం వస్తుంది. అందుకే స్క్రీమింగ్ కూడా ఓ చిన్న సైజు ఫైటింగ్ లాంటిదే?' అంటోందీ ఆర్టిస్ట్.

**ఇందులోనే ఆనందముంది ....** సినిమా కోసం ఎంత



కష్టపడితే అంత సంతోషంగా, రిలాక్స్‌డ్‌గా అనిపిస్తుం దంటోందీ ట్యాలెంటెడ్ ఆర్టిస్ట్. 'నేను సైకాలజీలో పిహెచ్‌డి చేశా. అందుకే ఎలాంటి భావోద్వేగానికైనా సులభంగా కనెక్ట్ కాగలుగుతా. సీన్‌కి తగినట్లుగా తక్కువ స్వరంతో ఎమోషన్స్ పండించగలను. అదే దెయ్యం పాత్రకు తగినట్లుగా ప్రేక్షకుల్లో భయం రెట్టింపు చేయడానికి మరింత గట్టిగా అరవగలను. ఏదేమైనా.. నా అరుపులు, కేకలు ప్రేక్షకులకు కలకాలం గుర్తుండిపోతేచాలు! ఓ బ్యాక్‌గ్రౌండ్ ఆర్టిస్ట్‌గఆ ఎంత కష్టపడితే అంత రిలాక్స్‌డ్‌గా అనిపిస్తుంది. ఒక్కోసారి రోజుకు 8–10 గంటలు విశ్రాంతి లేకుండా పనిచేయాల్సి ఉంటుంది. అయినా అందులో శ్రమ తెలియదు. పని ఇష్టంతో చేస్తే కష్టమనిపించదంటారు. అలాగే నేనూ నా వృత్తిని ఆస్వాఇస్తున్నా. ఇక షూటింగ్స్ లేనప్పుబు టీ తాగుతూ రిలాక్సవుతా'! అంటోంది ఆష్లే. తన ప్రతిభకు గుర్తింపుగా పలు అవార్డులు–రివార్డులు అందుకున్న ఈ అందాల ఆర్టిస్ట్.. 2010లో స్టీవ్ హార్డిల్ అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. వీరికి ఓ పాప. ❑

# అందాల పైతానీ చీరెలు

శ్రావణమాసం మొదలైంది. ప్రత్యేక సందర్భాలకి పైతానీ పెట్టింది పేరు! అద్భుతమైన పనితనంతో.. బంగారు జర్రీ అంచుతో నిండుగా కనిపించే ఈ చీరల్ని మీ పండగ కలెక్షన్స్‌లో చేర్చుకోవాలనుకుంటున్నారా? అయితే చూసేయండి మరి.









చెలి చిట్కా

**పచ్చి అరటికాయ ముక్కలను పసుపు నీళ్లలో అరగంట ఉంచి వేయిస్తే కరకరలాడి రుచిగా ఉంటాయి.**



## ఆరోగ్య భాగ్యం

# కవాట దోషాలు



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

రక్త ప్రవాహాన్ని ఒక పద్ధతి ప్రకారం నియంత్రించేది కవాటలు. వాల్వ్యా అంటారు. గుండెలోని పై రెండు గదుల్ని ఎట్రియం, కర్ణికలని క్రింది వాటిని జఠరికలు లేదా ఎంట్రికిల్స్ అని అంటారు. రక్తం వేర్వేరు సిరలద్వారా సుపీరియర్, ఇన్ఫేరియల్ వీనాకేవా ద్వారా గుండెలోని కుడిఎట్రియం నుండి క్రింద నున్న కుడి వెంట్రికల్‌లోకి వెళ్తుంది. అక్కడి మంచి రక్తం పల్మోర్నరీ ఆర్డరీ ద్వారా ఊపిరితిత్తులోకి వెళ్లి శుభ్రపడిన తర్వాత మళ్లీ ఎడమ ఎట్రియం వచ్చి ఎడమ వెంట్రికల్‌లోకి చేరుతుంది. అక్కడి నుండి రక్తం పంప్ కాగానే రక్తం అయోర్టా ద్వారా శరీర భాగాలకు వెలుతుంది. 4 కవాటాల్లో సమస్య ఉండే రక్తం వెనక్కి వస్తుంది. గుండెలో ఒక క్రమ పద్ధతిలో ప్రవహించే రక్తం తిరిగి వెనక్కి రాకుండా నిరోధించే తలుపుల వంటి వాటినే కరాటాలు లేదా వాల్వ్యా అంటారు. ప్రతి నిరోదించే తులుపుల వంటి నిర్మాణాలుంటాయి. వీటినే ఫ్లాప్స్ అంటారు. మెట్రల్ వాల్వ్యాకి 2 ఫ్లాప్స్ ఉంటాయి.

**కవాటాలు – 4 :** 2. హైట్రల్ వాల్వ్యా : ఆది ఎడమ ఎట్రియా – ఎడమ వెంట్రికల్ మధ్య ఉంటుంది.
2. అయోర్జిక్ వాల్వ్యా– ఎడమ వెంట్రికల్ అయోర్టా (బృహద్ధమని) మధ్య ఉంటుంది. ఇది ఎడమ వైపు పనిచేసే కవాటాలు. 3. ట్రైకస్పిడ్ కవాటాం : కుడి ఎట్రియం – నుండి పెంట్రికిల్ మధ్య ఉంటుంది.
4. పల్మోనరీ వాల్వ్ – కుడి వెంట్రికల్ – పల్మోనరీ ఆర్బరీ మధ్య ఉంటుంది. ఇవి కుడి వైపు పనిచేసే కవాటాలు.

**కారణాలు :** పుట్టుకతో వచ్చే లోపాలు. వంశపారం పర్యంగా వచ్చే లోపాలు ఇన్ఫెక్షన్ వల్ల ఏ వయస్సులోనైనా వస్తుంది. అరుదుగా 50 యేళ్ల తర్వాత వయస్సును బట్టి వస్తాయి. హార్ట్ డిసీజ్ 5–10 యేళ్ల వయస్సులో పిల్లల్లో కళ్ళ వాపుతో వస్తాయి. దీనికి ఆంటి బయాటిక్స్ వాడాల్సి ఉంటుంది. లేకపోతే కవాటాలు దెబ్బతింటాయి. సబ్‌క్యు టేనియస్ ఇంటర్‌వెన్షన్ వల్ల వస్తుంది. రక్తం గడ్డ కట్టిడం, గుండె అసహజంగా కొట్టుకోవడం, ఛాతీనొప్పి, ఛాతీలో బరువు, గుండె దడ, ఇరెగుర్యుర్‌గా గుండె కొట్టుకోవడం పల్స్‌లో తేడా వంటి లక్షణాలుంటాయి. కవాటాల కండర కణ జాలం బలహీనంగా తయారవుతుంది. దీనివల్ల వయస్సు పైబడ్డా కొద్ది గుండె వ్యాధులు ఎక్కువుతాయి. వీటినే డిజనరేటిన్ డిసీజెస్ అంటారు. అయోర్టిక్, మైట్రిల్ వాల్వ్యా పైన కాల్షియం నిల్వలు పేరుకుపోయి మందంగా తయారవడాన్ని కాల్సిఫిక్ ఉజనరేషన్ డిసీజ్ అంటారు. ఇన్ఫెక్షన్ వల్ల పుట్టుకతో మైట్రన్ వాల్వ్ సన్నగా ఉండడం, అయోర్టిక్ వాల్వ్ సరిగా ఏర్పడక పోవ డం, ఇన్ఫెక్షన్ ముఖ్యమైనవి. అయోర్టిక్ వాల్వ్యాలోపం పుట్టుకతో వస్తుంది.మెల్లగా దెబ్బతిని దీర్ఘకాలంలో వాల్వ్యాము తొలగించి వేరొకటి అమర్చాల్సి ఉంటుంది. ఇన్ఫెక్షన్ వల్ల గుండె కూడా ఎఫెక్ట్ అయితే ఎండో కార్డైటిస్ అంటారు. కార్డె అనేది గుండెలో వాల్వ్యాము ఒక తాడులా పట్టి ఉంచే వైర్ లాంటిది. గుండె స్పందించే ప్రక్రియలో ఆ కార్డ్ తేగిపోతే వెంటనే ఆపరేషన్ చేసి సరిదిద్దాలి. హార్ట్ ఎటాక్ వచ్చిన కొందరిలో వాల్వ్ దెబ్బతింటుంది. పల్మోనరీ వాల్వ్‌కి సమస్యరావడం ముందుగానే వస్తుంది,. వాల్వ్ చెడిపోతే దాన్ని స్టెనోసిస్ అంటారు. ❑

# తొక్కలతో ఎన్ని లాభాలో..

వంకాయ, దొండకాయ లాంటి పల్చటి పైపొరలు ఉన్న కూరగాయలు తప్పిస్తే సొర, బీర, దోస లాంటి కూరగాయలన్నీ చెక్కు తీసి ముక్కలు కోసం కూరలు వండుకుంటాం. ఆ వ్యర్థాలను మొక్కలకు సహజ ఎరువుగా ఉపయోగించడమే సాధారణంగా మనందరికీ తెలిసిన సూత్రం. కానీ వాటిల్లో పోషక విలువలు జాస్తిగా ఉన్నందున వంటలోనూ, సౌందర్య సాధనాలుగానూ ఉపయోగిస్తు న్నారు కొందరు. వేటినెలా వాడొచ్చంటే..

- సొర, బీర, దోసకాయల చెక్కులను వేయించి ఉప్పు, పచ్చిమిర్చి, చింత పండుగుజ్జు, పల్లీలు లేదా నువ్వుల పొడి వేసి పచ్చడి చేస్తే రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం. కూరగాయల తొక్కులకు తగినంత ఉప్పు, పసుపు, కొద్దిగా అల్లం, కొన్ని మిరియాలు జోడించి గ్రైండ్ చేసి చిన్న ఉండల్లా చేసి ఎండబెట్టి నిలవచేసుకుంటే. ఆనక వాటితో కూర చేసుకోవచ్చు లేదా సాంబారులో వేసుకోవచ్చు.
- కూరగాయల చెక్కును కుక్కర్‌లో ఉడికించి సూప్ చేసుకోవచ్చు. రుబ్బి, బియ్యపిండిలో కలిపి వడియాలు పెట్టొచ్చు.
- పుచ్చకాయలో ఎర్రటి భాగాన్ని మాత్రమే తిని తక్కిందంతా పడేస్తుంటాం. దానితో రోటి పచ్చడి లేదా జామ్, స్మూతీస్ చేసుకోవచ్చు.
- . మామిడిపండు మనమంతా చెక్కు తీసి ముక్కలు కోసుకుని తింటాం. కానీ పై చెక్కుతో సహా జ్యూస్ చేయడం వల్ల మరిన్ని పోషకాలూ, పీచుపదార్థాం శరీరానికి అందుతాయని చెబుతున్నారు వైద్యులు.
- తినడం సంగతి అలా ఉంచితే బంగాళాదుపం చెక్కును మెత్తగా నూరి ప్యాక్‌లా వేసి పావుగంట తర్వాత కడిగేస్తే ముఖం తేటగా ఉంటుంది. కళ్లకు అలసట తగ్గుతుంది. మాడిపోయిన గిన్నెలను తోమడానికి కూడా ఆలూచెక్కును వినియోగించవచ్చు.
- చీమలను నిరోధించడానికి దోస పొట్టు బాగా ఉపయోగపడుతుంది.
- కమలా తొక్కలను ఎండబెట్టి తడి లేని డబ్బాలో నిలువ చేయండి. వేడి నీళ్లలో రెండు తొక్కలను మరిగించి చల్లార్చి ఒక చెంచా తేనె వేసుకుని తాగితే రొటీన్‌కు భిన్నమైన రుచితో చాయ్ తాగినట్లూ ఉంటుంది. ఆకలి మందగించడం, అరుచిలాంటి లక్షణాలూ తగ్గుతాయి.
- అరటిపండు తొక్కను మాస్క్‌గా వేయడం వల్ల ముఖానికి మెరుపు వస్తుంది. షూస్ మకిలి వదిలించడానికి కూడా అరటిపండు తొక్కలు ఉపయోగ పడతాయి.
- . కానీ ఒక్క జాగ్రత్త.. పండ్లు కూరగాయలను మగ్గడానికి, త్వరగా పాడైపోకుండా తాజాగా కనిపించడానికి రసాయనాలు ఉపయోగిస్తారు కనుక వాటి ఉప్పునీళ్లతో శుభ్రంగా కడిగి మాత్రమే ఉపయోగించాలి



# చిన్నారుల్లో జ్ఞాపకశక్తి


నిద్ర అలసిన శరీరానికి ఉపశమనం ఇస్తుంది. రోజుకు ఎన్ని గంటలు నిద్రపోతే ఆరోగ్యకరంగా, ఆనందంగా ఉంటారన్న విషయాలపై అనేక పరిశోధనలు జరుగుతు న్నాయి. తాజాగా యూరప్‌లోని వార్విక్ యూనివర్సిటీ పరిశోధకులు చిన్నారుల నిద్ర వారిలో మేధాశక్తికి ఎంత మేరకు దోహదం చేస్తుందన్న విషయంపై పరిశోధనలు నిర్వహించారు. చిన్నారులు కంటినిండా నిద్రపోకుంటే వారిలో మేధాశక్తి ఆశించిన మేరకు పెరగదనీ, నిద్రవల్ల మెదడులో నిర్మాణాత్మక మార్పులు జరుగుతాయని వారు గుర్తించారు. తక్కువ సమయం నిద్రపోయే వారిలో మేధాశక్తి తగ్గడంతోపాటు మానసిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుందని వారు హెచ్చరిస్తున్నారు. వీరు 9 నుంచి 11 సంవత్సరాల వయసు కలిగిన పదకొండువేల మంది చిన్నారులపై పరి శోధనలు నిర్వహించారు. వాళ్లు రోజూ ఎంతసేపు నిద్రపోతున్నారు? వారి తెలివి తేటలు ఏ విధంగా పెరుగుతున్నాయి? మేధా శక్తిలో ఎలాంటి మార్పులు జరుగుతున్నాయి? అనే అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేశారు. ❑



# దిండ్లనూ ఉతకొచ్చు !

**దుప్పట్లు, గలేబుల్ని ఉతుకుతాం. కానీ.. తలగడలకి వచ్చేసరికి.. ఉతికితే పాడవుతాయనే భయంతో సర్దకుపోతాం. అయితే వీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచడం తప్పనిసరి అంటున్నారు వైద్యులు. అదెలా చేయాలంటే..**

- దూదితో చేసినవి కాకుండా మిగిలిన రకాలను చక్కగా ఉతుక్కో వచ్చు. లేదంటే జిడ్డు, మురికి చేరి అనా రోగ్యాలకు కారణం అవుతాయి. వీలైతే వాటిని ప్రతి పదిహేను రోజులకోసారి నాలుగైదు గంటలు పాటు ఎండతగిలేలా ఉంచాలి.
- వాషింగ్‌మెషీన్‌లో వీటిని వేస్తే లార్జ్‌లోడ్, హీట్ అనే ఆప్షన్‌ఎంచుకోవాలి. ఇందులో ముందుగా అరకప్పు బట్టల సోడా, లిక్విడ్ వేసుకోవాలి. ఇప్పుడు రెండు దిండ్లను మెషిన్‌లో అటికటి ఇటొకటి పెడితే వాటి ఆకృతి చెడిపోకుండా ఉంటాయి. ఫ్యాబ్రిక్ కండిషనర్‌తో పాటు రెండు చుక్కల లావెండర్‌నూనె వేస్తే అవి ఆరక సువాసన వెదజల్లుతాయి.
- చేత్తో ఉతకాలనుకున్నప్పుడు గోరువెచ్చని నీళ్లల్లో కాస్త హైడ్రోజన్ పెరాక్సైడ్, వెనిగర్, సర్ఫ్ వేసి దిండ్లను ఓ పదినిమిషాలైనా నాననివ్వాలి. ఆపై మృదువుగా చేత్తో రుద్దితే.. మురికీ, మరకలూ వదిలి పోతాయి. ❑





# కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్‌లో మరో స్వర్ణం

మిజోరమ్ జెరేమి లాల్‌రినుంగా

**బర్మింగ్‌హామ్:** కామన్‌వెల్త్ గేమ్స్‌లో భారత్ క్రీడాకారులు స్వర్ణాలతో పంటపండిస్తున్నారు. మొట్టమొదటి గోల్డ్‌మెడల్ మీరాబాయి చాను వెయిట్‌లిఫ్టింగ్‌లో సాధించింది. మొత్తం ఆమె 201 కిలోలు ఎత్తి పసిడిపతకం సాధించింది. కామన్వెల్త్‌గేమ్స్‌లో వెయిట్‌లిఫ్టర్లు తమ హవా కొనసాగిస్తున్నారు. మిజోరమ్‌కు చెందిన యువ వెయిట్ లిఫ్టర్ జెరేమీ లాల్‌రినుంగా 67 కిలోల విభాగంలో స్వర్ణం సాధించాడు.స్నాచ్ ఈవెంట్‌లో 140 కిలోల బరువెత్తిన జెరెమీ కామన్వెల్త్‌క్రీడల్లో రికార్డు సృష్టించాడు. క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో ఆతడు 160 కిలోల బరువులెత్తాడు. మొత్తంగా ఆతడు 300 కిలోల బరువు ఎత్తి రికార్డుసాధించాడు. ఇదికూడా కామన్వెల్త్ రికార్డే. జెరేమీకి ఇవే తొలి కామన్వెల్త్ క్రీడలు కావడం గమనార్హం. పిన్నవయసులోనే దేశానికిపేరుప్రతిష్టలు తీసుకువచ్చాడని ప్రధానిమోడీ జెరేమీని అభినందించారు. ముందురోజే మీరాబాయి చాను స్వర్ణపతకం సాధించింది. సాంకేత్ సర్గార్(రజతం) బిద్యారాణిదేవి (రజతం) గురురాజ్‌పూజారి(కాంస్యం) పతకాలు ఒక్క వెయిట్ లిఫ్టింగ్‌లోనే సాధించారు. మిజోరమ్‌లోని ఐజ్వాల్‌కు చెందిన 19 ఏళ్ల జెరేమీ 2018లో జరిగిన యూత్ ఒలింపిక్స్‌లో 62 కిలోల విభాగంలో బంగారుపతకం సాధించాడు. గత ఏడాదిజరిగిన కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్స్‌లో 67 కిలోల విభాగంలోను పసిడి పతకాన్ని గెలుపొందాడు. జాతీయ స్థాయిబాక్సర్ లాల్‌నిత్లువాంగా కుమారుడైన లాల్‌రినుంగా మొదట బాక్సర్‌గానే ప్రస్థానం మొదలుపెట్టాడు. కానీ ఆ తర్వాత వెయిట్‌లిఫ్టింగ్ వైపు మళ్లాడు. కామన్వెల్త్ క్రీడల్లో 165 కిలోల బరువు ఎత్తేప్రయత్నంలో జెరేమీ గాయపడినట్లు కనిపించారు. దీనితో ఆప్రయత్నాన్ని విరమించుకున్నాడు. కానీ స్వర్ణపతకం అందుకోడానికి పోడియం వద్దకు వచ్చిన సమయంలో ఆతడు ఇబ్బందిపడుతున్నట్లు కనిపించలేదు. సమోవాకు చెందిన వెటరన్ వెయిట్ లిఫ్టర్ వైపోవా రజతం సాధించగా నైజీరియాకు చెందిన ఎడిడియాంగ్ ఉమోవాఫియా రజతం సాధించాడు.

# పద్ధతి ప్రకారమే కోహ్లీకి అన్యాయం

## పాక్ మాజీ స్పిన్నర్ డానిష్ కనేరియా





**కరాచి:** జింబాబ్వేతో వన్డేసిరీస్‌కోసం ఎంపికచేసిన భారత జట్టులో స్థానిక బ్యాటర్ విరాట్‌కోహ్లీ ఎంపిక కాకపోవడంపై పాకిస్థాన్ మాజీ స్పిన్నర్ డానిష్ కనేరియా తీవ్ర విమర్శలుచేసారు. జింబాబ్వేలో 50 ఓవర్ల ఫార్మాట్ మ్యాచ్‌లో అయినా కోహ్లీ మళ్లీ ఫామ్‌లోకి వచ్చే ఛాన్స్‌లున్నాయని కనేరియా అన్నాడు. కోహ్లీని జింబాబ్వే టూర్‌కు ఎందుకు ఎంపికచేయలేదంటూ టీమిండియా ఎంపిక కమిటీకి ప్రశ్నలుసంధించాడు. అలాగే కోహ్లీని ఆసియా కప్ టోర్నీకి కూడా తీసేయొచ్చు అని జోస్యం చెప్పాడు. కోహ్లీ జింబాబ్వేతో జరిగే వన్డేసిరీస్‌లో ఆడాల్సింది. పెద్ద పెద్ద టోర్నమెంట్లలో మాత్రమే ఆడాలని బిసిసిఐ భావిస్తున్నట్లుంది. కానీ ఒకవేళ ఆతడు అక్కడ విఫలమైతే ఆతని ఫామ్‌లేమిగురించి మరోసారి చర్చలు పతాకస్థాయిలో వస్తాయని దీనివల్ల జట్టులో ఆతడికి స్థానం మరింతకష్టం అవుతుందని, విరాట్‌కు ఒక వ్యూహం ప్రకారం అన్యాయంచేయడమేనని తాను భావిస్తున్నట్లు కనేరియా అన్నాడు. విండీస్‌పర్యటన మొత్తం విశ్రాంతిలో ఉన్నాడని, అందుకుప్రతిగా జింబాబ్వేతో ఆడాల్సి ఉంది. టి20ల్లోకన్నా వన్డేల్లో ఫామ్‌లోకి రావడం సులువని ఆతడు ఎంపికై ఉంటే జింబాబ్వేతో వన్డేసిరీస్‌లో తన ఫామ్ చూపించేవాడని అన్నాడు. ఇపుడు ఆతడు నేరుగా ఆసియాకప్ టోర్నీలో ఆడాల్సినపరిస్థితి ఉందన్నాడు. ఆతడు ఆసియాకప్‌కు కూడా ఎంపిక అవుతాడోలేదోనని నాకు డౌట్‌గానే ఉందని కనేరియా తన యూట్యూబ్ ఛానల్‌లో బిసిసిఐకి చురకలు అంటించాడు.



# కామన్‌వెల్త్‌లో చెలరేగిన భారత్ మహిళా క్రికెటర్లు

## 99 పరుగులకే కుప్పకూలిన పాక్ మహిళా జట్టు

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో భాగంగా పాక్‌తో జరిగిన కీలక సమరంలో టీమిండియా ఘనవిజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించడంతో 18 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన పాక్ నిర్ణీత ఓవర్లలో 99 పరుగులకే కుప్పకూలింది. ఛేదనలో భారత్‌మెరుపువేగంతో లక్ష్యాన్ని చేరుకుంది. ఓపెనర్ స్మృతి మంధాన 42 బంతుల్లో 63 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. ఎనిమిది ఫోర్లు, మూడు సిక్సులుసాధించింది. ఆమె విధ్వంసం ధాటికి భారత్ మరో 38 బంతులుండగానే 11.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఎనిమిది వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. భారత ఓపెనర్ స్మృతి మంధాన సుడిగాలి అర్ధసెంచరీ బాదింది. స్వల్ప లక్ష్యఛేదనలో మంధాన ఆకాశమే హద్దుగా చెలరేగుతుంది. 31 బంతుల్లో ఏడుఫోర్లు, మూడు సిక్సర్లసాయంతో ఫిఫ్టీ పూర్తిచేసింది. మంధాన వీరబాదుడు ధాటికి టీమిండియా 8 వోర్లలో వికెట్ నష్టానికి 76 పరుగులురచేసి విజయం దిశగా సాగింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌చేసిన పాక్ భారత బౌలర్ల ధాటికి 99 పరుగులకే కుప్పకూలింది. బారత బౌలర్లు మూకుమ్మడిగా రాణించి పాక్ నడ్డి విరిచారు. ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్‌లో 18వ ఓవర్‌లో పాక్ ఏకంగా మూడు వికెట్లు కోల్పోయింది. రాధాయాధవ్ స్నేహ్ రాణా చెరో రెండు వికెట్లు తీస్తే రేణుకా సింగ్ మేఘనసింగ్ షెఫాలివర్మ తలోవికెట్ తీసారు. ముగ్గురు బ్యాటర్లురనౌట్ అయ్యాడు. పాక్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్‌మునీబా ఆలీ 32 టాప్ స్కోరరుగా నిలిచింది. ఇన్నింగ్స్ ఆరంభంనుంచి నత్తనడకన సాగిన పాక్‌స్కోరు 12 ఓవర్లు ముగిసాకా కూడా అదేతీరులో సాగింది. 8వ ఓవర్‌లో 14పరుగులుసాధించిన జట్టు స్నేహ్‌రాణా వేసిన 9వ ఓవర్‌లో మహరూఫ్ 17, మునీబా ఆలీ 32 వికెట్లు నష్టోపోయారు. తర్వాత రేణుకాసింగ్ వేసిన 12వఓవర్‌లో పాక్ మరో వికెట్ నష్టపోయింది. రేణుకాసింగ్ బౌలింగ్‌లో రోడ్రిగ్స్‌కు క్యాచ్‌ఇచ్చి ఆయేషా నసీమ్ 10 పెవిలియన్ బాటపట్టింది. 12 ఓవర్ల తర్వాత పాక్‌స్కోరు 66/4గా ఉంది. ఆలియా రియాజ్ ఒకటి, ఒమైమా సోహైల్ ఐదు క్రీజ్‌లో ఉన్నారు. అయితే ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన భారత్ పాక్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. భారత కాలమానం ప్రకారం మ్యాచ్‌మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభం కావాలిస ఉంది. అయితే మ్యాచ్ వేదిక అయిన ఎడ్జ్‌బాస్టన్‌లో జల్లులు కురుస్తుండటంతోకనీసం టాస్ కూడా సాధ్యపడలేదు. ఆ తర్వాత వర్షం నిలిచిన తర్వాతమాత్రమే మ్యాచ్‌ను ప్రారంభించారు.

# అందుకే జింబాబ్వేకు వెళ్లడంలేదు: కెఎల్ రాహుల్

**న్యూఢిల్లీ:** విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మతోసహా జింబాబ్వే పర్యటనకోసం భారత్ వన్డేజట్టుకు మరో స్టార్ ప్లేయర్ రాహుల్‌సైతం ఎంపికకాలేదు. ఫిబ్రవరినుంచి టీమిండియా తరపున రాహుల్ ఒక్కటే ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఆగస్టు 18నుంచి ప్రారంభం అయ్యే మూడువన్డేల సిరీస్‌కోసం జింబాబ్వేలో పర్యటించేందుకు బిసిసిఐ 15 మంది ప్లేయర్లతోకూడిన జట్టునుఎంపికచేసింది. అందులో కెఎల్‌రాహుల్‌పేరు లేకపోవడం ఆశ్చర్యపరిచింది. అయితే రకరకాలుగా వెలువడుతున్న వార్తలపై రాహుల్ క్లారిటీ ఇచ్చాడు. హే గాయ్స్ నా ఆరోగ్యం ఫిట్‌నెస్ గురించి కొన్ని విషయాలపై స్పష్టత ఇస్తున్నా. జూన్‌లో నాకు జరిగిన ఆపరేషన్ విజయవంతం అయింది. వెస్టిండీస్‌పర్యటనకోసం జాతీయ జట్టులోకి తిరిగి రావాలనే ఆశతో నేను ఎన్‌సిఎలో శిక్షణ కూడా ప్రారంభించా. దురదృష్టవశాత్తూ నేను పూర్తి ఫిట్‌నెస్ దశకు చేరుకునే టైమ్‌లో నాకు కోవిండ్19 పాజిటివ్ నిర్ధారణ అయిందని తెలిపాడు. దీనితో మళ్లీ మొదటికి చేరానని నాఫిట్‌నెస్ శిక్షణ ఆగిపోయిందని, ఏదేమైనా వీలైనంత త్వరగా కోలుకోవాలని లక్ష్యంగా ఉందని, జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహించడమే అన్నింటికంటే గొప్ప గౌరవమని, మళ్లీ బ్లూజెర్సీ ధరించేందుకు ఎంతో ఆశతో ఉన్నానని, త్వరలో కలుద్దామని రాహుల్ వివరణ ఇచ్చాడు.



# మిడిలార్డర్‌పై మరింత ఫోకస్

## నేడు విండీస్‌తో భారత్ రెండో టి20

**పోర్టాఫ్ ప్రిన్స్:** రెండురోజుల విరామం తర్వాత టీమిండియా మరో టి20 మ్యాచ్‌కు సిద్ధం అవుతోంది. వార్నర్‌పార్క్ వేదికగా సోమవారం వెస్టిండీస్‌తో భారత్ రెండో టి20కి సిద్ధం అయింది. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో ఇప్పటికే తొలి టి20లో భారత్ 678 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఫలితంగా భారత్ 1:0తో ధిక్యంలోనిలిచింది. సోమవారం జరిగే రెండో టి20లోనూ గెలిచి సిరీస్‌కు మరింత చేరువకావాలనే లక్ష్యంతో రోహిత్‌శర్మ టీమ్ ఉంది. మరోవైపు తమకు అచ్చివచ్చిన టి20 ఫార్మాట్‌లో కూడా తేలిపోవడం విండీస్‌కు మింగుడుపడటంలేదు. పవర్ హిట్టర్లు ఉన్నా తొలి టి20లో భారత బౌలర్లను ఎలా ఎదుర్కొనాలో అర్ధంకాలేదు. అయితే రెండో టి20లో గెలిచి సిరీస్‌నుసమం చేయాలని నికోలస్ పూరన్ నాయకత్వంలోని విండీస్‌టీమ్ పట్టుదలతో ఉంది. ఇరుజట్లలోనూ పవర్‌హిట్టర్లు ఉండటంతో భారీ స్కోర్లు తప్పవు. మొదటి టి20 గెలిచినాభారత్ లోపాలు సరిచేసుకోవాలి. భారత మిడిలార్డర్‌ను సరిచేయాలి. గతమ్యాచ్‌లో రోహిత్‌శర్మ అర్ధసెంచరీతో మెరిసాడు. చివరిలో దినేశ్‌కార్తీక్ సూపర్‌ఫినిష్ చేసాడు. ఇద్దరు ఆటవల్లనే ప్రత్యర్థిముందు భారత్ 191 పరుగులు టార్గెట్ ఉంచింది. అయితే శ్రేయస్ అయ్యర్, హార్థిక్ పాండ్యా, రవీంద్రజడేజా, రిషబ్‌పంత్‌లు విఫలం అయ్యారు. సూర్యకుమార్ యాదవ్ ఫర్వాలేదనిపించాడు. విండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో శ్రేయస్ అయ్యర్ రాణించాడు. అయితే టి20లో మాత్రం డకౌట్ అయ్యాడు. ఒక మ్యాచ్‌లో ఆడటం మరో మ్యాచ్‌లో విఫలం అవడం అన్నట్లు శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ ఉంది. తొలి టి20 జట్టు బౌలర్లే యధాతథంగా ఉంటారు. కెప్టెన్ రోహిత్‌శర్మ, రిషబ్‌పంత్; శ్రేయస్ అయ్యరన/దీపక్‌హుడా, సూర్యకుమార్‌యాదవ్/సంజుశాంసన్/ఇషాన్‌కిషన్, హార్థిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, దినేశ్‌కార్తీక్, అశ్విన్,భువనేశ్వర్, రవిబిష్ణోయ్, అర్షదీప్‌సింగ్‌లు ఉంటారని క్రికెట్‌ఫాన్స్ అంచనాగా ఉంది.

# చిరు వ్యాపారులకు 'వ్యాపార్ క్రెడిట్ కార్డ్'



**న్యూఢిల్లీ, జులై 31:** కిసాన్ క్రెడిట్ కార్డు తరహాలోనే చిరు వ్యాపారులకు బిజినెస్ క్రెడిట్ కార్డులు ఇచ్చే దిశగా మోడీ ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. దేశంలో 6.30 కోట్ల చిన్న పరిశ్రమలు, 3.31 లక్షల సూక్ష్మ పరిశ్రమలు ఉన్నాయి. 1.5కోట్ల కంటే తక్కువ ఎంఎస్ఎంఇలు బ్యాంకుల నుంచి రుణాలు పొందాయి. ఈ కార్డుల జారీ చిన్న వ్యాపారులకు నిజంగా చాలా పెద్ద ఊరట అని చెప్పాలి. దీంతో వ్యాపారులు, ఎంఎస్ఎంఇలు ఎలాంటి తనకా లేకుండానే చౌకగా రుణాలు పొందే అవకాశం ఉంటుంది. దీనికి సంబంధించి ఆర్థిక మంత్రిత్వ శాఖ, వివిధ బ్యాంకులతో ఇప్పటికే చర్చలు కూడా జరిపింది. ఈ కార్డ్ క్రెడిట్ లిమిట్ రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు ఉంటుంది. అంటే చిన్న వ్యాపారులు గరిష్టంగా లక్ష వరకు రుణం తీసుకునే అవకాశం ఉంటుంది. ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఉద్యమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వ్యాపార వేత్తలకు మాత్రమే వ్యాపార క్రెడిట్ కార్డులను ఇవ్వాలని కమిటీ సిఫార్సు చేసింది. ఎంటర్‌ప్రైజ్ పోర్టల్‌లో నమోదు చేసుకోని కోట్లాది పరిశ్రమలు ఉన్నాయి. వ్యాపార్ క్రెడిట్ కార్డుల ప్రారంభంతో అనేక మంది వ్యాపారులు కూడా ఎంటర్‌ప్రైజ్ పోర్టల్‌కి కనెక్ట్ అవుతారు. వ్యాపార క్రెడిట్‌కార్డ్ జారీ కిరాణా దుకాణదారులకు, సెలూన్ యజమానులను కూడా జారీ చేయబడుతుంది. కరోనా కాలం తర్వాత దేశంలోని చిన్న, మధ్య తరహా పరిశ్రమలు రంగం అతిపెద్ద ఎదురుదెబ్బను చవిచూసింది. దీనికి తోడు కరోనాకు ముందు కేంద్రం తీసుకొచ్చిన నోట్ల రద్దు, జీఎస్టీ ప్రభావం కూడా వీరిని చావుదెబ్బ కొట్టాయి. ఈ రంగానికి ఉపశమనం కలిగించడానికి, పార్లమెంటరీ స్థాయీ సంఘం ఫైనాన్స్ కిసాన్ క్రెడిట్ కార్డ్ తరహాలో చిన్న వ్యాపారులకు 'వ్యాపార్ క్రెడిట్ కార్డ్'ని అందించాలని సిఫార్సు చేసింది. దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా అంగీకరించిందని, త్వరలోనే ఈస్కీమ్ అందుబాటులోకి రానున్నట్లు సమాచారం.

# జీఎస్‌టి పెంపుతో 15% పెరిగిన ధరలు




**న్యూఢిల్లీ, జులై 31:** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్లను పెంచిన తర్వాత గత 10 రోజుల్లో చాలా ఆహార పదార్థాల ధరలు 15శాతానికిపైగా పెరిగాయి. ప్రీప్యాకేజ్ చేసిన ఉత్పత్తులపై 5శాతం జీఎస్టీ విధించిన తర్వాత పిండి, బియ్యం, గంజి, మైదా, సెమోలినా, పప్పులు, రాజ్మాతో సహ ఇతర ఆహారపదార్థాల ధరలు పెరిగాయి. నాన్‌బ్రాండెడ్ పిండి ధర కూడా 25శాతం పెరిగింది. పెరుగు మజ్జిగ ధరలు 7శాతం పెరిగింది. ఇప్పుడు పెరిగిన ధరలకు దుకాణదారులు వినియోగదారులకు సరుకులు విక్రయిస్తున్నారు. గతంలో రూ.280కి లభించే 10 కేజీల పిండి ప్యాకెట్, జీఎస్టీ విధించిన తర్వాత ఇప్పుడు రూ.295కి చేరింది. అదేవిధంగా గతంలో కిలో రూ.60కి లభించే బియ్యం ఇప్పుడు రూ.65 రూపాయలకు చేరింది. అదేవిధంగా పప్పుల ధరలు రూ.5-7 పెరిగాయి. ఆహారపదార్థాలపై జీఎస్టీ విధించడం వల్ల దేశీయ బడ్జెట్లు దిగజారిపోయాయి. ఇప్పటికే డీజిల్, పెట్రోల్, ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్లు ద్రవ్యోల్బణం ప్రభావాన్ని ఎదుర్కొంటున్నాయని ప్రజలు అంటున్నారు. ఇప్పుడు జీఎస్టీని 5శాతం పెంచడం వల్ల మరింత ఇబ్బంది కలుగుతుంది. దాదాపు అన్ని చోట్లా బియ్యం, పిండి, పప్పులు మొదలైన వాటి ధరలు పెరిగాయి. హోల్‌సేల్ షాపుల్లో కొన్ని చోట్ల ఇప్పటికే దుకాణదారులు ఉంచిన ఆహారప్యాకెట్లపై 5శాతం జీఎస్టీని జోడించి వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు. జులై 18 నుంచి అనేక కొత్త వస్తువులను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చారు. 24 ఆహార పదార్థాలపై జీఎస్టీ విధించిన వెంటనే ద్రవ్యోల్బణం ప్రజలపై ప్రభావం చూపుతోంది.

# వాణిజ్యం

# అదానీ గ్రూప్ నుంచి మరో ఐపిఒ !

**న్యూఢిల్లీ, జులై 31:** దేశీయ అత్యంత సంపన్నుడు గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ నుంచి మరో కంపెనీ ఐపిఒకు రానున్నట్లు తెలుస్తోంది. మరో రెండేళ్లలో గ్రూపునకు చెందిన ఎన్‌బిఎఫ్‌సి కంపెనీ అదానీ కేపిటల్‌ను పబ్లిక్ ఇష్యూకు తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు కంపెనీ సిఇఒ, ఎండి గౌరవ్ గుప్తా తెలిపారు. సంస్థలోని 10 శాతం వాటాను విక్రయించి, రూ.1500 కోట్ల వరకు నిధులను సమీకరించాలనే లక్ష్యంతో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అదానీ కేపిటల్ కంపెనీ ప్రస్తుతానికి చిన్న, మధ్య తరహా పరిశ్రమలతో పాటు రైతులకు రుణాలను అందిస్తోంది. భవిష్యత్తులో కంపెనీని విస్తరించేందుకు వీలవుతుందని, స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ ద్వారా మూలధన సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. ముఖ్యంగా రూ.30 వేల నుంచి రూ. 3 లక్షల రూపాయల రుణాల విభాగంలో మార్కెట్ వాటాను దక్కించుకోవాలనే లక్ష్యాన్ని కంపెనీ కలిగి ఉంది. దీనికోసం ఇప్పటికే అవసరమైన టెక్నాలజీని సమకూర్చుకుంటుంది. 2017లో ప్రారంభమైన కంపెనీ ఈ యేడాది మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.16 కోట్లకు పైగా ఆదాయాన్ని సాధిస్తోంది. కంపెనీ దేశంలోని ఎనిమిది రాష్ట్రా ల్లో 150కిపైగా బ్రాంచులను నిర్వహిస్తుండగా, లోన్ ఏజెంట్లు, మధ్యవర్తులతో సంబంధం లేకుండా నేరుగా రుణాన్ని ఆశించే వారికి కంపెనీ లోన్స్ ఇస్తుంది. ప్రతియేటా లోన్‌బుక్‌ను రెట్టింపు చేయాలని భావిస్తున్నట్లు గౌరవ్ గుప్తా వెల్లడించారు.



# సిఎస్‌బి నుంచి క్రెడిట్ కార్డులు షురూ

**న్యూఢిల్లీ, జులై 31:** ఈ ఆర్థిక సంవత్సరంలో క్రెడిట్ కార్డుల వ్యాపార విభాగంలోకి ప్రవేశించనున్నట్లు సిఎస్‌బి బ్యాంకు ఎండీ ప్రళయ్ మండల్ వెల్లడించారు. ఇందుకోసం అవసరమైన టెక్నాలజీని పటిష్టపర్చుకుంటున్నట్లు చెప్పారు. క్రెడిట్ కార్డులతో పాటు ఇతరత్రా ఉత్పత్తులను కూడా ప్రవేశపెట్టడంపై కసరత్తు చేస్తున్నట్లు వివరించారు. 2018-19 నాటికి రిటైల్ విభాగం మొత్తం వ్యాపారంలో అతి పెద్దదిగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు మండల్ తెలిపారు. బంగారం రుణాల వృద్ధి నిలకడగా కొనసాగుతోందని, చిన్న, మధ్య స్థాయి సంస్థలకు లోన్‌లు పుంజుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. మొండిబాకీలు తగ్గడంతో తొలి త్రైమాసికంలో సిఎస్‌బి బ్యాంకు నికర లాభం 88 శాతం పెరిగి రూ.115 కోట్లకు చేరింది.




## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 83 |
| డ్రెస్డ్ | (Dressed) | 105 |
| విత్ స్కిన్ | (with skin) | 152 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 163 |

# సోనీలో జీ ఎంటర్‌టైన్‌మెంట్ విలీనం





**న్యూఢిల్లీ, జులై 31:** సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియాలో జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ (జీల్) విలీన ప్రతిపాదనకు బిఎస్ఇ, ఎన్ఎస్ఇ నుంచి ఆమోదం లభించింది. ఈ విషయాన్ని జీల్ ప్రకటించింది. స్టాక్ ఎక్ఛేంజ్‌ల నుంచి ఆమోదం లభించడం బలమైన, సానుకూల ముందడుగుగా జీల్ పేర్కొంది. దీని వల్ల విలీనానికి సంబంధించి తదుపరి చర్యలు చేపట్టేందుకు వీలుంటుందని వివరించింది. అయితే ఈ ప్రతిపాదిత విలీనం అన్నది ఇంకా నియంత్రణ సంస్థల అనుమతులకు లోబడి ఉంటుందని స్పష్టం చేసింది. సెబి, ఎన్‌సిఎల్‌టిల, సిసిఐ నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుంది. గతేడాది డిసెంబర్‌లో ఈ రెండు మీడియా సంస్థలు తప్పనిసరి విలీనానికి ఒప్పందం చేసుకోవడం విశేషం. నాడు ప్రకటించిన మేరకు విలీనానంతర సంస్థలో కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 52.03శాతం వాటా ఉంటే, జీ వాటాదారులకు 47.07 శాతం వాటా లభించనుంది. జీల్ ఎండి, సిఇఒగా ఉన్న పునీత్ గోయెంకా, విలీనం తర్వాత సంస్థకు ఎండి, సిఇఒగా కొనసాగనున్నారు.

# డీమ్యాట్ ఖాతాలపై సైబర్ నేరగాళ్ల నజర్



**ముంబై, జులై 31:** డీమ్యాట్ అకౌంట్లలో మోసాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు డీమ్యాట్ ఖాతాలపై కన్నేశారు. ఎవరైనా స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టినట్లయితే ఈ అకౌంట్లపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బంతా క్షణాల్లోనే సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోకి వెళ్లిపోతుంది. ప్రస్తుతం బ్యాంకు అకౌంట్లపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు రూటు మార్చారు. ఇప్పుడు డీమ్యాట్ అకౌంట్‌లను లక్ష్యంగా చేసుకుని ఖాతాదారులను మోసగిస్తున్నారు. ప్రస్తుతం సాధారణ ప్రజలు నుంచి పెద్దపెద్ద ఐటి నిపుణుల వరకు డీమ్యాట్ అకౌంట్ తీసి స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడుతున్నారు. అయితే ఇలాంటి వారు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడిపోతున్నారు. సైబర్ నేరస్తుల మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలి. అయితే స్టాక్ మార్కెట్లో షేర్లు కొనుగోలు చేసేందుకు డీమ్యాట్ అకౌంట్ అవసరం. ఖాతాదారుడి ద్వారా కొనుగోలు, విక్రయిం చబడిన షేర్ల రికార్డులు ఉన్న ఖాతాను డీమ్యాట్ అకౌంట్ అంటారు. నిబంధనల ప్రకారం, డీమ్యాట్ అకౌంట్ నుంచి షేర్లను విక్రయించినప్పుడు తర్వాత దానికి సంబంధించిన డబ్బులు అకౌంట్‌కు బదలీ అవుతాయి. అదే విధంగా షేర్లను కొనుగోలు చేసినప్పుడు వాటి డబ్బులను కూడా డీమ్యాట్ అకౌంట్ నుంచే చెల్లించాల్సి ఉంటుంది. డీమ్యాట్ అకౌంట్ల ద్వారా పెద్దఎత్తున షేర్లు విక్రయాలు, కొనుగోళ్లు జరుగుతుండడంతో సైబర్ నేరగాళ్లు నిఘా వేసి రెప్పపాటులోనే మోసగిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.